ఆంధ్ర సచిత్రవార పత్రిక

40
పైసలు



19-12-69



మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోపాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్

'రోష్'

ముక్కు దిబ్బడ వేయుట లేక విపరీతంగా రొంప పట్టుట వలన
తల నొప్పి


ఎక్కువగా పని చేయుట లేక మామూలు అలసట వలన
తల నొప్పి

భరించ లేని గొడవ వలన
తల నొప్పి

కళ్ల భారము లేక ఎక్కువగా చదువుట వలన
తల నొప్పి

ఎండ వేడి వలన
తల నొప్పి

ఎక్కువ ఆలోచన లేక బెంగ వలన
తల నొప్పి



HTA-VT-8420

'రోష్' తయారీ   ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్.

మీరే చూశారుగా! ఎంతెంత లాభాలు వచ్చాయో, మీ పైరులకు
గ్రోమోర్ 28-28-0 వాడితే!

ఇదిగో చూడండి! సరికొత్త లాభసాటి ఎరువు!!

గ్రోమోర్
22-22-11 !!!

వరి, చెఱకు, జొన్న, ఇతర చిరుధాన్యాలకు బలుపు, పొలుపు చేకూర్చే ముఖ్యమైన పోషక పదార్థాలన్నీ సరైన తగుపాళ్లలోవున్న చేవ గల చక్కని ఎరువు.



గ్రోమోర్ 22-22-11:

- చేవ కలిగించే ముఖ్యమైన పోషక పదార్థాలన్నిటిని మొక్కలు తేలికగ పీల్చుకొనే రూపంలో(నత్రజని అమోనియా రూపంలోనూ, భాస్వరము, పొటాష్ పూర్తిగా నీటిలో కరిగే రూపంలోనూ) పుష్కలంగా పైరుకు అంద చేస్తుంది. పోషక పదార్థాలు ఎక్కువ పాళ్లలో వుండటం వల్ల, ఇటువంటి మిగతా ఎరువులకన్న ఇది ఎంతో ఆదా.
- నత్రజని, భాస్వరామ్లము ఎక్కువ పాళ్లలో కలిగి వుండటమే కాక పొటాష్ కూడ కలిగి వుంది. దానివల్ల మీ పంటల దిగుబడికి మరింత తోడ్పడుతుంది. దీనికి తోడు, ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలు వాడితే వేరే చెప్పాలా?
- చిడలు, తెగుళ్లకు పైరులోనుగావటం తగ్గిస్తుంది. అందు వలన బలమైన, బరువైన గింజ రాలుబడి అవుతుంది. గ్రోమోర్ 22-22-11 మీద మీరు పెచ్చించే సొమ్ముకు ఎన్నో రెట్లు లాభం కలుగుతుంది.
- వేళ్లు బాగా బలంగా పెరగటానికి తోడ్పడి అందుబాటులో వున్న నీటిని సులువుగాను, పూర్తిగాను వినియోగింప చేస్తుంది.
- ధాన్యానికి నిలవ వుండే శక్తి, ఇంపైన రుచి లభింప చేస్తుంది.
- కొనండి! కొనండి! మీకు కావలసినంత గ్రోమోర్ 22-22-11 మీ దగ్గరలోనున్న ప్యారీ ఎరువుల డిస్ట్రిబ్యూటర్లవద్ద వెంటనే కొనండి.
- చేనుకు చేవ, రైతుకు రొఖ్ఖం, చేకూర్చటంలో పెట్టింది పేరు—గ్రోమోర్.



కోరమాండల్
ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

Aiyars CF.3

గమనిక

తే. 7—11—69 సంచికలోని 25 వ పేజీలో పడిన కార్టూన్ పొరపాటున 5—12—69 సంచికలో తిరిగి ప్రచురించడం జరిగింది. పొరపాటుకి చింతిస్తున్నాము. —సం॥

సినిమా

28—11—69 పత్రికలో హిందీ చిత్ర రంగంలో నటించిన దక్షిణాది తారలను గురించి ప్రస్తావించారు మీ సినిమా విలేఖరి. అయితే కొంతమంది ముఖ్యతారలను వదలివేశారు. ఈక్రింది దక్షిణాది తారలు, వారు నటించినహిందీ చిత్రాలు [నాకు తెలిసినంతవరకు] వ్రాస్తున్నాను.

దేవిక — ఘరానా, రాగిణి—ముజ్రిం, కృష్ణకుమారి—కభీఅంధేరా కభీ ఉజాలా, అంజలీదేవి—సువర్ణసుందరి, భారతి— మెహర్బాన్, సాధుఅవుర్ సైతాన్.

శ్రీమతి కె.వి.యస్.విమలాశ్రీనివాసన్,నైవేలి

* * *

బొంబాయి చిత్రరంగంలో దక్షిణాది తెలుగు తారల వెలుగులలో అందరికన్న భానుమతి, అందంగావుంది. ఆ తరువాత సావిత్రి బాగుంది. ఇప్పుడీ తారలు మొదటిలాగే వుండి చిత్రాలలోవేస్తే బాగుండుననిపిస్తూ వుంటుంది. ఆంధ్రుల కథిమాన తారా మణులైన వీరినెవరూ మరువలేరు. ఎంతమంది నూతన తారలొచ్చినా ఎవరినటన వారిది. క్రొత్తగా వచ్చినవాళ్లే వీరి ననుకరిస్తున్నారంటే వీరికున్న నటనాచాతుర్యం మెచ్చదగ్గది.

కుమారి వి. లక్ష్మి [శ్రీకాకుళం]

ఉత్తరాలు

కథలు

'రాధికాపరిణయం', ఆశ్లేష' కథలు చాలా బాగున్నాయి. కాని వాస్తవానికి దూరంగా ఉన్నాయేమో అనిపిస్తున్నాయి. ఇక ఈవారమే ఆరంభమయిన "లలిత" సీరియల్ బాగానే ఉంది. కాని అంతగా ఆలోచించే అమ్మాయిలు ఈ రోజుల్లో ఉన్నారా అని నా అనుమానం. ఎందుకంటే, ఈకాలం అమ్మాయిలకి అంతగా ఆలోచించే తీరికలేదు. అందుకని.

శ్రీమతి కృత్తివెంటి ప్రసూన, [ఉయ్యూరు]

వ్యాసాలు

"కుల నిర్మూలన"పై మీ వారపత్రికలోపడిన సమీక్షను చదివితిని. హరిజనులకు కొన్ని 'రాజకీయ రక్షణలు' కల్పించబడినవి. అవి కొన్ని కులాల వారికి బాధ, అసూయ కలిగిస్తున్నట్లు సమీక్షకుడు గుర్తు చేసాడు. సమాజములో వారి హీన పరిస్థితిని బట్టి వారి అభివృద్ధికి ఆ'రక్షణలు' కల్పింపబడినవి. అవి రాజ్యాంగ చట్టములో గూడ లిఖింపబడినవి. నేటి మన సమాజములో 'యిది' కొంతసహజమే. తన స్వంత సోదరుడు బాగుపడుతూవుంటె వోర్వలేని వారిని మనం చూస్తూనేవున్నాము. మన దేవతలని చెప్పబడువారు కూడ యీ 'బాధ, అసూయ'లకు అతీతులు కాలేకపోయినట్లు కొన్ని పురాణాల ద్వారా తెలుసుకొంటున్నాము. సాంఘిక రంగంలో తప్ప తదితర రంగాలలో హరిజనులకన్న వెనుకబడినవారు వున్నారు. దేశము బాగుపడాలంటే అట్టి కులాలకు చెందినవారి అభివృద్ధికికూడ పాటు పడవలసి వుంటుంది.

సాంఘిక రంగంలో అభివృద్ధిని సాధించనంత వరకు తదితర రంగాలలో సైతము అభివృద్ధిని సాధించలేము. తక్కువ కులాల పట్ల యిది వర్తిస్తుంది.ఉదా: గ్రామంలో విద్యుద్దీపాలు వుంటాయి. కాని హరిజన వాడలో దీపాలు వుండవు. అందువలన ప్రభుత్వం వారు ప్రత్యేకమైన జి. వో. తయారు చేయవలసి వచ్చింది. అయినా ఫలితము శూన్యం. స్వరాజ్యం వచ్చిన పిమ్మట కూడ యిలా ఎందుకు జరుగుచున్నట్లు? అందువలన సాంఘిక సంస్కరణలు సమాజ నిర్మాణమునకు సంబంధించినవైతే రాజకీయ సంస్కరణలకన్న ముందు సాంఘిక సంస్కరణలు జరిగి తీరవలసిందేనని పై ఉదాహరణము తెలుపుచున్నది.

రాజకీయ స్వాతంత్ర్యం ఎంత అవసరమో సాంఘిక స్వాతంత్ర్యం కూడ అంత అవసరం. లేనియెడల రాజకీయ స్వాతంత్ర్యం మిథ్యయైపోతుంది. సాంఘిక స్వాతంత్ర్యంనకు మూలాధారములైన సమానత్వం, సౌభ్రాతృత్వం నేటి మన సమాజములో లోపించినవి. సాంఘిక రంగంలో 'సమానత్వము'నకు చోటులేదు. ఆర్థికరంగంలో లక్షాధికారులు కోటీశ్వరులై, పేదలు నిరుపేదలై పోతున్నారు. రాజకీయ రంగంలో మాత్రం కొంతసమానత్వం యివ్వబడింది. ఇటువంటి పరిస్థితులలో మనము ఎంతకాలమని రాజకీయ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనగలము?

సౌభ్రాతృత్వం మనలోలేదు. మనిషికి మనిషికి భేదా కల్పించబడింది. తోటి మానవుడు అంటరానివాడన్న మానవ కల్పితమైన సిద్ధాంతానికి బానిసలైపోయినాము. మనలో ఎలాంటి సంస్కరణాభావము లేదు. సాటి మానవుల దుస్థితిని చూచి జాలిపడము. సిగ్గుపడము. సాంఘిక విభేదాలు తొలగిపోయే వరకు రాజకీయ ఐక్యత ఎలా సాధ్యపడుతుంది?

మతాన్ని శాసనాల ద్వారా సంస్కరించాలని డా. అంబేద్కరు సూచించారు. శాసనాల ద్వారా మతాన్ని గాని మానవునిగాని సంస్కరించలేమనుట నగ్నసత్యం. ఆయన సూచనలు యివి: [1]మతానికి ప్రమాణమైన గ్రంథము ఒకటి వుండవలెను.ఇప్పుడు ప్రచారములో వున్న వేదాలు, శాస్త్రాలు, పురాణాలు మొదలగు గ్రంథములను నిషేధించవలెను. కొన్ని పురాణాలలో అస్పృశ్యతకు సంబంధించిన'ఘట్టాలు' వున్నాయి. వాటిని చదువునంతకాలం ఆ భావాలు తొలగిపోవు. భావిపౌరుల హృదయాలపై ఆ భావాలు చెరగని ముద్రలై నిలుస్తాయి.

అట్టివానిని నిషేధించుటకు శాసనాలు అవసరం.

ఉ. సత్యహరిశ్చంద్ర, సతీఅరుంధతి.

[2] పాత్రుడు అయిన ఏ హిందువుడైన పురోహితుడు కాగలిగే అవకాశం కల్పించాలి. అతడు

భారత దేశంలో రేడియోలు, ట్రాన్సిస్టర్ల ఎగుమతిరంగంలో అగ్రగణ్యులైన మర్ఫీ సమర్పిస్తున్నారు...

మినీ మాస్టర్ 4
2 బాండ్, ఆల్-వేవ్
రు. 220.00*

స్వదేశము లో
పరదేశాలలో
సరసమైన ట్రాన్సిస్టర్ల
అమ్మకం!

మినీ బాయ్ 2
2 బాండ్, ఆల్-వేవ్
రు. 175.00*

మ్యూజీషియన్
మీడియం వేవ్
రు. 125.00*

ముసాఫిర్
3 బాండ్, ఆల్-వేవ్
రు. 283.00*

మీరు చెల్లించేదానికి తగిన మూల్యం, ఇబ్బందులు లేని వస్తుతమైన వినోదం. చాలాకొద్ది ట్రాన్సిస్టర్ల నుండి మాత్రమే మీరు పొందగలుగుతారు.
అందు వల్లనే, తండోప తండాలుగా, జనం మర్ఫీ ట్రాన్సిస్టర్ల కోసం ఎగబడు తున్నారు. యదార్థంగా, 80,000 కు పైగా, మర్ఫీ-ఇండియా రేడియోలు మరియు, రేడియో కిట్లు, క్రిందటి సంవత్సరం, ఎగుమతి చేయ బడినవి. ఇంకా, 70,000 కు పైగా ఎగు మతి చేయుటకై ఆర్డర్లు లభించినవి.
మీరు దీనిని చదివే సమయంలో, థానా లోని మర్ఫీ వారి ఆధునాతన కర్మాగారం, ట్రాన్సిస్టర్లనిర్మాణంలో, అధికాధికంగా క్రొత్త ప్రాకారాలను ఏర్పేరిస్తూ ఉంటుంది.
కాని, స్వయంగా మీరే, ఈ విషయమును నిశ్చయ పరచటం మంచిదని మా అభిమతం. మీ దగ్గరలో ఉన్న, విక్రయ కేంద్రం దర్శించండొకసారి అత్యుత్తమ మైన మా రేడియోల, ట్రాన్సిస్టర్ల సముదాయం పరిశీలించి చూడండి. అత్యున్నత మైన సెట్లు నుండి లభించే మధురధ్వని ఆలకించినప్పుడు కలిగే మహదానందాన్ని యదార్థంగా అనుభవించ గల్గుతారు!

* ఎక్సైజు డ్యూటీతో సహా తదితర పన్నులు అదనం.

మర్ఫీ ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!



MAS 682

ప్రభుత్వం చేత నియమింపబడాలి. ప్రభుత్వం యొక్క ఒత్తిడి, రెగ్యులేషన్సుకు లోబడి వుండ వలెను. [నేటి పురోహితుల ఏకైక క్వాలిఫికేషన్ పురోహితుల కుటుంబంలో పుట్టడమే. అతడు [illegible] రెగ్యులేషన్సుకు అతీతుడుగా భావింపబడుచున్నాడు] శాసనం ద్వారా హిందువులందరికీ యీ అవకాశం కల్పింపవచ్చును.

హరిజనులకు గాంధీమహాత్ముడు చేసినటువంటి సేవ యింతవరకూ ఎవరూ చేయలేదు. ఇకమీదట చేయలేరు కూడా. అయినా యీ కులాలవారు [illegible] ఉన్నారు.

సి. రామరత్నరావు,ఎం.ఎల్.ఏ., [కర్నూల్]

* * *

కొలది వారముల నుండి ఆంధ్రపత్రికలో హిందీ భాషా విషయమై లేఖలు వస్తున్నవి. ఆ లేఖాంశములలో భారతీయ జనసంఘం విషయము కూడా ప్రస్తావనకు వచ్చింది. ఈ లేఖలను చదివిన తరువాత భాషా విషయమై జనసంఘం విధానము తెలుపవలెనను ఉద్దేశ్యముతో మా[మా] పత్రిక ద్వారా ఆంధ్రపత్రికకు ఈ లేఖ వ్రాస్తున్నాను.

భాషా సమస్యపై జనసంఘం యొక్క విధానము: స్వభాషలు, స్వదేశము అధికార భాషలుగా ఉండవలెననునది జనసంఘం లక్ష్యము. ప్రాంతములందు ప్రాంతీయ భాషలు, కేంద్రములో రాజ్యాంగము ప్రతిపాదించిన హిందీ అధికార వ్యవహార భాషగా ఉండవలెనని జనసంఘం ప్రతిపాదన. హిందీ రాని ప్రాంతములకు [illegible] ఈ పరిణామమును త్వరితగతిని సాధింపవలె ననునది జనసంఘం విధానం. ఆంగ్ల భాష వినియోగము ఆవశ్యకమగు సందర్భములందు దానిని ఉపయోగించవలెనని జనసంఘం విధానము. భాషా సమస్యపై భారతీయ జనసంఘం యొక్క విధానము తెలుపుచున్నాను. జనసంఘం ప్రాంతీయ భాషా వికాసములలో [illegible]

[illegible],
(భారతీయ జనసంఘ కార్యాలయం విజయవాడ)

* * *

మా 21—11—69 సంచికలో [illegible] తెలంగాణా హిందువు వ్రాసిన లేఖను చదివాను. అతడు ఆ లేఖను ముందు వెనుకలు ఆలోచించకుండా వ్రాసినట్లు స్పష్టమగుచున్నది. ఏది తెలంగాణా హిందువు అని వ్రాసినది చాల హాస్యాస్పదముగా నున్నది. అదియును గాక ఆ తెలంగాణా వీరునకు "పేరుకు" [illegible] కష్టము తెలియదేమో? మా [మా] పత్రిక [illegible] ప్రత్యేక మార్గమని వ్రాయుట ఏది తెలంగాణా వీరునకు తగినది కాదు. ఇటుల వ్రాయుట మా ఏది తెలంగాణా హిందువులందరికీను తలవంపులు తెచ్చినది. అదియును గాక [illegible] పేరు, చిరునామా యివ్వని [illegible] "[illegible]". మా [మన]ది ఏది తెలంగాణయే కాని వేరు

ఉత్తరాలు

తెలంగాణా ఏ నాటికీ [illegible] గాంధీజీ [illegible] "ప్రత్యేక తెలంగాణా" [illegible] కాదు.

ఈ ఉత్తరమును "ఉత్తరాల శీర్షిక"లో ప్రచురించెదరని యాశిస్తాను.

యస్. [illegible],
[ఎ. పి. యస్. [illegible],
హైదరాబాదు.]

కార్టూన్

ది. 28—11—1969 తేదీగల మా 'పత్రిక' చూచి మేమందరము ఎంతో బాధపడుచున్నాము. 6వ పేజీలో రాజకీయ నాయకులను, 12 వ పేజీలో [illegible], కార్మికులను, 18 వ పేజీలో మంత్రులను, 20 వ పేజీలో [illegible], 21 వ పేజీలో [illegible], 22వ పేజీలో ఉద్యోగులను, 26 వ పేజీలో [illegible], 28 వ పేజీలో [illegible], 31 వ పేజీలో భారతీయ నారీలోకమును, 34 వ పేజీలో [illegible], 36వ పేజీలో [illegible], 38 వ పేజీలో [మళ్ళీ] [illegible], 42 వ పేజీలో '[illegible]' [illegible]. 44 వ పేజీలో [illegible], 59 వ పేజీలో, 'బాపు' గారిని [illegible] కార్టూనులు వేశారు. [illegible] మేమందరం [illegible] చేయుటయే మా [మా] [illegible]? [illegible] 'కార్టూను'లు [illegible] 'కా' [illegible] పత్రిక" [illegible] [illegible] వ్యాపించును.

ఇట్లు,
[illegible]

1. రాజకీయ నాయకుడు, 2. [illegible], 3. కార్మికుడు, 4. మంత్రి, 5. [illegible], 6. [illegible] 7. ఎన్. జి. వో., 8. [illegible], 9. [illegible], 10. పతివ్రత, 11. [illegible], 12. [illegible], 13. రాజకీయవాది, 14. '[illegible]', 15. [illegible], 16. 'బాపు' [illegible]

"[illegible] కార్టూనులు [illegible]?" [illegible]

[illegible]
ఆ [illegible]!

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 19—12—'69
[illegible]

సంపుటము : 63 సంచిక : 14

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందా రేట్లు

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
"ఆయనాపాలస్ జారిత"
హిమధీమిత్రంలో అశాపదేశ్

కథలు :

[illegible]	— 17
[illegible]	— 32
వంకీగాడు పందాలు (పెద్ద కథ)	— 48


సీరియల్ నవలలు:

[illegible]	— 24
లలిత	— 40


వ్యాసాలు, కవితలు, సినిమా:

ఉత్తరాలు — 2, [illegible] — 3, [illegible] — 6, [illegible] — 8, [illegible] — 9, [illegible] — 13, [illegible] — 14, [illegible] — 16, [illegible] — 31, 1970లో [illegible] — 38, [illegible] — 47, [illegible] — 54, [illegible] — [illegible], [illegible] — 58, [illegible] — 60, [illegible] — 61 [illegible] — 63,


తమిళనాడు
కాంగ్రెస్ కమిటీని
పడగొట్టే
ప్రయత్నం


బాగుంది
అలాగే చెయ్...
బెంగాల్ మార్క్సిస్టులు
కేంద్రం
రాజకీయ
హత్యల్లో
ప్రథమస్థానం
బెంగాల్‌ది
అయినా కేంద్రం
కలిపించుకోడు


గయిక్వాడ్
నన్ను
ముంచేశాడు!


నిన్ను ప్రేమిస్తున్నా
ముఖ్యమంత్రి
పదవిని
ప్రేమిస్తున్నా
నిన్ను ప్రేమిస్తున్నా
సి.బి.జి.
చరణ్‌సింగ్
ఉత్తరప్రదేశ్‌లో

బాబూ జగజీవనరామ్ కర్తవ్యం?

ముందు జరుగబోయే వాటికి సూచనలు అప్పుడే కనిపిస్తున్నాయా, అనిపిస్తుంది.

బాబూ జగజీవనరామ్, మేడమ్ ఇందిరాగాంధీ కాంగ్రెసుకి అధ్యక్షులయ్యారు. బాబూజీ గారికి ఈ మధ్య [కమ్యూనిస్టులు, యువతురుష్కులు విసవోయిస్తే] ప్రతిపక్షంవారు వారి పన్నుల ఎగొంయాలని గురించి లోక్‌సభలో అడిగే ప్రశ్నలు ఉత్పన్నమయిపోయాయి. అందుచేత, ఈ కొత్త నడవిలో మార్పు వచ్చిఉండాలి.

ఇంతకి ముందు ఉదహరింపబడిన ఒక పంను గురించి చెప్పాను, ప్రయోజనం లేకపోయినా: శ్రీ కెయిర్ అనే ఒక బ్రిటిషు మంత్రి ఆరు పీపాల విస్కీ తీసుకున్నట్లు పార్లమెంటులో ప్రధాన మంత్రి వెల్లడించారు. ఆ తర్వాత శ్రీ కెప్పెర్‌ని ఉద్యోగంలో నుంచి తీసివేశారు.

నెహ్రూ కాలంలో

పండిత జవహర్‌లాల్ నెహ్రూ శ్రీ కె. డి. మాలవీయా మీద పరిశోధన జరిపించారు: ఆ తర్వాత ఆయన ఉద్యోగంలో నుంచి తప్పుకోవలసి వచ్చింది. శ్రీ టి. టి. కృష్ణమాచారి పరిశోధనకి ఒప్పుకోలేదు; [illegible] రాజీనామా చేశారు.

బాబూ జగజీవనరామ్‌గారు కూడా పరిశోధనకి లోనయ్యే ఏర్పాటు ప్రధానమంత్రి చేసి ఉంటే వేళానికీ, బాబూజీకి కూడా శ్రేయస్కరంగా ఉండేది.

శ్రీయుతులు చంద్రశేఖర్, ఎస్. ఎమ్. జోషిల వంటివారు యుద్ధం చేస్తూ ఉంటారు. ఈ సంద ర్భంలో, అంటే, బాబూ జగజీవనరామ్ గారు పన్నులు కట్టడం మర్చిపోవడం విషయంలో, వారు మీరా మాట్లాడక పోవటం ఆశ్చర్యకరంగానే ఉంటుంది. శ్రీ మొరార్జీదేశాయి కొడుకు విషయంలో మాత్రం వారు ఎంతో ఆవేశంతో పోట్లాడారు.

శ్రీ బాబూ జగజీవనరామ్ మంత్రివర్గం నుంచి నిష్క్రమించటం మేడమ్ గాంధిగారికి కూడా సౌక ర్యంగానే ఉండాలి. బాబూజీగారు ప్రధానమంత్రి పదవికి అర్హులు కావచ్చన్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల శ్రీయుతులు దేశాయి, చవాన్‌లు ఆయనకి ప్రధాన మంత్రి పదవిని ఇవ్వాలని మాట ఇచ్చి ఉంటే గనుకాని 'సిండికేట్' చీలిపోయి ఉండేదే కాదు. ఉపప్రధాన మంత్రి పదవి నుంచి పంపించి వేసిన శ్రీ మొరార్జీకి పది సంవత్సరాలు పట్టింది అని మేడమ్ గాంధీగారికి తెలుసు. కామరాజ్ — పథకం అమలు అయిన తర్వాత బాబూజీ శ్రీ మొరార్జీదేశాయిని బాగా సన్నిహితులు అయ్యారు. శ్రీ దేశాయిని పోటీచేయటానికి వారిద్దరినీ విడగొట్టిన వారు శ్రీ కామరాజు. అంతేకాక, బాబూజీ ఈను మంత్రివర్గంలో ఉండటం మొదట నుంచీ మేడమ్

గాంధిగారికి ఇష్టం లేదు. శ్రీ కామరాజు బలవంతం మీదనే ఆయనని చేర్చుకున్నారు. ఈ విధంగా, మూడుసంవత్సరాలలో బాబూజీని బయటికి పంపించి వెయ్యగలగటంలో మేడమ్ గాంధి మంచి వాక చక్యం చూపారు. వారిని అభినందించాలి.

అవసరం వస్తే ఎటువంటి వారయినా కలుస్తా రంటారు. మంత్రి పదవికోసం లాలా గుల్జారి లాల్ నందా ఎంతో మెత్తగా మాట్లాడుతూ వచ్చారు. వారికి అమాత్యోద్యోగం ఖాయం అని ఎందరో అనుకుంటున్నారు. ఎందుకంటే, నేను మేడమ్ గాంధి మంత్రివర్గంలో అయిదు ఖాళీలు ఉన్నాయి — ఆర్థిక, ఉక్కు, రయిల్వే, హోమ్, ఆహార, వ్యవసాయశాఖలు. ఈ మధ్య రయిల్వేలలో కార్మిక కల్లోలాలు లేవు, ప్రమాదాలూ తక్కువ గానే ఉన్నాయి. అందుచేత లాలాజీ ఆ శాఖకి బాగా పనికి వస్తారు. తమకి తప్ప అందరికీ పర్తించే నీతిని తయారు చెయ్యటంలో వారు సిద్ధహస్తులు.

మదరాసుకి వెళ్ళి శ్రీ కామరాజుతో కయ్యా నికి దిగే ముందు ఇందిరాగాంధి — కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సి. సుబ్రమణ్యం పదిహేను సంఘాల వివరాలు వెల్లడించారు. ఈ సంఘాలలో సభ్యు లుగా ఉన్నవారు మేడమ్ గాంధిగారి ప్రభుత్వం గాక పోయినా కనీసం వారి కాంగ్రెసు విధానాలకీ, కార్య క్రమానికీ ఆధారాలుగా ఉండే నివేదికలని తయారు చేస్తారు. ఆర్థిక విధానానికి సంబంధించిన సంఘా నికి శ్రీ కె. డి. మాలవీయా అధ్యక్షత వహిస్తారు. ఇందులో శ్రీ టి. టి. కృష్ణమాచారి, కొందరు యువ తురుష్కులు కూడా ఉన్నారు.

శ్రీయుతులు చంద్రశేఖర్, కె. డి. మాలవీయాల అభిప్రాయాలని గురించి అందరికీ తెలుసు. కాంగ్రె సులో రష్యా వయిపు మొగ్గే వర్గానికి నాయకుడి వంటి వారు శ్రీ మాలవీయా. చంద్రశేఖర్ కూడా ఈ దళం నాయకత్వానికి ప్రయత్నించే వారిలో ఒకరు. ఇటువంటి సంఘంలో శ్రీ టి. టి. కృష్ణ మాచారి స్థానం ఏమిటి? ఆయన అంత తీవ్ర మయిన వామపక్ష వాది కాదు. ఆయన ప్రభు త్వాన్ని శ్రీ మాలవీయాను విమర్శించారు. అనేకాక మాజీ ఆర్థికమంత్రి అయిన ఆయన శ్రీ కె. డి. మాలవీయా కింద పని చేస్తారా?

టి. టి. కె. ముందు చూపు

ఈ కొందరు సభ్యుల అభిప్రాయాలని పరిశీలిస్తే — శ్రీ మాలవీయా రెండుసార్లు ఎన్నికలలో ఓడి పోయారు, యువ తురుష్కులు రాజ్యసభకి ఎన్నిక అయినవారు — అంటే, నేరుగా నియోజకవర్గం చేత ఎన్నుకోబడిన వారు కారన్నమాట. ఇక శ్రీ

టి. టి. కృష్ణమాచారిగారేమో ఎన్నికల నుంచే తప్పుకొన్నారు, గడుసుగా. ఆయన ప్రాగ్మాటిజమ్ కాంగ్రెసువాది. ఈ రెండు అర్హతలతో ఎన్నిక కావటం [మదరాసులో] తేలిక కాదు.

కాంగ్రెసు పార్టీ పథకాన్ని అమలు పరచటానికి కొన్ని అడ్డంకులు ఉండటంవల్లనే తాము పార్టీని చీల్చినట్లు మేడమ్ గాంధిగారు చెప్తున్నారు. శ్రీ కె. డి. మాలవీయా, తదితరులు ఉన్నారు కాబట్టి ఆర్థిక సంఘం తయారుచేసే పథకం ఎలాగ ఉం టుందో ఊహించటం కష్టం కాదు.

ప్రధానమంత్రి పరివారంలో ఒకరయిన శ్రీ మోహనకుమార మంగళం రాసిన ఒక వ్యాసాన్ని బట్టి ఇప్పుడు గాలి ఎటు వీస్తుందో ఊహించవచ్చు. ఆయన ఇలా రాశారు —

"నిర్మాణ సిద్ధాంతాలు ఒక వంక 'ఉచిత జీవ నాధారానికి ప్రతి పౌరుడికీ హక్కు ఉంది' అంటూనే మరొక వంక 'ఆర్థిక వ్యవస్థ పనిచేసే విధానం [illegible] కొందరి చేతులలో సంపద, ఉత్పత్తి సాధనాలు పోగుపడి జన సామాన్యానికి నష్టం కలుగకుండా చూడాలి' అంది. 20 సంవత్సరాల కింద మన రాజ్యాంగం శాసించింది ఇది.

"మన దేశంలో ఇంత మందికన్నా ఎక్కువ జీవన ప్రమాణానికి తక్కువలో బతుకుతూ ఉంటే న్యాయం ఎక్కడ? ఎందరో కోట్లమంది భారతీయు లకి తగిన వసతి లేనప్పుడు న్యాయం ఎక్కడ? సరయిన ఆహారం లేక మన దేశంలో బాలవారి కలలో అధిక సంఖ్యాకులు ఎదగలేక పోతున్నప్పుడు న్యాయం ఎక్కడ? 'ఉచిత జీవనాధారానికి హక్కు'కీ నిరుద్యోగ సమస్య అధ్వాన్నమవుతూ ఉండగా న్యాయం ఎక్కడ?

"20 సంవత్సరాలకి పూర్వం మన దేశంలో సంపద అధిక భాగం కొందరి చేతుల్లో ఉండేది. నేడు అది ఇంకా తక్కువ మంది చేతుల్లో చిక్కు కుని ఉంది. డబ్బున్నవాళ్ళు ఇంకా డబ్బున్నవాళ్ళు అవుతున్నారు. 'నల్ల డబ్బు' బజారు ప్రత్యేకంగ ఒకటి ఉంది. ఈ బజార్ మన దేశాన్ని ఏలుతోంది.

"ఇవన్నీ ఉండగా స్పష్టమవుతూనే, అందరికీ స్పష్టంగా కనిపిస్తూనే. మరి, ఈ ధోరణిని అరి కట్టడం ఎలా? ప్రతిఘటించడం ఎలా? రాజ్యాం గం చేసే ఆదేశాలని నెరవేర్చటం ఎలా?

"[illegible] పెంపకం, ఈ విధంగ మానోపలీలని అదుపులో పెట్టడం, భూస్వామ్య వ్యవస్థ అవశేషాన్ని వ్యవసాయాన్ని సంస్కరించడ [illegible] లేకుండా చెయ్యడం — ఇవన్నీ మన ప్రజలలో ఒకవర్గంవారి అపరిమిత హక్కులకి భంగం

కలిగించేవే. ఈ సందర్భంలోనే మన రాజ్యాంగం లోని అధ్యాయం 3 అడ్డువస్తోంది.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా ఈ విషయం గురించి స్పష్టంగా చెప్పారు —

"ఆస్తి హక్కు మౌలిక హక్కు అనే సిద్ధాంతాన్ని మన రాజ్యాంగం స్వీకరిస్తోంది. ఇది పొరపాటని నా అభిప్రాయం. అన్ని మౌలిక హక్కులలో ఇది అతి బలహీనమయిన హక్కు. అన్ని రాజ్యాంగాలలోనూ అధిక ప్రజాస్వామ్యబద్ధమయిన [పశ్చిమ జర్మనీ 1949] రాజ్యాంగం కూడా ఈ హక్కుని గుర్తించటం లేదు. భూమి, ధాతువులు, ఉత్పత్తి సాధనాలు సామాజిక నియంత్రణకి లోనయి ఉండాలని ఉంది. భాగం 31 పరిహారం గురించి స్పష్టంగా పేర్కొంది. ఇది సామాజిక నియంత్రణకి అడ్డంకిగా ఉంది.

"నష్టపరిహారం ఇవ్వాల్సొయితే 'పీటర్ డబ్బుని దొంగిలించి పాల్‌కి దానం ఇవ్వా'లని మహాత్మాగాంధి అన్న మాటని ప్రధాన న్యాయమూర్తి ఉదహరించారు.

"పరిహారం గురించి మన న్యాయస్థానాలు ఏమేమి అన్నాయో చర్చించి ప్రధాన న్యాయమూర్తి వాటిలో ఇమిడి ఉన్న వైవిధ్యాన్ని వర్ణించారు., పరిహారం అనేది న్యాయ స్థానాలు నిరూపించలేవనే అభిప్రాయాన్ని కాన్‌స్టిట్యూయెంట్ ఎసెంబ్లీ వారు అన్నట్లు కూడా చెప్పారు.

"ఇది చట్టానికి సంబంధించిన సమస్య కాదు, రాజకీయాలకి సంబంధించినది.

ఎవరు నిర్ణేతలు ?

"సాంఘికాభివృద్ధి కోసం కొందరి ఆస్తిని ప్రభుత్వం తీసుకొనడం అవసరం అనేది నిర్వివాదాంశం. ఇప్పుడు చర్చనీయమయినది పరిహారాన్ని నిర్ణయించగలిగినది న్యాయస్థానాలా, శాసనసభలా., అంటే న్యాయమూర్తులా, శాసనసభ్యులా అనేది.

"ఆస్తి హక్కుని మౌలిక హక్కుగా ఉంచడం న్యాయమూర్తులకి ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుంది. దానిని తీసి వెయ్యడం పార్లమెంటుకి ప్రాధాన్యం ఇచ్చినట్లవుతుంది.

"రాజ్యాంగంలో నుంచి తీసివేస్తే 'నియంతృత్వ ధోరణి'ని ప్రోత్సహించినట్లవుతుందనే ఆరోపణ వినిపించవచ్చు. కాని, ఇది హాస్యాస్పదమయిన ఆరోపణ. శాసన సభ్యులు ఎన్నికల సందర్భంలో అవసరమయిన చట్ట సంస్కరణని గురించి కూలంకషంగా చర్చలు, వాగ్వివాదాలు జరిపి ఎన్నిక అవుతారు. సంస్కరణ ఎలాగ ఉండాలో నిర్ణయించవలసింది వీరుకాదా? అది సాంఘిక సంస్కరణా, ఆర్థిక సంస్కరణా నిర్ణయించవలసింది వీరుకాదా? పరిహారం అనేది ఎంత. ఎలాగ ఉండాలో నిర్ణయించవలసింది ప్రజలుకారా?

"మరొక వాదం ఉంది. ఇది 'నీతి' మీద ఆధారపడి ఉంది. ప్రజల ఉపయోగం కోసం తీసుకున్న ఆస్తికి బజారులో దానికి ఉన్న విలువ ఇవ్వాలంటారు. దీనికి రెండు సమాధానాలు వినవస్తాయి. ఒకటి — ఈ వాదాన్ని శాసనసభలో అభ్యర్థులని ఎన్నుకునేవారిని ఉద్దేశించి వివరించవచ్చు. రెండు — అసలు ఈ పెద్ద పెద్ద ఆస్తులని ఎంతో అవినీతికరంగా సేకరించినప్పుడు 'నీతి' ప్రసక్తి కూడా ఉండటానికి వీలు లేదుకదా? శాసనాల లక్ష్యానికి అనుకూలంగా ఉన్నప్పుడే కదా నీతి ప్రసక్తి! సాంఘిక లక్ష్యాలకి అవసరమయినప్పుడు ఆస్తి తీసుకుంటే, మొత్తం మీద ప్రభుత్వం ఎంత ఇవ్వగలదు. అనేదే పరిహారానికి ప్రధాన సూత్రం కాగలదు. సాంఘిక లక్ష్యాలకి విరుద్ధమయిన పరిహారం చెల్లింపరాదు.

"చివరికి తేలేది ఏమిటంటే, పరిహారం ఎంత ఉండాలనేది రాజకీయాలకి సంబంధించిన ప్రశ్న కాని, చట్టాలకి సంబంధించిన ప్రశ్న కాదు. దీనికీ చట్టాలకి సంబంధించిన సిడివాదాలకీ సంబంధం లేదు. ఇది కేవలం సాంఘికమయిన అవసరాలకి సంబంధించిన ప్రశ్న.

"దీనంతటి సారాంశం — 1. ఆస్తి అనేది రాజ్యాంగంలో మౌలిక హక్కుగా ఉన్నంతకాలం నిర్వహణ సిద్ధాంతాలు నెరవేరగలవా? 2. పరిహారం ఎంత ఉండాలి అనేదాన్ని శాసనసభలో ఎన్నిక అయినవారు నిర్ణయించాలా, న్యాయమూర్తులు నిర్ణయించాలా?

"ఇవన్నీ అతి ముఖ్యమయిన సమస్యలు. వీటికీ న్యాయస్థానాల విలువకీ సంబంధమే లేదు. అసలు ఇటువంటి వాటిని న్యాయమూర్తుల పర్యవేక్షణ నుంచి తొలగించివేస్తే వారిని రాజకీయ వివాదాలకి అతీతులుగా చేసినట్లవుతుంది. ప్రజాస్వామ్య పద్ధతులకి ఇది చాలా అవసరం. ఏ దేశంలో నయినా రాజకీయ సమస్యలని న్యాయస్థానాలవారు నిర్ణయించడం వారి కర్తవ్యాలలో ఒకటి కాదు. ఇటువంటి విషయాలని వారి పర్యవేక్షణనుంచి తొలగించి వెయ్యటం న్యాయమూర్తుల ప్రతిష్ఠకీ, అధికారానికీ కూడా మంచిది." ●

ప్రధాన పాత్ర ధరించినవారి కథనం

ఆగస్టులో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా నిలబడి ఓడిపోయారు. ఈ సందర్భంలో ఎన్నో వాద వివాదాలు జరిగాయి. కాని శ్రీ సంజీవరెడ్డిగారి కథనం మాత్రం ఇటీవలే వెలువడింది. వివిధ పత్రికలలో పడిన దానిలోని అంశాలు కొన్ని —

"16వ తారీకునాడు నేనూ, నా భార్యా శ్రీమతిగాంధి ఇంటికి వెళ్ళాము. నేను సభాపతి అయినప్పటినుంచీ స్వగ్రామం వెళ్ళేముందు ఆమెవద్ద సెలవు తీసుకొనడం అలవాటు అయింది. కాని, 17వ తారీకునాడు శ్రీమతి గాంధి కార్యదర్శి టెలిఫోన్‌చేసి ప్రధానమంత్రి నన్ను చూడాలంటున్నారని చెప్పగా నేనుఆశ్చర్యపోయాను. అంతకుముందు రోజే ఆమెని కలిశాను. కాబట్టి పొరబాటేమయినా ఉందేమోనని కూడా అన్నాను. ప్రధానమంత్రి కార్యదర్శి మాత్రం నేను ఢిల్లీ వదిలివెళ్ళేముందు ఆమెని చూసి తీరాలంటున్నారని అన్నారు. . . . .

"నేను ఆమెని మే 17వ తేదీ కలిసినప్పుడు, మీరే రాష్ట్రపతి పదవికి అన్ని విధాలా తగినవారు, అన్నారు. . . . . . 18వ తేదీ పెదరాసుమీదుగా తిరుపతికి వెడుతున్నప్పుడు అదే విమానంలో ప్రయాణం చేస్తున్న శ్రీ కామరాజు కూడా ప్రధానమంత్రిగా నాపేరే రాష్ట్రపతి పోటీలో అభ్యర్థిగా సూచించారని చెప్పారు. . . . . . శ్రీ మొరార్జీ దేశాయి దీనిని బలపరిచారు. . . . . .

". . . . మే 22నాడు నేను ఒకనెల పాటు యూరోప్ పర్యటించి వచ్చాను. జూన్ 20 నాటికి నేను సిండికేట్ అభ్యర్థినయి పోయానని తెలుసుకుని ఆశ్చర్య పోయాను. . ."

"వివాదంలో దిగటానికి ఇష్టంలేక. . . . నేను జూలయి 2వ.తేదీన నా స్వగ్రామం నుంచి శ్రీమతి గాంధికి ఉత్తరం రాశాను — నేను యూరోప్‌లో ఉండగా సిండికేట్ అభ్యర్థిని ఎలా అయిపోయానో తెలియదు. . . . . ఏకగ్రీవంగా నన్నే ఎన్నుకోవాలని మాకు లేదా? నన్ను గురించి ఇంత గొడవ ప్రారంభించనవసరం లేదు. . . .

"కాని, ఆమె నన్ను ఉపసంహరించుకోమని అడగలేదు. . . . . అడిగిఉంటే ఉపసంహరించుకుని ఉండేవాడినే. . . . ."

"మళ్లీ జూలయి 18 నాడు [బెంగుళూరు 'హడావుడి' తర్వాత] నేను ఢిల్లీకి వచ్చినప్పుడు ఆమె నా అభ్యర్థిత్వం గురించి సందేహాలు లేవనెత్తారు. . . . . . జూలయి 22 నాడు ఆమె నామినేషన్ కాగితాలు దాఖలు చేశారు. అప్పటిలో శ్రీ జగజీవనరావ్‌గారు కూడా నన్ను ఆశీర్వదించటానికని మా ఇంటికి వచ్చారు. . .

"జూలయి 24 నాడు నేను తిరిగి ఆమెని కలుసుకుని నేను ఉపసంహరించుకొనటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పాను. కాని, 'ప్రధానమంత్రి — వద్దు, మిమ్మల్ని గురించి నాకు అనుమానం లేదు అన్నారు.నాకు మాత్రం కొన్ని అనుమానాలు కలిగాయి. . . . . ."

"ఉపసంహరించుకోమని ఆమె నన్ను ఆగస్టు 13 నాడుకూడా అడిగి ఉండవచ్చు. కాని, అలాగా చెయ్యలేదు. ... ." — ఒక విలేఖరి.

అమెరికా ఆగ్రహానికి గురవుతున్న వియత్నాం ప్రజలు

రెండు వేల చిల్లర సంవత్సరాల క్రితం కొందరు గ్రీకులు పారశీక సైన్యాన్ని ఓడించినప్పుడు, ఒక వంద చిల్లర సంవత్సరాల క్రితం కొందరు బ్రిటిషు సైనికులు భారతదేశంలో సిపాయిల తిరుగుబాటుని అణచివెయ్యగలిగినప్పుడు — అదంతా పాశ్చాత్య స్వేచ్ఛావాదం తూర్పు వయిపువారి బానిస మనస్తత్వం మీద ఎంత తేలికగా గెలుస్తుందో రుజువు చెయ్యడానికి తార్కాణాలు అనేవారికి కొదువలేదు. ఇటీవల ఇజ్రాయిల్ దేశంవారు అరబ్బులని సునాయాసంగా ఓడించగలగడానికి కూడా ఇదే కారణం చెప్తారు కొందరు. [ఇజ్రాయిల్ మతం అసలయిన తూర్పు వయిపువారి మతం అన్న సంగతి మరిచిపోయి] కాని, తూర్పు దేశాలతో స్వేచ్ఛ...

> ఆకాశంలో కొన్ని వేల అడుగుల ఎత్తు నుంచి కొన్ని టన్నుల బాంబులని పడవేస్తే కింద ఊళ్ళలో ఉండే జనం ఎందరో చనిపోతూ ఉంటారు చిన్నపిల్లలతో సహా. కాని, దీనిని హత్య అనరు. డ్రెస్డెన్ అనే జర్మన్ ఊరు మీద 1945 లో బాంబులు వేసినప్పుడు 130,000 మంది జర్మన్‌లు మరణించారు. బాంబులు వేసిన సైనికులు వీరులుగా అలంకరించబడి ఉండవచ్చు.
>
> హిరోషిమా, నాగసాకిల మీద అణ్వస్త్రాలు వేసిన విమాన చోదకుడిని నేరస్థుడని ఎందరు ఆలోచించారు?
>
> మరణశిక్షకి లోనయిన నేరస్థుడిని కుర్చీలో కూర్చోబెట్టి తాపీగా ఉరి తీసినా, కరెంటు షాక్ ఇచ్చి చంపడం హత్య కాదా? మరణశిక్ష నాగరిక జీవనానికి విరోధంగా ఉండటం లేదా?

> యుద్ధంలో చంపడాలు ఒక వయిపువారు మాత్రం చేసే పని కాదు. వియత్‌కాంగ్ వారు సైనికులు కాని జనాన్ని చంపుతున్న సంగతి పెద్ద రహస్యం కాదు. 1968 'టెట్' పోరాటం సందర్భంలో 'హుయె' అనే ఊరిలో వారు చంపినవారి దేహాలు ఇప్పటి దాకా లెక్కలేనివని, కనీసం 2300. వీటిలో కొన్ని సజీవంగా పాతిపెట్టబడిన వారి దేహాలు. ఎందరివో చేతులు వెనక కట్టబడి ఉన్నాయట......

మానవ జీవితానికి విలువలేదనేవారు నేడు దక్షిణ ఆఫ్రికాలో డచ్, బ్రిటిషు వారు చేస్తున్న అక్రమాలనీ, సుమారు ముప్పయి ఏళ్ళ క్రితం అసలయిన పశ్చిమ యూరోపా దేశమయిన జర్మనీలో లక్షల మంది ఒక తూర్పు మతం వారిని హిట్లర్ ఏ విధంగా హత్య చేశాడో మర్చిపోతారు. 1945 లో ఒక తూర్పు దేశం మీద అణ్వస్త్రం ప్రయోగించి అమానుషమయిన మారణహోమం జరిపినవారు పాశ్చాత్య స్వేచ్ఛావాదానికి పెట్టింది పేరుగా పరిగణింపబడే అమెరికా అని కూడా చెప్పుకోరు. సుమారు 20 కోట్ల జనాభా, సాటిలేని సంపద కల అమెరికా ఇప్పటికి కొన్ని సంవత్సరాలుగా చాలా

> సేమూర్ ఎమ్. హెర్ష్ వయస్సు 32 సంవత్సరాలు. అతను చికాగోలో, వాషింగ్టన్‌లలో విలేఖరిగా పని చేశాడు. కొంతకాలంగా అమెరికన్ మిలిటరీ కేంద్రమయిన పెంటాగన్ గురించి పుస్తకం రాస్తూ ఉండగా ఒకనాడు — అక్టోబరు 22 నాడు — వాషింగ్టన్ నుంచి ఒకరు పిలిచారుట. బెన్నింగ్ అనే చోట 70, 80 మంది సాధారణ పౌరులని చంపినందుకు ఒక సైనిక వ్యక్తి మీదకి విచారణ జరుపుతున్నట్లు ఆ వ్యక్తి చెప్పగా హెర్ష్ తన పరిశోధనలు ప్రారంభించాడు. నవంబర్ 9 నాడు మయ్‌లాయ్‌లో ప్రధానపాత్ర వహించిన కాలీతో ఇంటర్వ్యూ జరిపాడు. ఒక వ్యాసం తయారు చేసి లయిఫ్, లుక్ పత్రికలకి ఇస్తే వారు తీసుకోలేదు. అప్పుడు ఆ వ్యాసాన్ని అతను ఒక చిన్న వార్తాసంస్థకి ఇచ్చాడు. ఆ సంస్థ దానిని కొన్ని పత్రికలకి పంపింది. మొత్తం 35 పత్రికలు దానిని నవంబర్ 13 నాడు వేశాయి. ఆతర్వాత అది ప్రపంచం అంతటా మంచి ప్రచారం పొందింది. . . . . . .

చిన్న దేశమయిన వియత్నాంలో ఒక భాగం వారి మీద కత్తిగట్టి గెలవలేకపోగా ఆ చిన్న దేశంలో కొన్ని లక్షల మంది ప్రజల దారుణమయిన హత్యకీ, ఆ ప్రజలలో ఎందరికో దుర్భరమయిన అశాంతికీ కారణం అవుతూ వచ్చింది. కమ్యూనిస్టు వియత్కాంగ్‌వారి అమానుష చర్యలకి సంబంధించిన ప్రచారం మొదట్లో కొంత 'సంతృప్తి' కలిగించినా క్రమంగా అమెరికా ఆధ్వర్యం కింద జరిగే ఘోరాలు వాటికేమీ తీసిపోవటం లేదనే సత్యం బయటపడుతూ వస్తోంది. ఇటీవల వెలువడిన 'సోన్‌మయ్' హత్య ప్రపంచంలో అందరికీ భయం, జుగుప్స, విచారం కలిగించాయంటే అతిశయోక్తి కాదు. అప్పుడు 'ఎర్ర ఇండియన్లు', తర్వాత

> పింక్‌విల్, సోంగ్‌మయ్, మయ్‌లాయ్—4 ఇవన్నీ ఒక వియత్నామ్ పల్లెకి వాడుతున్న పేర్లు. ఇప్పటికి సుమారు 20 నెలల ముందు విలియమ్. ఎల్. కాలీ [జూనియర్] అనే ఒక అమెరికన్ ఫస్ట్ లెఫ్టినెంట్ నాయకత్వం కింద ఒక అమెరికన్ డివిషన్ ప్లటూన్ ఈ పల్లె మీద దాడి చేసిందిట. ఆ గ్రామాన్ని చేజిక్కించుకున్న తర్వాత కాలీ, మరికొందరు సైనికులూ గ్రామవాసులలో ఎందరినో చిన్నపిల్లలతో సహా—ఊరి మధ్యకి తీసుకు వచ్చి తుపాకులతో వాళ్ళని చంపివేశారుట. ఎంత మందిని, అనే ప్రశ్నకి సరయిన సమాధానం దొరకటంలేదు. 109 నుంచి 567 దాకా అంచనాలు ఉన్నాయి. ఈ ఘటనల వివరాలు ఇటీవలనే వెలువడ్డాయి. దీనికి సంబంధించిన పరిశోధనలు జరుగుతున్నాయి.

నల్లవారు, ఆ తర్వాత జపాన్‌వారూ, ఇప్పుడు 'ఇండో చైనా' ప్రాంతం ఆసియన్లూ పాశ్చాత్య నాగరికతకి ప్రతినిధులనబడే అమెరికన్లకి ఆహుతి కావడం గమనించతగ్గ విషయం. చరిత్ర నిరూపించే సత్యాలు ఇలాగ ఉన్నప్పటికీ, కొన్ని మానవ గుణాలు ప్రాంతాలమీద ఆధారపడి ఉండవని గ్రహించిన వారందరూ వియత్నాంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల సేనలు జరిపే అవర్ణనీయమయిన ఘోరాలని అరికట్టడానికి ప్రయత్నించకపోరనే ఆశని వదులుకోవడం కష్టం.

—రా

ముగ్గురు మూర్ఖులు

మహేష్

దొంగతనం - దోపిడి

Jayadev

'దేశంలో దొంగతనాలు, దోపిళ్ళు పెరిగిపోతున్నాయి' అన్నాడు పంచల్రావు.

'అవి సరేగాని, అసలు దొంగతనానికి, దోపిడికి ఉన్న తేడాయేమిటి?' అని ప్రశ్నించాడు మూడామణి.

'దొంగతనంలోను దోపిడిలోను ఉన్న క్రియ ఒక్కటే. అది యెదుటివాని డబ్బునుగాని వస్తువునుగాని అపహరించడం. అయితే అది ఒకళ్ళిద్దరు, చేస్తే దొంగతనం అవుతుంది. ఎక్కువ మంది కలిసిచేస్తే దోపిడి అవుతుంది.'

'నువ్వు చెప్పింది బాగానేఉంది కాని దొంగతనానికి దోపిడికి యింకో తేడా కూడా ఉంది. దొంగతనం అనేది యెదుటివానికి తెలియకుండా జరుగుతుంది. అందుచేత దొంగతనం చేసేవ్యక్తి యెదుటివానికంటె బలవంతుడైనా కావచ్చును. బలహీనుడైనా కావచ్చును. కాని దోపిడిలో అలాగ కుదరదు. దోపిడి అనేది యెదుటివానికి తెలిసిఉండగానే చేయబడుతుంది. కాబట్టి దోపిడిచేసే వ్యక్తులు యెదుటివానికంటె బలవంతులై ఉండాలి. ఆ బలం శరీరబలమైనా కావచ్చును. ఆయుధబలమైనా కావచ్చును' అన్నాడు మూడామణి.

'ఇలాగ తేడాలను చెప్పడంకంటే దొంగతనానికి, దోపిడికి ఉదాహరణలను యిస్తే బాగాఉంటుంది' అన్నాడు చిదంబరం.

'దొంగతనానికి ఉదాహరణగా, టిక్కెట్టులేకుండా రైల్లో ప్రయాణం చేయడాన్ని తీసికోవచ్చును.'

'అసలు అది దొంగతనమే.'

'ఎలాగ?'

'ఒకచోటునుండి మరొకచోటుకు, సుఖంగా వెళ్ళడానికి రైల్వేశాఖవారు రైలుబళ్ళను నడుపుతున్నారు. ఎవరైనా ఆ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలంటే కొంతడబ్బు చెల్లించవలసి ఉంది. అదే టిక్కెట్టు కొనుక్కోవడం. టిక్కెట్టు లేకుండా ప్రయాణం చెయ్యడం అంటె రైల్వేవారు యేర్పాటుచేసిన సౌకర్యాన్ని అపహరించడం అవుతుంది. అందుచేత టిక్కెట్టులేకుండా రైల్లో ప్రయాణం చేసేవారు దొంగలని చెప్పడానికి యెటువంటి అభ్యంతరమూ లేదు' అన్నాడు పంచల్రావు.

'అయితే దోపిడికి ఉదాహరణ యేమిటి?' అని ప్రశ్నించాడు చిదంబరం.

'దోపిడికి ఉదాహరణ భారతరైల్వేలే' అన్నాడు మూడామణి.

'భారత రైల్వేలు దోపిడి చేస్తున్నాయి' అని యెలాగ చెప్పగలవు? అని పంచల్రావు ప్రశ్నించగా మూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'ఇప్పుడు నువ్వే చెప్పావుకదా! డబ్బు చెల్లించకుండా, రైల్వేవారు యేర్పాటుచేసిన సౌకర్యాన్ని పొందడం దొంగతనం అని. అలాగే సౌకర్యాన్ని కలిగించకుండా డబ్బుతీసికోవడం మాత్రం దొంగతనం కాదా?'

'ప్రజల్లో, అత్యధిక సంఖ్యాకులు మూడవ తరగతిలోనే ప్రయాణం చేస్తారు. కాబట్టి ఆ తరగతిలో ఉండే ప్రయాణీకుల సమ్మర్దాన్ని గురించి ఆలోచించు.

— మెయిళ్ళు, ఎక్స్‌ప్రెస్ మొదలైన

ముగ్గురు మూర్ఖులు

రైళ్లలో అయితే, నలభై మంది ప్రయాణం చేయవలసిన పెట్టెలో నూటఇరవై మంది కూడా ప్రయాణం చేస్తుంటారు. పోనీ సగటున యెనభై మందే ప్రయాణం చేస్తున్నారు అనుకొందాం. ఇందులో టిక్కెట్టులేని వాళ్లు యిద్దరు ముగ్గురు కంటే యెక్కువమంది ఉండరు. పోనీ లెక్క కోసం అయిదుగురు ఉన్నారు అనుకొందాం. అంటే మిగిలిన డెబ్బై అయిదుగురూ టిక్కెట్టు కొన్నవాళ్లే కదా!

ఈ డెబ్బై అయిదుగురిలో నలభై మంది ప్రయాణం చేయడానికి రైల్వే వారు సౌకర్యాన్ని చేశారు. కాని మిగిలిన ముప్పై అయిదుగురి నిమిత్తం రైల్వేవారు చేసిన సౌకర్యం యేమిటి? కేవలం టిక్కెట్లు అమ్మడంతప్ప యీ ముప్పైఅయిదుగురి నిమిత్తం రైల్వే వారు చూపిన శ్రద్ధ యేమిటి?

ఏ సౌకర్యాన్ని కలిగించకుండా ప్రయాణీకులవద్ద డబ్బు వసూలు చేయడం దొంగతనం కాదా? అయితే రైల్వేవారు యీ దొంగతనాన్ని భారీ యెత్తున చేస్తున్నారు కాబట్టి యిది దొంగతనం స్థాయిని దాటి దోపిడి స్థాయిని చేరుకొంది. విడివిడిగా ప్రయాణికులకంటే రైల్వేవారికి బలం యెక్కువ కాబట్టి రైల్వేవారు చేసేది దోపిడి అవుతుంది.

'భారత రైల్వేలు దేశమంతటా వ్యాపించి ఉన్న పెద్ద సంస్థ కాబట్టి యెప్పుడో యేదో ఒక రైలులో జనసమ్మర్దం ఉన్నది. అంతే దానికి యెవ్వరూ యేమీ చేయలేరు. అటువంటి చెదురు మదురు సంఘటనలను గురించి యెవ్వరూ పట్టించుకోరు కూడాను.' రైళ్లలో జనసమ్మర్దం యెన్నో సంవత్సరాల నుంచి ఉన్నది.

ప్రయాణీకులందరకూ టిక్కెట్లను అమ్మి డబ్బు వసూలు చేస్తున్న రైల్వే వారికి రైళ్లలో జనసమ్మర్దం ఉన్న సంగతి తెలియదా? తెలిసినట్లయితే రైల్వేవారు అదనపు ప్రయాణీకులకు కలిగిస్తున్న సౌకర్యం యేమిటి?

'రైళ్లలో యీ జనసమ్మర్దం యిలాగ సంవత్సరాల తరబడినుంచి ఉంటున్నది. అయినా యిది యింకా ప్రభుత్వ దృష్టికి, ప్రజానాయకుల దృష్టికి రాలేదా? వచ్చినట్లయితే వారు యీ విషయంలో తీసికొన్న చర్య యేమిటి?'

'టిక్కెట్టులేని ప్రయాణికులకు జరిమానాలే కాకుండా జైలుశిక్షలుకూడా వేస్తున్నారు. నేరస్థులను కఠినంగా శిక్షించవలసిందే. అందులో తప్పు యేమీ లేదు. కాని ప్రతిరోజూ వేలాది, లక్షలాది ప్రయాణీకులను ఓవర్‌లోడ్ చేస్తున్న రైల్వేలమాట యేమిటి? దీనికి యేశిక్షా అక్కరలేదా? ఇది దోపిడికాదా?' అని ప్రశ్నించాడు చూడామణి.

'రైళ్లలో జనసమర్దం ఉండటం వలన ప్రయాణీకులకు అసౌకర్యం కలుగుతున్నమాట నిజం. అయినా ప్రయాణం యొక్క లక్ష్యం యేమిటి? ఒకచోట నుంచి మరొకచోటికి వెళ్లడమే కదా? ఆ లక్ష్యం నెరవేరుస్తున్నప్పుడు అసౌకర్యాన్ని గురించి అంతగా పట్టించుకోనక్కరలేదు' అన్నాడు చిదంబరం.

'అయితే ఓవర్‌లోడ్ చేసినా బస్సులు కూడా గమ్యస్థానాన్ని చేరుకొంటాయికదా! అయినప్పుడు యెక్కువమంది ప్రయాణీకులు ఉన్నప్పుడు బస్సులమీద కేసులు పెట్టటం యెందుకు? బస్సులకువర్తించే న్యాయం రైళ్లకు వర్తించదా?

'అయినా భారతరైల్వే దోపిడి చేస్తున్నాయి అని నువ్వు అంటున్నావు కాని దానికి ఒక అభ్యంతరం ఉంది.'

'ఏమిటి అది?'

'దోపిడి అంటే బలాన్ని చూపించి యెదుటివారిపద్ద నున్న డబ్బును అపహరించడమే కదా! భారత రైల్వేలు అలాగున యేమీ చేయడంలేదు. సంవత్సరాల తరబడినుంచి రైళ్లలో జనసమ్మర్దం ఉంటున్నది. ఈ సంగతి ప్రజలందరకూ తెలుసును. ప్రజలు దానికి యిష్టపడే రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు కాని అందులో రైల్వేవారి బలవంతం యేమీ లేదు. అయినప్పుడు రైల్వేవారి తప్పు యేముంది?' అని చిదంబరం ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'జనసమ్మర్దానికి యిష్టపడే ప్రజలు

సర్వ కాలముల సౌందర్యపోషణ

ఎప్పుడైనా—
ఎక్కడైనా.

క్రూక్స్ లాక్టోకేలమైన్ ఎండ గాలి దూళి నుండి సంరక్షించుటయేగాక. ఇది చర్మమును మృదువుపరచును. అందుచే దీనిని వానిషింగ్ క్రీముగా వాడండి.

క్రూక్స్ లాక్టోకేలమైన్ ఇంకను పలువిధములుగ వినియోగపడుచున్నది.
క్రూక్స్ లాక్టోకేలమైన్‌లోని కేలమైన్, విచ్‌హేజల్, మీ చర్మమును శుభ్రపరచి, కావలసిన తడినిచ్చును, మృదువుగా నుంచుటయేగాక, సున్నితమైన పోషణ నిచ్చును. ఇంతేగాక క్రూక్స్ లాక్టోకేలమైన్ రాత్రింబగళ్ళు ఉపయోగించదగిన 'మేకప్' ఇందులో 'ఫౌండేషన్'కు కావలసిన మూల పదార్థములుండుటచే క్రూక్స్ లాక్టోకేలమైన్ వాడునప్పుడు ప్రత్యేకమైన మేకప్ అవసరములేదు.

క్రూక్స్ లాక్టో-కేలమైన్

సంపూర్ణ సౌందర్య పోషణకు



క్రూక్స్ ఇంటర్‌ఫ్రాన్ లిమిటెడ్
బొంబాయి - 26

ఇప్పుడు చిన్న సైజు కూడా లభిస్తున్నది.





ముగ్గురు మూర్ఖులు

రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు కాని రైల్వేవారి బలవంతం ఏమీ లేదు' అని మన్మథ అనగానే నాకు ఒక యింగ్లీషు నవల జ్ఞాపకానికి వచ్చింది. బహుశా అది 'కౌంట్ ఆఫ్ మాంటి క్రిస్టో' అయి ఉండవచ్చును. అందులో ఒక సంఘటన ఉంది.'

'ఒక ఆసామీ చాలా డబ్బును తీసికొని ప్రయాణం చేస్తుంటాడు. దారిలో కొంతమంది దొంగలు అతన్ని పట్టుకొని, తాము ఉండేచోటుకు తీసికొనివెళతారు. తరువాత ఆ దొంగలు ఆ ప్రయాణికుని ఒక గదిలో బంధిస్తారు. కాని అతని వద్దనున్న డబ్బు తీసికొనరు. అతన్ని హింసించరు.

కొంచెం సేపు అయిన తరువాత ఆ ప్రయాణికుడు 'మంచినీళ్ళు కావాలి' అని అడుగుతాడు.

'మంచినీళ్ల ఖరీదు పాతికవేలు. ఫలహారం ఖరీదు యాభై వేలు. భోజనం ఖరీదు ఒకలక్ష. ఈ ఖరీదుల ప్రకారం నీకు ఏది కావాలంటే అది కొనుక్కోవచ్చును. ఇందులో బలవంతం ఏమీ లేదు. నీ యిష్టం' అని దొంగలు జవాబు చెబుతారు.

'తరువాత ఆకలికి ఆగలేక ఆ ప్రయాణీకుడు ఆ ఖరీదుకే భోజనం చేస్తాడు'

'ఈ సంఘటనలో ప్రయాణీకునికి ఎంత స్వేచ్ఛ ఉన్నదో, రైల్వేలవిషయంలో ప్రజలకు కూడా అంత స్వేచ్ఛ ఉన్నది'

'కొంచెం దూరం ప్రయాణం చెయ్యాలంటే బస్సులు ఉన్నాయి కాని యెక్కువ దూరం ప్రయాణం చెయ్యడానికి రైళ్ళు తప్ప వేరేసాధనం యేమి ఉన్నది?'

'ఎంత జనసమ్మర్దం ఉన్నా, రైలు రేట్లు యెంత పెంచినాకూడా ప్రజలు రైళ్లలోనే ప్రయాణం చేయవలసి ఉంది. అదే ప్రజల బలహీనత. రైళ్ళ బలమున్ను. ఆ బలాన్నే ఆధారంగా చేసికొని రైల్వేవారు ప్రజలను దోపిడీ చేస్తున్నారు' అన్నాడు చూడామణి.

'ఇప్పటికే ఆలస్యం అయింది' అంటూ చిదంబరం లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు. ●

'జనవరినుండి చిత్రాల్లో నటిస్తాను'-జమున

తిరుమల్లెవీధి రోడ్డులో నటి జమున కున్న స్వంతయిల్లు వుంది. అయితే గత మూడు నెలలుగా మద్రాసులో లేదు. హైద్రాబాదులో వుంది. 'జమున భాగ్యనగరంలో స్థిరనివాసం యేర్పరచుకుంది, ముందు మద్రాసు చిత్రాల్లో నటించదు' అనే పుకారు బయల్దేరింది. అది నిజమూ, అబద్ధమూ తెలుసుకుందామని డిసెంబరు 3 వ తేదీన ఆమె యింటికెళ్లాను. నేను వెళ్లినప్పుడు శ్రీమతి జమున తన పాపాయిని యెత్తుకొని ఆడిస్తూ వుంది. శ్రీ రమణారావు తన కుమారుడ్ని ముద్దులతో ముంచెత్తుతున్నారు.

'హలో వన్ యింటర్వ్యూ' అంటూ ప్రవేశించాను. 'నాట్ ఎట్ ఆల్, కమిన్ ప్లీజ్' అంటూ దంపతులిద్దరూ సాదరంగా ఆహ్వానించారు. 'మీకు అభ్యంతరం లేకపోతే కొన్ని ప్రశ్నలను వేస్తా'నంటూ ప్రారంభించాను.

ప్రశ్న: మీరు హైద్రాబాదుకు మకాం మార్చారుట. నిజమేనా—

జ: అబద్ధం. నేను దేనికో నిమిత్తం అక్కడికి వెళ్లాను అంతే.'

ప్ర: మీరు మద్రాసు చిత్రాల్లో నటించరని ఒక పుకారు బయల్దేరింది. ఇది నిజమేనా?

జ: ఎందరో గిట్టనివాళ్లు కట్టిన కట్టుకథ. అనవసరంగా కొనివాళ్లు చేసిన దుష్ప్రచారం. నేను యిక్కడ అక్కడ కూడా నటిస్తాను.

ప్ర: ఇలాంటి ప్రచారానికి కారణం ఏమై వుంటుంది?

జ: ఇది నాకు కొత్తేమీ కాదు. నాకు పెళ్లయిన కొత్తలో 'సినిమారంగంనుండి జమున విశ్రమిస్తుందట' అని కొందరన్నారు. ఆ తర్వాత 'జమున లావైపోయింది. స్క్రీన్‌కు పనికిరాదు' అని మరి కొందరు అన్నారు, ఇప్పుడు యిదీ వరస.

ప్ర: మీరు షూటింగుల్లో ఎప్పట్నుంచి పాల్గొంటారు?

జ: జనవరిలో కాల్‌షీట్లు యిచ్చాను. వారంనుండి బిజీ షెడ్యూల్సు వుంటాయి.

ప్ర: ముక్కుపచ్చలారని పాపను వదిలి షూటింగుకు వెళ్లడానికి మనస్కరిస్తుందా?

జ: చాలా కష్టం. కాని యిచ్చిన మాట నిలబెట్టుకోవాలిగా. అందుకే పాడ్యమినాడు గుర్తెరిగిన ఒక మంచి ఏర్పాటు—నా బాబుకు కంటికి రెప్పలా కాపాడగలదాన్ని పెట్టదలిచాము. నేను కూడా యికపై షెడ్యూలు ప్రకారం ఆయుకుంటూ తర్వాత పనిచెయ్య దల్చుకోలేదు.

ప్ర: మీ అబ్బాయి పేరు?

జ: జె. వి. హెచ్. వంశీకృష్ణ. జె. అనేది మా యింటిపేరు. భగవాన్ హనుమాన్ వంశీకృష్ణ అనేది అబ్బాయికి పేరు పెట్టినపేరు.

ప్ర: మీ బాబు మీ పోలికా? లేక వారి పోలికా?

జ: కళ్లు నావి. పెదవులు వారివి. యింకొంచెం పెద్దవాడయితేనే గాని మా వాడు ఎవరిపోలిక అని చెప్పడం కష్టం.

ప్ర: మీ అబ్బాయి జన్మ నక్షత్రం ఏమిటి?

జ: పూర్వాషాఢ. జ్యోతిశ్శాస్త్రరీత్యా వంశీకృష్ణ అనే పేరు అచ్చి వచ్చింది.

ప్ర: మీరు ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలెన్ని?

జ: 'బంగారుకల్లు' ఉత్తమచిత్రవాహిని సాంఘికం. శ్రీ మల్లికేగారి కన్నడ చిత్రం, ఇవిగాక నాలుగింటి అడుగుతున్నారు.

'చాలా థ్యాంక్స్' అని చెప్పి వచ్చేశాను.

—శ్రీనివాస్



వంశోద్ధారకుడు వంశీకృష్ణతో మాతృమూర్తి జమున

ఒక వారం విపరీతం పొలాక్షుడు

అసలయిన ఇంగ్లీషువారు?

'సీమ' అంటే స్వర్గం అనుకునేవారు ఇంకా ఎందరో ఉన్నారు. [అసలు అసలయిన ఇంగ్లీషువారు ఇండియాలోనే ఉన్నారని ఒక బ్రిటిషు రచయిత [మాల్కమ్ ముగ్గరిడ్జేనా?] అన్నాట్ట.] అటువంటి సీమలో అంతా గొండితనమా? అయినాలోనా? పోలీసు శాఖలోనా? నమ్మతగని విషయం కాకపోయినా నిజం ఉంటోంది అసలయిన, సిసలయిన బ్రిటిషు దినపత్రిక లండన్ 'టయిమ్స్'. ఆరోపణలు వదులుకున్నందుకు, సాక్ష్యం మార్చినందుకు, దొంగల జోలికి వెళ్లకుండా ఉన్నందుకూ లంచాలు పుచ్చుకుంటున్నారట కొందరు లండన్ పోలీసు శాఖవారు—అని 'టయిమ్స్' పత్రిక.

మరి దీనికంతా ఆధారం ఏమిటి? పత్రిక విలేఖరులు ఇద్దరు, ఒక కెమెరామాన్ ఒకరెండు రోజులుగా ముగ్గు—రక్షకభటుల మధ్య మంతనాలన్నీ 'గమనిస్తూ' వచ్చారట. కెమెరాలోనే కాక టేప్ రికార్డరులో కూడా ఎంతో సమాచారం సేకరించారట.



ఇటువంటి రక్షకభటులు ఎందరో ఉన్నారని కూడా టయిమ్స్ పత్రిక అంది.

ప్రేమికుని సహాయంతో భర్తని హత్యచేసిన భార్య

పాలకుప్పమ్ [ఆర్కాటు] అనే ఊరిలో దురైసామి అనే అతని భార్య కుప్పన్ అనే అతనితో అక్రమ సంబంధం పెట్టుకుందట. ఈ సంగతి గ్రహించిన దురైసామి ఆమెను పడవీపాట్లు వేసి, "ముగ్గురు పిల్లల తల్లివైన నీకిదేం రోగం" అని నిలదీశాడని, తన ఆనందానికి అడ్డు వచ్చాడని కసిపూని తన ప్రియుని సహాయంతో భర్తను సమాధి చేసిందట. పిండివంటలు చేసి, భర్త చేత తన అత్తారి వూరుకు పంపిందట. అవి ఇచ్చి, భర్త తిరిగి వస్తుండగా దారి కాసి, కుప్పన్ సహాయంతో అతన్ని చంపి, గొయ్యి తీసి అక్కడే పాతేసిందట. కానీ, హత్య దాగదు అన్న సామెత ప్రకారం అక్కడ నుంచి వ్యాపించిన దుర్వాసన పోలీసులను రంగంలోకి లాగిందట. శవాన్ని గోతిలోంచి బయటికి తీసి, పోలీసులు ఆమెనూ, ప్రియుడు కుప్పన్‌ని అరెస్టు చేశారట. అందుకనే ప్రేమ పేరు—పెళ్ళి పేరు అన్నారు—ఎవరు?

*　　*　　*

కొన్నినెలల క్రితమే పెళ్ళి చేసుకున్న గోవింద స్వామి అనే అతనికి తన భార్య నడవడి మీద అనుమానం వచ్చి, తన మకాం కోట్టుపట్టి నుంచి రెడ్డిపాళాయానికి మార్చేశాడట. కానీ, రెడ్డిపాళాయంలో కూడా ఆమె ప్రవర్తనలో ఏమీ మార్పు రానందువల్ల కత్తితో తన భార్య గుండెలో పొడిచి, పోలీసులు తనను ఎలాగూ పట్టుకుంటారని నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడట. అతనిభార్యకూడా చనిపోయిందట—కంప్రమైజనల!

విషవలయం

జానీవంయిట్‌హర్స్ట్ అనే ఆమె 15 లక్షల కిమ్మత్తు చేసే స్మగ్లింగ్ వ్యాపారంలో లండన్‌లో, పట్టుబడిందట. ఈమె పెట్టె సోదా చేసి, అరెస్టు చేశారట. ఈమె ఆ సరుకును ఇండియా నుంచి తరలిస్తోందట. కోర్టులో ఆమె తనకే పాపం తెలియదనీ, తనను ప్రేమించినట్లు నటించి, అనిల్‌కుమార్ తన్ను విషవలయంలో పెట్టాడని ఆమె చెప్పిందట. అనిల్‌కుమార్ ప్రఖ్యాత హిందీ హాస్యనటుడు, నిర్మాత, దర్శకుడూ అయిన ఐ. యస్. జోహార్ కుమారుడు. ఐ. యస్. జోహార్, హిందీ తెర చాయాగ్రహకుడు జాల్‌మిస్త్రీ భార్య విమానసాను వివాహం [?] చేసుకున్నది మనమెరిగినదే!

కోడిగుడ్డు పొదిగిన కోమలి!

లండన్‌లో ఎరికా నెల్సన్ అనే ఒకామె తన పాలిండ్ల మధ్య ఒక కోడి గుడ్డును పొదిగిందట. 21 రోజులు పొదిగిన మీదట కోడిపిల్ల గుడ్డు లోంచి బయట పడిందట. ఇది విడ్డూరమైనా పచ్చి యథార్థం సుమా అని లండన్‌లో పత్రికలు ఆమె ఫోటోతో సహా విషయాన్ని రాశాయట. జాన్‌బెల్ అనే ఒక కోడిపిల్లల కంపెనీ వ్యక్తి పర్యవేక్షణలో ఆమె కోడిగుడ్డును తన రెండు స్తనాలకు మధ్య పెట్టుకుని పొదిగిందట ఇరవై ఒక్కరోజులు—పాత ఎందుకే!

అందరూ సమానులే...!

బెంగుళూరులో ముకుందపుర్ పోలీసు కాలనీలో పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు ఇంట్లో దొంగలు పడి నగలు, ట్రాన్సిస్టరు, నగదు 1775 రూపాయల విలువగల సామానులు ఎత్తుకు పోయారట... పోలీసు ఆఫీసరు యింట్లోనే... యిన్నార్, సోదావ్ అద వస్త్రం యిచ్చ కానా!

కొత్త బావిలో కొత్త పెళ్లికూతురి శవం!

దక్షిణంలో కొత్తగా తవ్విన నూతిని చూడ బోయిన సుబ్రహ్మణ్య నాయకర్‌కి నూతిలో 25 ఏళ్ళ స్త్రీ శవం కనిపించిందట. వెంటనే అతను ఆ విషయాన్ని పోలీసులకు తెలియ జేశాడట. శవం మెడలో కొత్త మాంగల్యం వుందనీ, కనుక ఇటీవలే కొత్తగా పెళ్ళయిన అమ్మాయి అయ్యుంటుందని పోలీసులు అనుమానించి మిగతా ఆరాలు తీస్తున్నారు.

ఆలుమగల తగవు...!

తమిళ దేశం స్వామిక్కణ్ణు అనే వ్యక్తి 30 ఏళ్ళ సంసార జీవితంలో, అతని భార్యకి క్షణం కూడా పడేది కాదట. ఈ విషయంలో రాజీ కుదర్చడానికి వచ్చిన రాము, బాలు, రంగన్ అనే ముగ్గురూ సమాధానపరచబోయి, ఆవేశం తెచ్చుకుని సంవత్సరాన్ని కొట్టి చివరకు కత్తితో పొడిచేశారట. దంపతుల మధ్య పంచాయితీ అనుకుంటే, వారు ముగ్గురూ జైళ్లలోనే వున్నారు.



అలెప్పీ ఎగ్జిబిషన్‌లో దిగంబర నృత్యం

త్రివేంద్రానికి చెందిన అలెప్పీలో ఒక మునిసిపల్ ఎగ్జిబిషన్‌లో ఇద్దరు అందమైన[?]స్త్రీలు చేసిన దిగంబర నృత్యాన్ని చూడ్డానికి జనం విరగబడ్డారట. అయితే యీ దిగంబర నృత్యం చట్టరీత్యా నిషేధం గనుక పోలీసు అక్కడికి వెళ్ళి ఆ నృత్యం చూసి [!] వారిని అరెస్టు చేసిందట. చక్కగా చూసి ఆనందిస్తున్న యీ నృత్యాన్ని రభాసు చేసినందుకు ప్రేక్షకులు పోలీసులతో ఘర్షణ పడ్డారట. వున్నమాట చెప్పాలంటే యీ రకం వినోదాలలో మనదేశం కూడా విదేశాలకు తీసిపోవటంలేదు[ట]. పోలీసుల చర్యను ఖండిస్తూ వారి మీద చర్య తీసుకోవాలని మునిసిపల్ అధికారం ప్రకటించిందట —వాట్!!



చరిత్రలో ప్రప్రథమం

బెంగుళూరు సమీపంలో వున్న దోమెలూరులో 800 సంవత్సరాల క్రితం దేవాలయం వుందట. ఇది చొక్కనాథస్వామి దేవాలయము. ఈ ఆలయాన్ని మరమ్మత్తు చేస్తున్న పనివారిలో ఒకనికి వో కలుగులోంచి నల్లత్రాచు బయటికి రావడం కనుపించిందట. మర్నాడు ఆ ప్రదేశం తవ్వి వో బండరాయిని కదిలించేసరికి క్రింద అద్భుతమైన వో దేవాలయం కనుపించిందట. దేవాలయం క్రింద దేవాలయం వుండడం చరిత్రలో యిదే మొదటి సారట. ఈ భూగర్భ దేవాలయం గోడల మీద కన్నడ, తమిళ భాషలు రాసి వున్నాయట.

శ్రీ లక్ష్మీ విజ్ఞాన పజిల్ నెం. 9

Licensed by the District Collector, Krishna L No. 1/69-D/8-3-1969

ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషను జిల్లా కలెక్టరుగారి కార్యాలయములో సీలు చేయబడినది.

రు. 800 లు గెలుపొందండి.

ఆల్ కరెక్టుకు మాత్రమే బహుమతులు

ఒకే పేరుతో 2 కూపనులకు మించి పంపరాదు. విజేతలైన వారందరికి ప్రైజు పంచబడును.

పజిల్ నెం. 7				పజిల్ నెం 9			
23	14	17	8				
9	16	15	22				
10	19	12	21				
20	13	18	11				

ఒక ఎంట్రీ రుసుము రు. 1.00

సీలు తీయబడిన కీ సొల్యూషను

ముగింపు తేది 3-1-1970

ఆధారములు : పజిల్ నెం. 9లో 10 నుండి 25 వరకుగల అంకెలను వాడవలెను. ఎటు కూడినా (నిలువు, అడ్డము, మూలలు) 70 రావలెను. వాడిన సంఖ్య వాడకూడదు.

నిబంధనలు : కూపను నీటుగా తెల్ల కాగితంపై సిరాతో వ్రాసి, రుసుము M.O.ద్వారామాత్రమే రసీదు జతపరచి, కూపను, రసీదుల వెనుకవైపు పూర్తి అడ్రసు వ్రాసి ముగింపు తేదీలోగా మాకు చేరునట్లు పంపవలెను. విజేతల లిస్టు కావలసినవారు స్వంత అడ్రసు కవరు పంపవలెను. కీ సొల్యూషనులోని ప్రతి గడిలోని అంకెకు సరిపోని అంకె తప్పుగా ఎంచబడును. ఈ పజిల్‌కు సంబంధించిన వివాదములన్నియు మచిలీపట్నం కోర్టులో మాత్రమే పరిష్కరించుకొనవలెను. ఇతర దేశములలో నివసించువారు ఈ పోటీలో పాల్గొనరాదు. పునః పరిశీలనకు డ్రా అయిన 15 రోజులలోగా రు. 5-00 M.O. చేసి రసీదు పంపవలెను. పునః పరిశీలనలో విజేతలయినచో ప్రయిజు పంపబడును. లేనిచో రు. 5-00 లు కోల్పోవుదురు. పై నిబంధనలు ప్రభుత్వ రూల్సు ననుసరించి రూపొందించబడినవి. ఈ పజిల్ తాలూకు విషయాల్లో మేనేజరుదే తుది నిర్ణయము.

ఫలితములు డ్రా అయిన వెంటనే ఆంధ్రజ్యోతి వీక్లీలో ప్రకటింపబడును.

పజిల్ నెం. 7 విజేతలు:— ఆర్. లక్ష్మీదేవి, హనుమకొండ; ఎం. శేషావతారం, మచిలీపట్నం; షేక్ సిలార్ సాహెబు, గిద్దలూరు; పి. నరసింహారావు, నూజివీడు; కె. అరుణకుమార్, ఏలూరు.

Address: The Manager. SRI LAXMI VIGNANA PUZZLE, Chilakalapudi (P.O), Machilipatnam-2.

పి. ఎస్. డి., ఆత్మకూరు

మిమ్మల్ని 'గ్రయిండింగ్ మిషనుల' గురించి వివరించమని కోరడానికి ఉత్తరం రాస్తున్నాను. చిన్న కుటుంబాలకు స్తోమతు కల్గినవారికి వాటివల్ల ఎంతైనా అవసరం వుంటుంది. కాని అవి డబ్బుకి తగిన ప్రతిఫలం యివ్వకలవా అని.

గ్రయిండరు వంటింటికి అసిస్టెంటులాగా పని చేయించుకో వచ్చు. విస్తృతంగా గతంలో కూడా రాస్తేనున్నది హాయిగా.... ఇలాంటి వాటి గురించి గొప్పగా రాయడానికి భయం వేస్తుంది— పోనీ ఒక్క డొక్కు రాస్తూ, ఫ్రిజ్ ఉన్నవాళ్ళు దాన్ని చల్లగా చేసుకోవచ్చునని రాస్తే 'అగి పెట్టెల్లాంటి యిళ్ళలో బ్రతికేవారికి యీ గొడవ సలహా ఏమిటి?' అంటూ ఓ స్త్రీ వాదనకు దిగింది—

ఎస్. ఎస్. ఆర్, సర్పవల్లం

మేము కళా కారులము. కళను అభివృద్ధి చేస్తున్నాము అని ఉపన్యాసము లిచ్చి ఆశలను ఉపేక్షించా చేసుకునే వారిని ఏమనాలి?

ఏమైనా ఎందుకనాలంటే, అర్థంలేని మాట. ఉపన్యాసాల్లో ఎప్పుడూ చెప్తున్న అందరూ ఏం చేస్తున్నారేం. దీనవారికి ఉపకారం చేతనైన కళ అపరవైద్యుడు ఎవరు వాళ్ళకు తమ నెత్తురు ఎందుకు దానం చేస్తారు?

పి. ఆర్. ఆర్, ఉండ్రాజవరం

పాశ్చాత్య సాహిత్యంకంటే భారతీయ సాహిత్యమే గొప్పదని 'వేయిపడగలు' నవలలో ధర్మారావు చేత నాదించ చేసారు కవి విశ్వనాథవారు. మరి మీ ఉద్దేశ్యం ఏమిటి?

షేక్స్పియరుని బుడబుక్కలవాడనగలిగిన మహాకవి వారు, వారి నెదిరించడం సాహసం కదా?... అయినా అంత తీవ్రంగా 'వేయి పడగలు' సరించకల్గారంటే.. మీ అభిప్రాయం ఏమిటో తెలుసు కోవాలని ఉంది!

డి. ఎస్. ఆర్, అనకాపల్లి

నాదొక చిన్న సందేహం. బుద్ధిమంతుడు చిత్రంలో ఒక బ్రాహ్మణుణ్ణి జూదరి, వ్యభిచారి, తాగుబోతు, తిరుగుబోతుగా చిత్రించి బ్రాహ్మణజాతికే కళంకం తెచ్చారని ఒకవేళ అటువంటి వ్యక్తి ఉంటే ఆ వ్యక్తిని వెలివేస్తారని అనుకుంటున్నాను మీ సమాధానం?

ముందు మీరది సినిమా అని, నటించ చేశారని మరిచిపోతున్నారు. ఇక వెలి వేయడం అన్నది చాలా పాతకాలపు మాట!.. 'బుద్ధిమంతుడు' చేసిన పనులకి



యీ సంఘంలో వెలివేయడం మొదలు పెడితే ఒక్క బ్రాహ్మణులేం కర్మ, ఏకులంలోనూ మనుషులు మిగలరు! మన ఋషుల్లో సర్వసామాన్యంగా పొందిన యీ విషయాలని ఒక్క సినిమాల్లో నేరారోపణ చేసిరి!?

పి. వి. జె, తాండూరు

బాగా పనిచేస్తే నిద్ర మాత్రలు పేరు లేకపోవచ్చు.

నే తెలివి తక్కువగా తెలిసినా మందుల షాపు వాడు అడిగినవే యిచ్చేస్తాడనుకోను పొరబాటే, డాక్టరు చీటీ కావాలి!

ఎస్. కె ఆర్, నిడుబ్రోలు

మీ వివాహం కవ్వింతలతోనేనా?

కాదు మా ఇద్దరిలోనే!!

మీరు పత్రికలో ఇచ్చే సమాధానాలు మీ నిరాడంబరత్వాన్ని చాటుతాయి. మీ రెంతవరకు చదువుతున్నారు.

ఎప్పుడెప్పుడు ఆడంబరత ప్రదర్శించాలన్నా చేత చావడంలేదు బ్రదర్, ఏం చేయాల ?

కె. ఎస్. ఆర్, బెక్కం

అడుగుడీ—ఇవ్వబడుదురు అని సమాధానం యిచ్చారు అంటే?

అది బైబిలులోని వాక్యం. ఏది అడిగితే అదే మనకి ప్రాప్తమవుతుందని—దాని అర్థం.

ఎస్. ఎస్. ఎల్, చెన్నూరు

అసలు దేవుడు ఉన్నాడా? ఉంటే దేవునిపై మీకున్న అభిప్రాయం.

ఉన్నాడన్నా లేడన్నా ఒకటే—అది మన నమ్మకంతో ఉన్న విషయం కనుక. ఇక లేడని గట్టిగా అరుస్తూ నోములూ వ్రతాలూ ఉపనయనాలూ చేయించే అభ్యుదయవాదులూ, పుట్టుజుట్లు తీయించే వీర నాస్తికులూ ఉంటున్నారు—ఏం చెప్పమంటారు?

సి. హెచ్. వి. ఆర్, ఏలూరు

ఎందుకీ ప్రశ్నావళి శీర్షిక?

ఒక రచయితకి పాఠకులతో కమ్యూనికేషన్ కోసం, పలువురు పాఠకులకి ఒక రచయితతో కమ్యూనికేషన్ కోసం. అది మీకు కనవసరం అనిపిస్తే మీరు కార్డు దండుగ చేసుకోకండి...

ఎస్. ఎస్. కె పి. ఆర్, కడప

వాఙ్మయ మనగా ఏమిటి

మన సాహిత్యంలో కొంతకాలం నిలబడితే వాఙ్మయమవుతుంది.

వి. డి. డి, చిన్నూరు (ఆదిలాబాదు)

పౌరాణికాల్లో విని విన్న చంద్రునిపై ఇప్పుడు మీ అభిప్రాయం ఏమిటి?

చంద్రునిపై మానవుడు పాదం మోపిన రాత్రి చంద్రుడు కొంచెం ఎర్రగా కనిపించాడు, తరువాత మళ్ళీ మామూలే!

బి. వి. ఎల్, గుంటకల్లు

సముద్రం ఎలా ఉంటే ఎదుటివారి గుణం కూడా అలాగే ఉందని భావిస్తారు ఎందుచేత ?

తమ వ్యక్తిత్వమే కొలబద్దగా తీసుకోవడం మానవ నైజం కావడం వల్ల.

సి హెచ్. ఎస్. ఆర్, హైదరాబాదు

ప్రస్తుత రోజుల్లో యువతీ యువకుల ప్రథమ కర్తవ్యము ఏమిటి ?

ముందు చదువు పూర్తి చేసుకోవడం. రెండు జీవితంలో నిలదొక్కుకోవడం. మూడు. ఆ విజ్ఞానం కొంచెం ఉపయోగించి రాజకీయవాదుల చదరంగపు ఎత్తుల్లో పావుల్లా బలి అయిపోకుండా తప్పించుకోవడం. నాల్గు. కొంచెమో గొప్పో వివాల ధృక్పథం చూపెట్టడం. ఐదు. చదువు కున్నందుకు వాస్తవిక పరిస్థితులను అవగాహన చేసుకుని ఆకాశవాదుల్లా కాకుండా నిజాయితీగా ప్రవర్తించడం.

కె. ఎస్. ఎమ్, చిలువూరు

పెండ్లి పీటలమీద భార్యాభర్తల (కాబోయే) ఫీలింగ్సు ఎలా ఉంటాయి ?

అబ్బాయి: 'ఇస్తామన్న కట్నం అంతా నాన్నగారికిచ్చారో లేదో?' అమ్మాయి: 'ఇలా యీ పురోహితుడు పుస్తె కట్టించడమేమిటి? యీలోగా ఏం పేచీ లేవతీస్తారో మగపెళ్ళివారు.'

కె. ఆర్, కావలి

దేవుడిచ్చిన అమూల్యవరం ఏమిటి ?

స్నేహం.

డి. ఎస్. ఆర్, చిట్వేలి

అనుమతి అయినదేమిటి ?


స్వార్థపరత్వం. మొండితనం.

జె. ఎమ్, పిఠాపురం

నా ఊహలు ఆకాశ గ్రంటుతాయి ... కాని—

లాభంలేదు మోహన్, ఇంకా ఆకాశమే హద్దని అనుకునేవారి ఆలోచనాశక్తి పరిమితం అనుకోవాలి!





కొల్లను వేంకట దుర్గాప్రసాద్

ఆ రోజు ఆదివారం కావడం మూలాన జనంతో కిటకిట లాడిపోతోంది ఎగ్జిబిషన్. అంతకుముందు ఆ వూళ్లో అంతపెద్ద ఎగ్జిబిషన్ ఎప్పుడూ పెట్ట లేదు. అన్ని స్టాల్సూ అందంగా అద్భుతంగా సినిమాలో ఖరీదైన సెట్సు వేసినట్టు వున్నాయ్. రంగు రంగు దీపాలతో, వెలిగి ఆరిపోతూ జిగేల్ మనిపిస్తున్నాయ్. ప్రతి స్టాలులోను సేల్సు గరల్సు వుండడంతో ఇక అందంగా ఉండమంటే ఎందుకుండదు ఎగ్జిబిషన్?

స్టాల్సులో తెల్లని ట్యూబ్ లైట్ల వెలుగు మధ్య అమ్మాయిలు నుంచుని వచ్చిన జనానికి జవాబు చెప్పలేక సతమతమవుతున్నారు. జనం చూడడమే గానీ, ఏ వస్తువూ కొనడం లేదు. అప్పుడప్పుడు ఈలలు, కేకలు, నవ్వులు, జోకులు (?) ఖరీదు అడగడం......

చాలా గంద్రగోళంగా వుంది ఎగ్జిబిషన్.

కనకారావు, మీనాక్షి మెల్లిగా నడుస్తూ ప్రతి స్టాలూ చూస్తున్నారు. వాళ్లకి ఏవీ కొన బుద్ధేయడం లేదు. ప్రతి స్టాలులోకి వెళ్లడం, చూడడం 'వస్తువులన్నీ మామూలు బజారు షాపులో వుండే వస్తువులకన్న ఖరీదు ఎక్కువగా వున్నాయి' అనుకోవడం చేస్తున్నారిద్దరూ.

సిగరెట్ కంపెనీ స్టాల్సులో వో ఇరవైఐదేళ్ల స్త్రీ వుండడం, వంటకు పనికొచ్చే సామాగ్రి అమ్మేచోట వో పురుషుడుండడం చూసి నవ్వుకున్నాడు కనకారావు.

'ఏం నవ్వుతున్నారు?' మీనాక్షి అడిగింది.

చెప్పాడతను. మీనాక్షి కూడా నవ్వు ఆపుకోలేకపోయింది.

రోల్డుగోల్డు షాపుకి వచ్చారు. అక్కడొక నెక్లెస్ మీనాక్షిని ఆకర్షించింది.

'అది బావుంది కదూ?' కనకారావుకి చూపించింది.

'మోడల్ బావుంది ... కావాలా?' కనకారావు మీనాక్షి కళ్లల్లోకి చూసి ప్రేమగా అన్నాడు.

'మోడల్ నువ్వు కూడా గుర్తుపెట్టుకో ...బంగారంది చేయించుకుందువు గాని' అన్నాడు కనకారావు మళ్లా.

ఆమె తృప్తిగా నవ్వింది.

మీనాక్షి కోరికలు తీర్చడమే కనకారావు ధ్యేయం.

ఇద్దరూ చాలాసేపు తిరిగారు.

'కాళ్ళు నెప్పెడుతున్నాయి' మీనాక్షి అంది.

'స్కూటర్ని లోపలికి తీసుకురానివ్వరు ...లేపోతే చాలా రవుండ్లు కొట్టే వాళ్ళం...' కనకారావు అన్నాడు.

మీనాక్షి ఈసారి ఇంకా నవ్వింది.

'కాసేపు ఎక్కడేనా కూర్చుందాం...' మీనాక్షి బాధ గుర్తుంచుకొని అన్నాడు.

'ఆ కూల్ డ్రింక్ షాపులో కూర్చుందాం పదండి!'

ఇద్దరూ అక్కడికి నడిచారు. చెరో డ్రింకూ పుచ్చుకున్నారు.

మీనాక్షికి నడక ఎక్కువ అలవాటు లేదు కదూ?...అందుకే కాళ్ళు నెప్పి పెట్టాయి ... అనుకున్నాడు కనకారావు, డ్రింకు తాగుతూ.

డబ్బులు చెల్లించాడు కనకారావు.

మీనాక్షి ఎటువేపు ఎటో చూస్తోంది.

కాసేపు విశ్రాంతి తీసుకొని లేవనీ అప్పుడే బయలుదేరడం ఎందుకు, అనుకుంటూ మరో ప్రక్క జనాన్ని చూడడంలో మునిగిపోయాడు కనకారావు.

'హలో మురళీ!'

కనకారావు ఆశ్చర్యపోతూ మీనాక్షివంక చూశాడు. ఆమె ఎవర్నో దూరంగా వున్న

ఎగ్జిబిషన్

మనిషిని చూసి కేక వేస్తోంది.

మురళి అనే అతను కాస్త జోరుగా దగ్గరికొచ్చాడు. మీనాక్షి కూర్చున్నదల్లా లేచింది.

'నువ్వో కాదో అనుకున్నాను. అయినా నువ్వు ఏం మారలేదు. అంచేత గుర్తు పట్టగలిగాను త్వరగా.' హాయిగా నవ్వింది మీనాక్షి. మురళి మాట్లాడలేదు.

మురళికి పాతికేళ్ళు దాటాయి. అయినా మీనాక్షివంక ధైర్యంగా చూడలేక పోతున్నాడు.

'వీరు మావారు'...ఇతను నా క్లాసు మేటండీ!' పరిచయం చేసింది మీనాక్షి.

'నమస్కారమండీ!' మురళి నమస్కరించాడు.

'గ్లాడ్ టు మీట్యూ' అని చెయ్యి ముందుకు చాచబోయి, మురళి నమస్కరించడంతో తనూ నమస్కరించి వూరుకున్నాడు కనకారావు.

'అబ్బ! నీలో కొద్దిగకూడా మార్పు లేదు మురళీ' మీనాక్షి సంతోషంతో పొంగిపోతున్నట్టు మాట్లాడుతోంది. అది కనకారావు గమనించాడు.

మురళి తలొంచుకొని నవ్వాడు.

'ఇప్పుడెక్కడుంటున్నావ్? ఏం చేస్తున్నావ్...పెళ్ళయిందా?...' ప్రశ్నలు కురిపించింది.

'వైజాగ్ ఇన్‌కంటాక్సు ఆఫీసులో యూడిసిగా చేస్తున్నాను.'

'పెళ్ళయిందా అంటే చెప్పవేం?'

'లేదు.'

'మీ అమ్మవాళ్ళంతా బావున్నారా?'

'బావున్నారు.'

'అబ్బ!... దాదాపు ఆరేళ్ళవుతోంది కదూ మనం...'

'ఎక్స్‌క్యూజమీ... నేనిప్పుడే వస్తాను' కనకారావు అక్కణ్ణించి వెళ్ళబోయాడు.

'ఎక్కడికి వెళ్ళడం' మీనాక్షి అడిగింది.

కనకారావు జవాబు చెప్పకుండా మీనాక్షి వంక చూశాడు.

'నే వెళ్తాను' మురళి కదిలాడు.

'ఏంస్ నువ్వెక్కడికి వెళ్ళడం!' చాలా కాలానికి కనపడి అప్పుడే వెళతానంటావేం?' మీనాక్షి మందలించింది.

మురళి ఆగాడు.

కనకారావు కదిలాడు.

'ఆయనకు బోరు కొట్టినట్టుంది!' నవ్వింది మీనాక్షి.

'[illegible]' కాసేపాగి అంది మీనాక్షి.

ఇద్దరూ కూల్ డ్రింక్ షాపు బయటికొచ్చారు. డ్రింక్ షాపులో [illegible] పిల్లని చూసి [illegible] అనుకున్నారు.

బయట జనం [illegible]నట్టు తిరుగుతున్నారు.

'ఇవాళ ఎగ్జిబిషన్‌కి రావడం ఎంత మంచిదైంది. ఎందుకు గానూ ఎగ్జిబిషన్‌కి వెళ్ళడం... మన ఏం వుంటుందక్కడ అని వూరుకున్నాను. మావారు వెళ్దాం వెళ్దాం అంటుంటే. వైజాగ్ నుంచి ఎప్పుడొచ్చావ్? ఇక్కడెక్కడికి వచ్చావ్? ఈవూళ్లో ఎవరున్నారు నీకు...[illegible] కొన్ని బలహీనంగా కనిపిస్తున్నావ్? కదూ...ఏమిటో అన్నీ నేనే మాట్లాడుతున్నాను ... నువ్వొక్క ముక్కకూడా మాట్లాడటం లేదు

'ఏం మాట్లాడను' మురళి మాట్లాడాడు.

'అవును నువ్వెప్పుడూ మాట్లాడలేవు' నవ్వింది 'ఇవాళ నాకెంత సంతోషంగా



ఫ్రెండ్ తెల్సా' అంది.

మురళి మాట్లాడలేదు.

'ఎందుకని అడగవేం?' మీనాక్షి అంది.

'ఎందుకు?'

'నువ్వు కనపడ్డందుకు. నిన్ను ఈ జీవితంలో చూడగలనో లేదో అనుకునే దాన్ని. ఆ రోజు నువ్వు నాతో చెప్పకుండా మీ వూరెందుకు వెళ్లిపోయావ్?...పలక వేం?'... ఆరోజు నీమీద చాలా కోపం వచ్చింది మురళీ...నీమీద మమత పెంచుకున్నాను. ఆశపడ్డాను. దయచేసి నీ దాన్నిగా చేసుకో మురళీ అని అడిగాను.

'నీ కిష్టం లేదని వెంటనే చెప్తే రెండ్రోజులు బాధపడి వూరుకునే దాన్ని... మీనాక్షి, నువ్వు గొప్పింటి బిడ్డవు... మీ అంతస్తు వేరు...నా అంతస్తు వేరు... నన్ను క్షమించు...అని చీటీముక్క రాసేసి వెళ్లిపోతావా?'

మురళి పెదాలు వణికాయి. ఆమె వంక చూసాడు. అతని కళ్లలో తిరుగుతున్న నీళ్లని లైట్ల వెలుగులో గమనించింది మీనాక్షి.

నువ్వు ఈ లోకంలో బతకలేవు మురళీ...ఒట్టి అమాయకుడివి...పిరికివి... చాలా మంచివాడివి ... అందుకే నువ్వు ముందుకెళ్లలేవు... నువ్వు బియ్యే చదివి గుమాస్తా చేస్తున్నావు ... మా వారూ బియ్యే, కాని ఆయన గుమాస్తా కాదు...

ఎగ్జిబిషన్

ఓ పెద్ద కంపెనీకి మేనేజింగ్ డైరెక్టరు...

'ఏమిటో ఇందాకట్నుంచి నేనే వాగుతున్నాను. నువ్వుమాత్రం నోరు మెదపడంలేదు. అందుకే నువ్వు బాగుపడలేవు.'

'మీ వారేరి?...' మురళి అటూ ఇటూ చూస్తూ అన్నాడు.

'వెరిగుడ్...ఇప్పుడైనా ఓ ప్రశ్న వేయగలిగావు...

'అలా వెళ్లిపోయారేం ... ఆయన ఏమన్నా అనుకుంటారేమో.'

'అదిగో! ... అదే వద్దనేది...ఎందుకలా భయపడతావు... ఇప్పుడు మనం చేస్తున్న కానిపని ఏమిటి? మనసులోనే ప్రేమ దాచుకొని కుళ్లిపోవడం నాకు ఇష్టంలేదు. ఆయన ఏమైనా అనుకోని... నీతో మాట్లాడలేకుండా వుండలేను... కనపడినప్పుడు.'

'అందరూ మనల్నే చూస్తున్నారు!' నిస్సగా అన్నాడు.

'ఏమిటనుకునేది? ఇప్పుడేమయింది వాళ్లు చూస్తే. మొగుడూ పెళ్లాం అనుకుంటారు...లేపోతే అన్నాచెల్లెళ్లు అనుకుంటారు ...లక్షమంది లక్షరకాలుగా అనుకుంటారు ... 'మీరిద్దరూ ఎవరూ?' అని మనల్నెవ్వరూ అడగరు గదా?

'అయినా మీవారిని వదిలి మనం ఇలా మాట్లాడుకోడం నాకు బాగా లేదు.'

'మీరెళ్లండి...మేం ఇద్దరం సీక్రెట్సు మాట్లాడుకోవాలి అని నేనన్నానా?... ఆయనక్కడే ఆయనే వెళ్లారు... దానికి నేనేం చేయను?'

'నీతో మాట్లాడ్డం కష్టం మీనాక్షి!'

తృప్తిగా కళ్లుమూసింది మీనాక్షి. 'ఎంతసేపటికీ పిరికివాడివే మురళీ. ఆ రోజుల్లో అలాగే పిరికివాడివి... నామీద నీకు ప్రేముందని తెలుసు. కాని చెప్పవా సంగతి. నువ్వు నిండు కుండవు. కొంతమంది మనుష్యులంతేలే' తనకి ఎదుటి మనిషిమీద చచ్చేంత ప్రేమున్నా చెప్పుకోరుగాని, ఎదుటి మనిషి తనంతట పడి చావాలని మాత్రం అనుకుంటారు.'

మురళి వింటూ వుండిపోయాడు.

'ఇంకా ఇక్కడ ఎన్నిరోజులుంటావ్?' అడిగింది.

'రేపు వెళ్లిపోతాను'

'అదేం? ఎక్కువ రోజులు సెలవు పెట్టలేదా లేక శెలవులేదా?'

'సెలవుంది...కానీ...'

'నీకు బిడియం భయం...ఇహా సెలవు ఎలా ఇస్తారు? నామాట విని వో నాల్రోజులు ఎక్స్‌టెండ్ చేయ్.'

'కుదరదు మీనాక్షీ!'

'భలేవాడివి... మా ఇంటికి రాకుండా, భోంచేయకుండా వెళతావా ఏం?'

కనకారావు అప్పుడే వచ్చాడు.

'ఎక్కడికెళ్లారు చాలా సేపయింది?' అడిగింది.


కనకారావు మాట్లాడ లేదు. ఐదు నిముషాలు గడిచాయి. ఎవరూ మాట్లాడుకో లేదు — మీనాక్షి మురళిని రెండు మూడు ప్రశ్నలు వేయడం తప్ప.

'మీరిద్దరూ మాట్లాడు కోరేం?' నవ్వింది ... కనకారావు అతనితో మాట్లాడనందుకు ఆశ్చర్యపోయింది.

అలా నుంచుండి పోయాడు మరి కాసేపు.

'ఇక నే వస్తాను ... వస్తానండి...' మురళి కదిలాడు.

'ఇదిగో మురళీ, రేపు తప్పకుండా



భోజనానికి రా...పిలవండి ... అతనికి మన అడ్రసివ్వండి...'

'రేపు నే నుండను'

'చెబితే వినవేం ... రేపు వెళ్ళకపోతే కొంపలేం మునగవులే...'

'లేదు. కుదరదు...' గొణిగాడు.

'సరే. ఏంచేస్తాం ...' కనకారావు వంక చూసింది.

మురళి వెళ్ళిపోయాడు.

'ఎక్కడికెళ్ళారింతసేపూ?' మీనాక్షి అడిగింది.

'ఎక్కడి కెళ్ళలేదు' ఎటో చూస్తూ అన్నాడు.

'ఎందుకలా మధ్యలో వెళ్ళిపోవడం ? కాసేపు మాట్లాడతారనుకున్నాను ...'

'మీ ఇద్దరిమధ్యా నే నెందుకులే అనుకొని వెళ్ళిపోయాను.'

'అంటే?'

'నీ క్లాసుమేటు కదా, కాసేపు...'

'మేమంత సీక్రెట్ పనులు చేసే వాళ్ళంకాదులెండి...బోళా మనుషులం...'

ఇద్దరూ అక్కడ్నించి కదిలారు.

'అయితే నన్ను చూడలేదన్న మాట' కనకారావు అన్నాడు.

అతనిమాట అర్థంకాలేదు మీనాక్షికి.

'అంటే ?'

'నీ కెదురుగా కాస్త దూరంలో నుంచుని మీ ఇద్దర్ని చూస్తూనే వున్నాను...'

'పరాయి వాళ్ళలా అంతదూరంలో నుంచుని చూడడం ఎందుకు ?'

'మొదట నువ్వతన్ని ప్రేమించేవా?...' మనసులో వున్నది అడిగాడు.

'ఏం అలా అడిగారు ?'

'ఏం లేదు...అతన్ని చూడగానే ఏదో నిధి దొరికినట్టు సంతోషపడితేనూ ...'

'అవును ప్రేమించేను'

'మరింకేం ?'

'వూం...ఏమయిందిప్పుడు?'

'నేను ఎదురుగుండా వుండి అన్నీ చూసేను ... అతనితో ఒకటే నవ్వుతో మాట్లాడ్డం...'

'అదేమన్నా తప్పా ?'

'తప్పని ఎలా అనుకుంటావులే...'

'నా కలా మాట్లాడితే బాగోదు ... ప్లెయిన్‌గా మాట్లాడండి'

'అవును. ఇంతకాలం నువ్వు చాలా ప్లెయిన్‌గా వున్నట్టు. అత నెందుకు అలా దొంగలా భయపడతాడు ?'

'అది దొంగతనం కాదు...అది మంచి తనం'

'అబ్బో! మంచి !! ... అతన్ని వెనకేసుకు రావడం నాకు బాగోలేదు,' చిరాగ్గా అన్నాడు.

'అతన్ని మంచివాణ్ని అవమానిస్తే నాకు బాగోదు'

'బాగోదు ... బాగోదు ... ఎందుకలా వాణ్ణి వెనకేసుకొస్తావ్? కాలేజీలో చదివేప్పుడు వాణ్ణి అమితంగా ప్రేమించి వుంటావు ... కాపోతే వాణ్ణి చూస్తే నీ కెందుకంత సంతోషం...వాడి కెందు కంతభయం...వాడితో కులికిపోతుంటావు...'

'ఛీ ఛీ. మీరేం మాట్లాడుతున్నారో మీకు తెలియడం లేదులా వుంది. మీమనసు ఇప్పుడు బాగా అర్థమయింది...'

'చెప్తున్నాను వినండి...అతన్ని నేను ప్రేమించేను. పెళ్లి చేసుకోమని అడిగేను. కాని అతను మా అంతస్తు చూసి భయపడ్డాడు. నేను తగాననే అను కున్నాడు...అలా విడిపోయాం... అనుకో కుండా అతను ఆవాళ ఇక్కడ కలిశాడు. అతన్ని చూసినా చూడనట్టు నేను నటించలేను. నా ప్రేమను చంపుకోలేను.

ఎగ్జిబిషన్

అందుకే మాట్లాడాను...ఒకటి గుర్తుంచుకోండి... నేను కాని పని ఏం చేయడం లేదు...'

కనకారావు ఆవేశం తగ్గింది.

ఇద్దరూ మాట్లాడుకోడం మానే శారు. యాంత్రికంగా నడుస్తున్నారు. హఠాత్తుగా కనకారావు ఓచోట ఆగి పోయాడు. అతనితో పాటు మీనాక్షి ఆగి పోయింది.

సెకన్లు గడిచాయి. కనకారావు మీనాక్షివంక చూసాడు. మీనాక్షి కనకా రావు వంక చూసింది.

కనకారావు కంఠంలోంచి సంతోషంగా మాటలు వచ్చాయి 'హలో రాధా!' అని.

జనంలో రాధ ఆశ్చర్యంగా కనకారావు వంక చూసింది. ఆమె ప్రక్క మరో ఇద్ద రాడవారూ, ఇద్దరు పిల్లలూ వున్నారు.

మీనాక్షి కనకారావు ప్రక్కనే నుంచుంది. కనకారావు మీనాక్షిని పరి చయం చేశాడు. 'ఈమె నా శ్రీమతి మీనాక్షి...ఈమె రాధ...నాక్లాసుమేటు...'

'వూం రాధ?' కొంటెగా మనసులో అనుకుంది మీనాక్షి.

'నమస్కారమండి?' అంది రాధ.

'నమస్కారం' అంది మీనాక్షి.

కనకారావు మీనాక్షివంక ఇబ్బందిగా చూసేడు. మీనాక్షి గమనించింది. 'నా కాళ్లు నొప్పెడుతున్నాయి. మీరేవీ అను కోనంటే ఆ స్టాలుదగ్గర కూర్చుం టాను' నవ్వింది మీనాక్షి. వెంటనే అక్కడ్నించి కదిలింది.

నిముషాలు గడుస్తున్నాయి. కనకా రావు రాధ మాట్లాడుకుంటున్నారు.

కాసేపు రాధతో వచ్చిన ఆడవాళ్లతో మీనాక్షి కబుర్లు చెప్పింది.

'అంతేనండి? ... మమతను దాచు కోడం కష్టం...ఎవరో చూస్తారని,... ఏదో అనుకుంటారని మమతని దిగ మింగలేం...అది విషంతో సమానం' కనకా రావుతో అలా అందామనుకుంది మీనాక్షి.

కాసేపటికి కనకారావు మీనాక్షిదగ్గిరి కొచ్చేడు.

'సారీ!' అన్నారు.

'ఫర్వాలేదు లెండి!' అంది.

'వస్తానండి!' రాధ అంది.

'మీరీ వూళ్లోనే వుంటున్నారా?' అడిగింది మీనాక్షి.

'లేదండి, మా బాబాయి గారింటికి వచ్చాం.'

'మీతో మాట్లాడలేదని ఏమీ అనుకో కండి...సాయంత్రం ఆరింటినుంచి ఒకటే తిరుగుతున్నాం. కాళ్లు నొప్పెట్టి మిమ్మల్ని వదిలి ఇక్కడ కూర్చున్నాను ... మీరు దయచేసి మా యింటికి రేపు భోజనానికి రావాలి...అప్పుడు చాలాసేపు మాట్లాడుకోవచ్చు...వస్తారు కదూ?... ఏం...వస్తానని చెప్పండి...'

రాధ కళ్లు కృతజ్ఞతా పూర్వకంగా మెరిశాయి. అలాగే 'వస్తానండి' అంది. కనకారావు మీనాక్షి చేతిని ప్రేమగా నొక్కాడు. ●



జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి సాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. ఆమెని కోడలిగా చేసుకోవాలని రాజ్యలక్ష్మమ్మ కోరిక. గ్రహించిన మాధవి తన సమ్మతి తెలియపరుస్తూ అన్నగారికి రాసింది. సారధి వెంటనే బయలుదేరి అక్కడికి వచ్చాడు. సారధికి అరుణతో పెళ్ళవుతుంది. అరుణ స్వభావం మంచిది కాకపోవడం వల్ల భార్యాభర్తలిద్దరి మధ్యా సయోధ్య వుండేదికాదు. రాజ్యలక్ష్మమ్మగారి ఆరోగ్యం కోరుకుంటున్న సమయంలో మాధవి పడకవేసింది. స్వస్థత చేకూరిన తర్వాత తిరిగి అన్న యింటికి వచ్చేస్తుంది.

6

ఆ తర్వాత పది రోజులవరకూ ఏ తుఫానూ చెలరేగలేదు. మధ్య మధ్య కామాక్షమ్మగారు మాత్రం వ్యంగ్యోక్తుల్ని విసురుతూనే వుంది. మాధవిని రెచ్చగొడుతూనే వుంది. అయినా మాధవి మాత్రం ఎప్పటిలా వదినతో, కామాక్షమ్మగారితో ఆప్యాయంగా మాట్లాడుతూనే వుంది. ఆత్మీయంగా పిలుస్తూనే వుంది. సారధి విచారానికి మాత్రం అంతులేకుండా వుంది.

'ఈ అన్నయ్య మూలాన నువ్వులాంటి నీ మనస్సు నలిగిపోతోంది! మరీ యింత క్రూరమైన మనుషులుంటారని నేనే నాడూ అనుకోలేదమ్మా! అరుణతో కలసి వుండడం అసాధ్యమనిపిస్తోంది. అర్థం చేసుకోదు. చేసుకోనియ్యదు. ఎదుటివారిని మళ్ళీ బ్రతకగూడదు అనుకున్నట్లు శపించుతుంది. మనస్సుని వికలం చేస్తుంది' రెండు చేతులతో తల వుంచుకుని బాధపడ సాగాడతడు.

మాధవి కొంతసేపు నిశ్శబ్దంగా వుండిపోయింది. చివరకు అన్నది బరువుగా నిట్టూర్పుతూ—

'వివాహ బంధం త్రెంచుకోలేనిది. జీవితాంతం వుండవలసిందే! అపార్థాల మూలాన ఆ పవిత్ర బంధాన్ని మలినం చేసుకోగూడదన్నాయ్.'

అతడేమీ మాట్లాడలేక పోయాడు. ఆతని హృదయాన అశాంతి తుఫానులా విజృంభించుతోంది. మాధవి భవిష్యత్తు అంధకారమయమైనట్లు కన్పించుతోంది. ఆలోచనలతో ఊగిపోతోందతని మనస్సు. చెల్లెలి వివాహంకోసమై ప్రయత్నించుదామనుకున్నాడు. కాని ఆ రోజునే అరుణ కలహ మేఘాల్ని సృజించి తుఫానుతో అంతమొందించిందా ఆలోచననే.

తోటల్లోనుంచి ఆదాయం ఏమీ లేకుండా పోయిందా సంవత్సరం. వర్షాలు అధికమై తోటలు రెండూ నాశనమయ్యాయి. తిరిగి గులాబీల్ని నాటడానికి కావలసిన పెట్టుబడి లేదతనివద్ద. అంతక్రితం చేసిన అప్పు రెండువేలు అలాగే మిగిలిపోయింది. అది వడ్డీతో పెరిగి కూర్చుంది. మళ్ళీ రుణం యిచ్చేవాళ్ళు కూడా కనిపించలేదతనికి.

వాటికితోడు కామాక్షమ్మగారు వచ్చి నెలరోజులు దాటిపోయినా వెళ్ళే సూచనలేమీ కన్పించలేదు. మాధవికి నీరసంగా వుంటున్నదని గ్రహించాడు. కానీ ఏమీ చేయలేని అసమర్థుడైపోయాడు. అందుకెంతగానో కుమిలిపోతున్నాడు. అతని ఆరోగ్యమూ దిగజారి పోతోంది. ఇంట్లో పదిరోజులకి సరిపడే బియ్యం వున్నాయి తరువాత ఏం చేయాలో తోచకుండా పోయింది. అదేమీ గమనించని అరుణ ఆతని మనస్సును మరింత నొప్పించింది

ఆ రాత్రే అన్నది మాధవి అన్నతో ఏకాంతంగా వున్నపుడు—

'నాదగ్గర ఓ వందరూపాయలున్నాయి! పట్నం తెప్పించు! వదినకు చీరలు కావాలట! ఇవిగో! మరో యాభై!' అంటూ నూటయాభై రూపాయలు అన్న చేతిలో వుంచింది.

అంత డబ్బు చెల్లెలి కెక్కడినుంచి వచ్చిందో అతడికి అర్థంగాలేదంత ఆలోచించినా. తీసుకోవడం ఏమాత్రమూ యిష్టం లేకున్నా అవసరం ఆయిష్టాన్ని అణిచివేసింది. కానీ హో సమస్య బయల్దేరింది.

'అన్నయ్య పరువు నిలబెట్టావమ్మా! కానీ.........'

'నాకు తెలుసునన్నయ్యా! నీ సందేహం! ఇంత డబ్బు నాకెక్కడిదని అనుకుంటున్నావు! ఒకరిదగ్గర చేయిజాచడం నాగానీ చెల్లాయికెన్నడూ నచ్చదు. అమ్మ నాకిచ్చిన గొలుసు అమ్మేశాను—అది చేయగూడని పనే! అమ్మ ఆత్మ అందుకు బాధపడుతుంది. కానీ కన్నబిడ్డల పరువూ ప్రతిష్ఠలు నిలబడే పరిస్థితి గనుక తప్పక క్షమిస్తుంది నన్ను. నువ్వూ క్షమించవలసిందే నా దుస్సాహసాన్ని. నిన్ను అడిగి చేయలేకపోయాను. అందుకే విచారించుతున్నాన' అన్నది మాధవి.

అతని కన్నులలో గిర్రున నీరు తిరిగింది. వెంటనే మాట్లాడలేక పోయాడు. గొంతు గద్గదమైంది.

'ఎవరిని ఎవరు క్షమించాలో ఆ భగవానునికే తెలియాలి! ఛా! ఛీ!..... ఆఖరికి చెల్లెలినుంచి కూడా దోచుకుంటున్నాడీ అన్నయ్య!' బాధతో మెలిదిరిగిపోయిందతని స్వరం.

ఉదయాన్నే వడ్లూ, చీరలూ రానే వచ్చాయి. కాని అవి ఎవరి భిక్షో అర్థం కాలేదు అరుణకు. అదృశ్యంగా ఓ అమృత హృదయం తన సంసారాన్ని ఆదుకుంటుందని ఆమె ఎరుగదు. అంత నిశ్శబ్దంగా సహాయాన్ని అందించిన ఆ అనురాగమయి వాళ్ల హేళనము **భరించుతూనే వుంది. అయినా అమృతాన్నే వర్షించుతోందా హృదయం.**

ఆ రోజునే రాజశేఖరం జాబు వ్రాశాడు. మాధవిపేరిటే రాజ్యలక్ష్మమ్మ గారు కూడా ఓ వుత్తరం వ్రాసింది. ఆమె వ్రాసిన వాక్యాలు మాధవి నెంతగానో బాధించాయి.

'శేఖరం మళ్లీ వ్యసనాలకు మరింతగా లొంగిపోయాడమ్మా! నీవు వున్నన్నాళ్లూ కొంచెం మార్పు వచ్చింది. కాని అది నా భ్రమేనేమో! మరీ విపరీతంగా తాగుతున్నాడీ మధ్య.

భగవానుడు ఎందుకింత నిర్దాక్షిణ్యంగా ఈ ముసలి అత్తయ్యను శిక్షించు**తున్నాడో అర్థంగాకుండా వుంది మాధవీ! ఒక్క బిడ్డడు. కాని అతనంతా వ్యర్థమై పోయింది.**

ఓసారి రాజాకు జాబు వ్రాయి తల్లీ! నీ మాట వింటాడు. కాస్త మనస్సున హత్తుకునేలా, వాడి మనస్తత్వానికి నచ్చేలా వ్రాయి. అదే నాకిక నీనుంచి అందే సహాయమూ, సానుభూతి.'

ఆ వాక్యాలు చదవగానే మాధవి భారంగా నిట్టూర్చింది. రాజశేఖరం మాత్రం తనను గురించి అక్షరమైనా వ్రాసుకోలేదు. అంతా మాధవిని గురించే వ్రాశాడు. తాను పదిరోజుల్లో 'నీలగిరి'కి వెళ్తున్నానని వ్రాశాడు చివరిలో. ఎందుకో వ్రాయలేదు. ఎప్పుడు తిరిగి వచ్చేదీ తెలుపలేదు.



మాధవిని వెంటనే జవాబు వ్రాయమని వ్రాశాడు. ఏం వ్రాయాలో తోచకుండా పోయిందామెకు కొంత సేపటి వరకు. చివరికి క్షేమ సమాచారాల్ని ముగించి రెండువాక్యాలు వ్రాసింది.

జాబు అందగానే ఆ రెండు వాక్యాల్ని చదివిన ఎంతో సేపటికి రాజశేఖరం ఆశ్చర్యంలో నుంచి ఆలోచనల నుంచి తేరుకున్నాడు. ఆ పంక్తులే బొంగరాలై తిరుగుతున్నాయి అతని మనస్సున—

'చనిపోయిన రాధ అక్కయ్య కోసం వ్యథతో విరాగివైనా కన్పించదు. బ్రతికివున్న అత్తయ్యకోసం. పురిత్రాడు నల్లుతున్నావు వైరాగ్యంతో !!

'నిజమే! మాధవీ! నీ వన్నది! ఎదుటవున్న వాళ్లను ఆనందింప జేయలేక పోతున్నాను. నన్ను నేను గుర్తించలేక పోతున్నాను. ఏం చేయను ?! ఎలా ఈ శాపాన్ని భరించను ?! తోడుగా ఎవరిని ఆహ్వానించను ?! రాధకు తప్ప మరొకరికి స్థానంలేని ఆ గుండెల్లో గునపాల్ని ఎలా గుచ్చను ?!

'అమ్మకోరిక తెలుసు ! నిన్ను మనస్సున నిల్పుకో మంటున్నది! కాదనలేను, ఔననలేను. ఇంత విచిత్రమైన నా ఈ మనస్తత్వాన్ని చూసి ఎందరు ఎంతగా పరిహసించు తున్నారో! నిన్ను ప్రేమించాను. కానీ...కానీ...రాధలా గాదు.

నిన్ను తలచుకుని మధుర లోకాల్లో

తేలిపోలేను. ఆ నీ సుందర నయనాల కాంతిలో ప్రేమమూర్తిలా కరిగి కాపురముండలేను. నిన్ను ఆనందలోకాల్లో విహరింప జేయలేను. రంగు రంగుల బంగారు కలలతో మన జీవితాలు పరిమళాల్ని వెదజల్లలేవు. ఎందుకో నీకేతెలుసు.' అతనిలో వూహలు మాలలై వూగుతున్నాయి. మాధవికి వ్రాసిన జాబులోకూడా అదే భావాన్ని తెలియజేశాడు.

* * *

'రాధను మరువలేను. మాధవిని ప్రేమించకుండా వుండలేను. కానీ నా జీవితంలోకి నిన్నాహ్వానించలేను. నవ్వుకుంటున్నావా ?! మాధవీ! 'అంతచదువుకున్న బావలో ఈ మూఢనమ్మక మేమిటా అని' కొందరికి కొన్ని నమ్మకాలపైన ఎంత విజ్ఞానంవున్నా సడలించలేని విశ్వాసం వుంటుంది. ఏం చేయను మరి నేను మాత్రం ?! 'ఆ వాక్యాలు చదివిన మాధవి ఆలోచనాస్రవంతికి అడ్డుకట్ట లేకుండా పోయింది.

విచిత్రమైన ఆ యువకుని మనస్తత్వాన్ని తలచుకున్న కొలదీ ఆశ్చర్యం వూడలు వేస్తోందామెలో. అదే ఆ యువకునిపై అనురాగ సుధను వర్షించుతోంది. అతడు ఆమెకు తెలియకుండానే మనస్సున వూగే మల్లెల వూయలలో నిలిచి చిలిపిగా నవ్వుతున్నాడు. ఏదో సానుభూతి కోసం; రాధ ఆత్మ శాంతి కోసమై రాజశేఖరాన్ని వివాహ మాడదామనుకున్న దామె. కానీ అప్పటికి అతనిపైన మమత అల్లుకోలేదామె హృదయాన.

తరువాత ఆమె జవాబు వ్రాసేటప్పటికి అతడు నీలగిరి వెళ్లిపోయాడని తెలిసింది. 'అంత పెద్ద భవనంలో రాజ్యలక్ష్మమ్మగా రొక్కతే ఎలా వుంటుందో!' అనుకుంది మాధవి. ఆ వయస్సున ఒంటరిగా వుండడం ఎంతగా విచారాన్ని రగిలించుతుందో చెప్పలే రెవరూ. జాబు వ్రాద్దామనుకున్నా మాధవికి తీరిక లేకుండా పోయింది. మనశ్శాంతికూడ కరువైంది దానికి తోడు.

కామాక్షమ్మ గారు తిష్ఠ వేసుకుని కూర్చుంది స్థిరంగా. తోటలమీద పైసా కూడా ఆదాయం రావటం లేదు. సారధి ఆరోగ్యం మరింత దెబ్బతిందా పరిస్థితులకి తట్టుకోలేక. మందులు వాడుదామన్నా మాధవిదగ్గర కాని కూడా లేకుండా పోయింది. రోజు గడవడమే కష్టంగా వుంది. మాధవి గొయసుఅమ్మగా వచ్చిన డబ్బుతోనే అంతవరకూ గడిపారు.

సారధికి బెంగ పట్టుకుంది. మాధవిని చూసినపుడు మరింత విచారం పెరిగిపోతోంది. మనస్సు విప్పి చెప్పుకో డానికైనా ఒక్కటా సంసారంలోనా ఒక్క ఆలోచనకూడా లేదు. పైటకితోడు కామాక్షమ్మగారి మూతి విరుపులూ నొసటి వెక్కిరింపులూ అధికమయ్యాయి. అరుణ గొంతెమ్మ కోరికలకు అంతులేకుండా వుంది.


ఆ రోజున అన్నను పిలిచి అన్నదామె—

'మద్రాసు వుత్తరంవ్రాశా నన్నాయ్! అత్తయ్యకు, డబ్బు పంపించమని అప్పుగా'

'మా దగ్గర ఏం మిగిలిందని అత్తయ్య అప్పు యిస్తుందమ్మా!' దిగులు గూడు కట్టుకుందతని కంఠం నిండుగా.

'నీలోని మంచితనం చూసి'

'మంచితనానికీ—డబ్బుకూ సంబంధం లేదు. మంచితనాన్ని కుదువబెట్టి డబ్బును అందుకునే కాలం గాదిది. మాట మీద నమ్మకాన్నివుంచి మనిషి గౌరవాన్ని కాపాడే రోజులుగావు' అన్నాడతడు.



చూడండి, మీకే తెలుస్తుంది...

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్ !



ఫలితమును చూడండి. బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్లు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

దానికయ్యే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బకెట్‌కి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.



® టినోపాల్ జె.ఆర్. గైగి ఎస్.ఎ. బాల్
స్విట్జర్లెండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

సుహృద్ గైగి లిమిటెడ్, పి.ఒ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.

Shilpi

'లేదన్నాయ్! ఇంకా కొంతమందిలో మానవత్వం మిగిలే వుంది. అందుకే మన లాంటివాళ్ళు మనగలుగుతున్నారు.' ఆత్మవిశ్వాసాన్ని అండగా వుంచుకుని సారథి సాహసం వహించాడు. నాలుగో రోజునే మనియార్డరు వచ్చింది. నాలుగు వందల రూపాయలు వచ్చాయి మద్రాసు నుంచి. సారథి విస్తుపోయాడు రాజ్య లక్ష్మమ్మగారు డబ్బు పంపించినందుకు. మాధవిమాటలే గుర్తుకు వచ్చాయి.

ఆ డబ్బుతో తోటల్ని బాగుచేయించ సాగాడు.

.. చెట్లు గాఢంగా అలుముకున్నాయి. సారథి పనిమీద పట్నం వెళ్ళాడు. ఆరోజుకి తిరిగి రాలేదేమో అనుకుంది మాధవి. అంతలోనే మేఘాలు పరుచుకున్నాయి ఆకసాన దట్టంగా మెరుపు తళతళలో మిలమిలా మెరుస్తోంది ప్రకృతి కాంత. సన్నని తుంపర ఆరంభమైంది. అయినా మందారాన్ని చూస్తూ అలాగే నిలబడిపోయింది మాధవి. మల్లె పందిరి గాలికి వూగిపోతోంది. మల్లె తీగెల్ని పట్టుకుని కదుపుతూండగా వాకిట్లో బండి ఆగిన చప్పుడైంది.

సారథి వచ్చాడనుకుని ఈవలికి వచ్చిందామె. తళుక్కున మెరిసి మాయమైందో మెరుపుతీగ. ఆ తళతళలో

మనుషులూ...

కనులు నులుముకుని చూడగా ఒకామె బండి దిగింది.

'ఎవరూ? !!'

సన్నని జల్లులో అడుగులో అడుగు వేసుకుంటూ వస్తోంది. వెనుక మరో వ్యక్తి బండిదిగి ఆమె ననుసరించాడు. మాధవి నుదుటిపై బడిన నీటి బిందువుల్ని తుడుచుకుంటూ ముందుకు నడిచింది కుతూహలం తొందరపడి సందడి చేస్తూండగా.

'సారథిగారి యిల్లు యిదేనాండి!' అన్నదామె.

'ఔనే! రండి! లోపలికి!' అన్నది మాధవి ఎవరైనదీ అర్థంగాక పోయినా.

'ఎవరదీ! మాధవి! నువ్వేనా! ఛత్! ఎదురుగా వుండే నాటక మాడుతున్నావన్న మాట!' అంటూ వసారాలోకి వచ్చిందా యువతి.

'ఏదూ! అనూరాధా! నువ్వా!! ఆరే! ఇదేమిటి!! ఇంత ప్రొద్దుపోయాక వచ్చావు? సరే! ముందు లోపలికి రండి! అన్నయ్యేనా! వచ్చింది!' స్నేహం వెల్లివిరిసిందామె స్వరం నిండుగా.

'అన్నయ్యగారు బావ!'

'అంటే!...శ్రీకాంత్‌గారేగదూ!?' జ్ఞప్తికి తెచ్చుకుని అడిగింది.

'అయితే ఫర్వాలేదన్నమాట! గుర్తున్నాను మీకింకా.' అన్నాడు శ్రీకాంత్ రుమాలుతో ముఖం తుడుచుకుంటూ —

వర్షం జల్లుగా పడుతోంది. బండి వాడు వెళ్ళిపోయాడు. అనూరాధ పసి వోసిన పిల్లలా మాట్లాడుతోంది.

'అబ్బ! ఎంత మారం! మీ వారు! బావేమో ఏమైనా సరే చూడాలని పట్టుబట్టాడు. తోటలవీ బావుంటాయటగా! మాధవి! మీ సుబాబుల తోట ఎలా వుంది?! నిన్ను చూడాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. బావ పుణ్యమా అంటూ రాగలిగాను. ముందు ఈ ఆత్మారాముణ్ణి గోల మాను తల్లీ! ప్రొద్దున్నెప్పుడో తిన్నాం!' అంటూ మాధవి వెనకే నడిచింది.

అప్పటి కప్పుడే అనూరాధ ఎంతగా వారిస్తున్నా వంకాయ వేపుడుగా, ఆమ్లెట్టూ వేసి వడ్డించింది.

అంతవరకూ అరుణా, కామాక్షమ్మలు ఈవలికైనా వచ్చిన పాపాన పోలేదు.

అందరికీ పక్కలు పరిచి పడుకుంటూండగా వచ్చింది అరుణ —

'మీ అన్నగారుగాదూ! వచ్చింది!' అన్నది తెలియనట్లు.

'కాదు వదినా! అనూరాధ అని నా క్లాస్‌మేట్ సుంటూరులో. వాళ్ళబావగారు కూడా వచ్చారు మనవూరు చూడ్డానికి'

'బావుంది! నీకు చేతినిండుగా పని దొరికిందిలే!' అంటూ వచ్చిన వాళ్ళను పలుకరించకుండానే లోనికి దారితీసింది. ఆమెకోసమై లేవబోతూన్న అనూరాధను వారించింది మాధవి.


'అంత ప్రయాస అనవసరం అనూ! మావదినకు ఈ మాధవి [illegible]. ఎలా వున్నా పట్టించుకోము.' అన్నది నెమ్మదిగా.

అంతలో శ్రీకాంత్ 'కాసిని మంచి నీళ్ళిస్తారా!' అంటూ వచ్చాడు తన గదిలోనుంచి.

'మరిచి పోయాను కూడా పెడతా నుండండి!' అని మాధవి లేచి వెళ్ళింది.

'ఇంత మధుర స్నేహము వున్నదని ఎపుడూ చెప్పనే లేదేమిటి?! అనూ రాధా!' అన్నాడతడు.

'అపురూపమైన వాటిని అంత



రంగాన దాచుకోవాలి!' అన్నదామె మృదు మధుర స్వరంతో.

అంతలో మాధవి రాకతో ఆ యిరువురి సంభాషణా ఆగిపోయింది. తరువాత ఆ స్నేహపూర్ణ హృదయాలు జరిగిపోయిన విషయాల నెన్నింటినో తలచుకున్నాయి. ఆ రాత్రంతా మాట్లాడుకుంటూనే వున్నారు.

మాధవి యింటరు చదువుతూండగా పరిచయమైంది అనురాధ. సెలయేరులా గలగలా మాట్లాడుతుంది. అనుక్షణమూ అధరాలపై నవ్వుల్ని చిందించుతూ ఎదుటివారిని నవ్వించుతూ వుంటుంది. మాటలప్రోవు. మధుర స్నేహమయి. క్షణమైనా ఆ పెదవులు కదలకుండా వుండలేవు.

పువ్వులా నవ్వుతుంది నిర్మలంగా. నవ్వుల్ని నింపుకొని నలుగురినీ ఆకర్షించుతుంది. ఎన్నో కబుర్లు చెబుతుంది. ఎంతో పరిహాసంగా మాట్లాడుతుంది. ఆ పరిహాసమే అనూరాధకూ, మాధవికీ స్నేహాన్ని అల్లింది.

అప్పటి మాధవికింకా కొత్తగానే వుంది కాలేజి వాతావరణం. ఎవ్వరూ పరిచయం కాలేదు. ఆ రోజున కాలేజికి వచ్చి క్లాసురూమ్ ముందు నిలబడి వుండగా అప్పుడే వచ్చింది అనూరాధ. ఆమె లోనికి వెళ్తుందని ఈవలికి జరిగింది మాధవి.

'అదేమి టండోయ్! దూరంగా పారిపోతున్నారు? ఆ గుమ్మంలో నేను పట్టననుకున్నారా ఏమిటి?!' అన్నది నవ్వుతూ.

ఆ పరిహాసోక్తికామె పెదవులపై మందహాసం మెరుపులా మెరిసింది. ఏ మాత్రమూ కొత్తదనం లేని ఆ గొంతును ధ్వనించిన ఆత్మీయత ఆమెకెంతో నచ్చింది. ప్రాణం లేచి వచ్చింది. అంత తీయగా నవ్వుతూ పలుకరించేసరికి లోన చేరిన బెంగ కరిగిపోయింది పూర్తిగా. అప్పటినుంచీ ఆ యిరువురిమధ్యా స్నేహలత అల్లుకుపోయింది దృఢంగా.

మొదట హాస్టల్లో జాయినయిన మాధవి, అనూరాధ కోరికను నిరాకరించలేక వాళ్ళయింటికి వెళ్ళిపోయింది.

గుంటూరులో అనూరాధ వాళ్ళ నాన్న

మనుషులూ...

గారు లెక్చరరుగా చేస్తున్నారు. వాళ్ళ అమ్మగారుకూడా చదువుకుంది. అన్న రామకృష్ణ 'ఆనర్సు' చదువుతున్నాడు. ఆ యింట్లో గడిపిన రెండు సంవత్సరాల్లోనూ ఎవరూ మాధవి ఆ యింటి మనిషిగాదని వూహించలేదు. అనురాధ కన్న అపురూపంగా, ఆత్మీయంగా చూసుకున్నారందరూ.

మాధవి నిరాడంబరంతే అందరినీ ముగ్ధుల్ని జేసింది. శ్రీకాంత్, అనూరాధ మేనత్తకొడుకు. అమెరికా వెళ్ళేడపుడు. ఇంజనీరుగా తిరిగి వచ్చాడు. అప్పట్లో అతనికి మాధవిపైన ఎనలేని మక్కువ. చిత్రలేఖనంలో మంచి ప్రవేశం వుంది అతనికి. ఎప్పుడూ హుషారుగా వుండేవాడు. మనస్సులో వున్నమాట దాచుకోలేనంత నిర్మల హృదయుడు.

'మాధవిగారూ! మీ బొమ్మ గీయాలని వుందండీ! ఒక్కసారి కాస్త అనుమతి యిస్తారా?' అనేవాడు.

సిగ్గుతో మొగ్గలా ముడుచుకు పోయేది మాధవి. అతని అంతరంగాన ఏ దురాలోచనా లేదని గ్రహించి మంచి స్నేహితుడిలా మాట్లాడేది. అతడు వున్న రెండు నెలల్లోనూ ఎంతో సరదాగా గడిచి పోయింది. పరిహాసోక్తులతో అందరినీ కవ్వించి నవ్వించేవాడు. రామకృష్ణ మితభాషి. వీళ్ల సంభాషణల్లో అంతగా పాల్గొనేవాడు గాదు. ఎప్పుడూ పుస్తకాల్లో తలదూర్చుకుని కూర్చునే వాడు. అనూరాధ అల్లరి పట్టించేది అన్నను. శ్రీకాంత్ 'ఏమండోయ్! రామకృష్ణగారూ! ప్రపంచం తలక్రిందులౌతోంది. పుస్తకాల్ని చంకన బెట్టుకుని రండి' అంటూ హాస్యమాడేవాడు.

చక్కగా గీచేవాడు చిత్రాలను. సున్నితమైన భావాలను రమ్యాతి రమ్యంగా చిత్రించేవాడు. రెండు మూడు సార్లు బహుమతులుకూడా అందుకున్నాడు పోటీల్లో పాల్గొని. అమెరికా వెళ్ళే ముందు మాధవితో అన్నాడు—

'తిరిగి వచ్చేసరికి మీ రెక్కడ వుంటారో! ఈ శ్రీకాంతుణ్ణిమాత్రం మరువక మీ హృదయాన వో మూల తలుచుకుంటారని నమ్ముతున్నాను'

అతని కనులలో ఏదోభావం మెరుపులా మెరిసిపోయిన క్షణంలోనే. ఆశ్చర్యంతో విప్పారిన నేత్రాలతో చూస్తూండి పోయింది మాధవి. అనూరాధ నవ్వుతూ అన్నది—

'వో మూల ఏం ఖర్మ? బావగారూ! నాలుగు మూలలా నాలుగు విగ్రహాల్ని నిలబెట్టుకుంటాంలే!'

'మరీ అంత పిచ్చి ఆరాధన వద్దులెండోయ్! వో స్నేహితుడిగా గుర్తుంచుకోండి. మరిచిపోయారంటే మాత్రం వూరుకోను' అన్నాడతడు.

వెళ్ళేముందు అనూరాధకు మంచి పెన్ యిచ్చి మాధవికి సీల్ చేసిన ఓ చిన్నపెట్టె చేతిలో వుంచాడు. తెరిచి చూసిందామె—

'రాధాకృష్ణుల ప్రతిమలు! ప్రణయ సామ్రాజ్యాన పట్టపురాణి రాధ! రసమయ చక్రవర్తి కృష్ణుడు!'

మాధవి మనస్సున మందారాలు విరిశాయి ఆ అందాల ప్రతిమలను చూడగానే మధురభావాలెన్నో మదిలో వీణియపై మధురంగా మ్రోగాయి. ఆ దివ్యమంగళ విగ్రహమెంతో సుందరంగా, విశ్వమంతా తన్మయత్వంలో మునిగిపోయేట్లు నృత్యం చేస్తోంది. ఆనంద విహ్వలితతో రెప్పవేయకుండా చూస్తూండి పోయింది మాధవి ఆ విగ్రహాలనే.

తరువాత కూడా వ్రాసే ప్రతి జాబులోనూ మాధవిని గురించి పది వాక్యాలైనా వుండేవి. వోసారి వ్రాశాడు—

'మాధవి! మీరుగనుక అమెరికా వచ్చారంటే, అందాలపోటీలో ప్రథమస్థానం మీకే లభిస్తుంది.'

తరువాత యింటరుతో చదువుకు స్వస్తి జెప్పింది మాధవి. అనూరాధ వ్రాసే ప్రతి వుత్తరంలోనూ 'శ్రీకాంత్' ఆమెను అడిగినట్లుండేది. అమెరికా నుంచి వచ్చిన తరువాత రెండు వుత్తరాలు వచ్చాయి మాధవికి. కాని వాటిలో ఈ వూరికి వస్తున్నట్లు వ్రాయనే లేదు. శ్రీకాంతుని ప్రోద్బలం మీదే అనూరాధకూడా బయల్దేరిందని గ్రహించిందామె.

(ఇంకా ఉంది)

మేషం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్య క్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడు తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిథునం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో వృత్తిలో శ్రమ కలుగు తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం ఆఖరులో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కర్కాటకం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించ గలదు. వారం ఆఖరులో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. అధిక వ్యయం జరుగు తుంది.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరుతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం: వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ఆఖరులో లాభిస్తాయి.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. బంధువులకు సహాయం చేస్తారు.

కన్య: కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది దైవకార్యాలు నెరవేరుతాయి

తుల: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వృత్తిలో శ్రమ కలుగు

వారఫలం

19-12-1969 శుక్రవారం మొదలు
25-12-1969 గురువారం వరకు

తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

వృశ్చికం: ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారం ఆఖరులో మీరు ప్రయోజనం లేని శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారితో మాట పట్టింపులుతగవు.

ధనుస్సు: మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మకరం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు.

కుంభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్య క్రమాలు చురుకుగా సాగుతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది.

స్త్రీలకు:— సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహిత్యకళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— నూతన విషయాలను తెల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరుతాయి.

—మహేష్



మినపప్పు శుభ్రంగా కడిగి రోటిముందు పీటవాల్చుకొని కూర్చొని యాంత్రికంగా పప్పును రోటిలో వేసింది కామాక్షి. అదే సమయానికి ప్రక్కనే ఉన్న తన పుట్టింట్లోంచి తండ్రి, తల్లిపై మండిపడుతూ వేస్తున్న కేకలూ మధ్యమధ్యలో గ్లాసులు, గిన్నెలూ విసురుతూన్న శబ్దాలు విన్పిస్తున్నాయి. ఎప్పుడూ జరిగే సంఘటనే అయినా, మనసుని సమాధాన పరచుకోలేక, బాహ్యంగా చేతులు పప్పు రుబ్బుతున్నా చెవులుమటుకు ఆ సంఘర్షణని వినలేక వింటున్నాయి. 'ఇది పచ్చడిటే, పచ్చడా అని! ఇలాచేస్తే ఏ గాడిద కొడుకు తింటాడే...? కళ్ళు నెత్తిమీది కొచ్చి, ఎదుట ఉన్న నేనుకూడ కన్పించడం లేదే నీకు. నేనసలీ ఇంట్లో ఉండాలనుందా నీకు...ఇంటికి తగలడగానే వెధవమొహం వేసుకొని ఉప్పులేని వంటకాలు పెట్టడమూ, తిరిగి ఏమైనా అంటే ఏడుపులూను! ఛీ, ఛీ! పొడుకొంప శని మొహం!' ఇంకా ఏవేవో అంటూ ఆయుధాన్ని ప్రయోగిస్తున్నాడు. కామాక్షి ఇంక వినలేక చెవులు మూసు



బలి

శ్రీమతి ఎస్. మంజుల

కొని, వస్తున్న కన్నీళ్ళను బలవంతగా దిగమింగు కొంది.

ఎంత వద్దనుకొంటున్నా ప్రొద్దుటి సంఘటనే మనసులో మెదలుతోంది కామాక్షికి. ఇన్నాళ్ళుగాలేని ఈ కొత్త కొత్త ఆలోచనలు, విప్లవ భావాలూ తనకి ఎక్కడనుంచి, ఏ విధంగా వస్తున్నాయి? ఇది విప్లవ భావమా లేక, ఎన్నాళ్ళనుండో అణగారిఉన్న స్వార్థపరాయణత్వమా లేక వయసులోని కొత్తదనమా తనకీ ఆలోచనల్ని వృద్ధి పరుస్తున్నది? ఎడతెగని, అర్థంలేని ఆలోచనలతో కామాక్షి మనసు విసిగిపోయింది. ఈ ఆలోచనలకి మూలంకాని, ఫలితంకాని స్వార్థం కాకూడదను కొంది. ఏదో చెయ్యాలనే తపన, ఎవరిమీదనో కసి ఒక్కుమ్మడిగా విజృంభిస్తున్నాయి తనలో! అన్నిటికీ కారణం ఏమిటి, కారణం ఏమిటని మనసు పదేపదే ఘోషిస్తోంది. అర్థరాత్రి దాటింది. ఊరంతా స్వప్న జగత్తులో విహరిస్తోంది.

ఆలోచన లన్నిటినీ ప్రక్కకునెట్టి ఒక్కసారి తనచుట్టూరా కలయజూచింది కామాక్షి. గదిలో ఒకమూల కుక్కిమంచంమీద చిక్కి శల్యమై పడిఉన్న మామగారు, మంచానికి ప్రక్కగా క్రిందనే చింకి చాప పరచుకొని హాయిగా గుర్రుపెడుతూ నిద్రపోతున్న అత్తగారూ దృష్టిలోకి వచ్చారు. వెంటనే వారి స్థానంలోనే అమ్మని, నాన్నని ఊహించుకొంది కామాక్షి.

'హుం! అమ్మ...!' అని వేడిగా నిట్టూర్పు విడుస్తూ బాధగా, జాలిగా అమ్మని తల్చుకొంది. కష్టాలకి దుఃఖాలకి మారుపేరు తనఅమ్మ! ఆరోజుల్లో ఆడపిల్లలకు పదేళ్ళు నిండకముందే పెళ్ళిచేసి, అత్తవారి ఇళ్ళకి సాగనంపి, తమ గుండెలమీద కుంపటిని దించుకున్నామని హాయిగా (ని)శ్వసిస్తూండేవారు పిల్లలగలవారు. అలాగే, అమ్మకికూడ ఆరవఏటనే పెళ్ళి వైభవంగా జరిపించారు తాత. అమ్మమ్మపోయి అప్పటికి ఏడాది దాటిందట. నాయనమ్మ తల్లిలేని పిల్లయిన అమ్మనుచూసి జాలిపడి, పెళ్ళయి ఏడాది దాటకుండానే కోరి తన ఇంటికి తెచ్చుకొందిట. అంటే అమ్మ ఏడవఏటనే అత్తవారింటికి వచ్చేసింది. నాయనమ్మ అమ్మను తన స్వంత బిడ్డలాగ చూసుకొనేదిట. అమ్మ చెప్తూండేది, 'కామూ, నేను పుట్టిబుద్ధెరిగాక, నాకు కల్గినవి రెండే రెండు అదృష్టాలే. అవేమిటో చెప్పనా, మొదటిదేమో, దేవతనిమించిన అత్తగారు నాకు లభించడం, ఇక రెండోది, నువు నాకు పుట్టు. నా ముద్దులతల్లి నువ్వేనమ్మా నా రెండో అదృష్టం.' అంటూనే కంట తడిపెట్టి 'పుట్టినప్పట్నించీ నా జీవితం ఒకే విధంగా గడచిపోతోంది. నీ మంచి మనసుతో నువ్వు మెట్టినింటిని స్వర్గంగా మార్చగలవు. నాకు నీమీద ఆ నమ్మకంవుంది. నా తల్లి బంగారం కొండ. నా తల్లిని చేసుకోడానికి ఏ రాజకుమారుడు తపస్సు చేస్తున్నాడో.' అని గట్టిగా ప్రేమతో తనని గుండెల కదుముకొనేది అమ్మ. చాలు! ఆ చెప్పని ప్రేమనిండిన ఆ నిండైన తీయని అనుభూతి చాలు! జీవితంలో తాను పొందగల్గిన అదృష్టం ఒక్కటే. అదే. తల్లిప్రేమ! అమృతమూర్తి అమ్మ నాన్న ఇనుపకాళ్ళక్రింద అమాయకంగా అణగత్రొక్కబడి పోతోంది. నిర్దాక్షిణ్యంగా పువ్వువంటి అమ్మను తన ఇనపచేతులతో నలిపివేస్తున్నాడు నాన్న! ఐనా అమ్మమనసు వాడలేదు, నలిగిపోలేదు. స్త్రీతో మూర్తీభవించిన సహనమంతటితో దేవుడు అమ్మని తయారుచేశాడు. నాన్న అంటే అమ్మకి తగని భయం. ఆ భయంలో ద్వేషంకాని, పగకాని ఇసుమంతైనాలేదు భక్తితో కూడిన భయం అది! తనిన్నాళ్ళూ జీవించింది అంటే ఒక్క అమ్మని కళ్ళారా రోజుకోసారి చూడగల్గుతానన్న ఆశతో, అమ్మ మనస్సు క్షోభపెట్టక, అమ్మకి ఈ మాత్రపు తృప్తినైనా మిగుల్చుదామనే కోరికతో మాత్రమే.

కామాక్షికి గడచిన తన చిన్నతనపు రోజులు ఒక్కటొక్కటే జ్ఞాపకం వస్తున్నాయి. కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరుగుతూంటే గతాన్ని నెమరువేస్తోంది కామాక్షి మనసు.

— తనకి ఎనిమిదేళ్ళప్పుడు...! అంతే, పదిహేడేళ్ళ క్రితం! ఆ రోజు...పొలం నుండి హడావిడి పడుతూ వస్తున్న నాన్నను చూసి, భయం భయంగా తలుపుచాటున దాక్కొంది తను! 'ఏమేవ్, నిన్నే! ఆ దేవుడి గదిలో భోషాణంలో నా పంచె లుంటాయి. ఓ రెండిలా తెచ్చి ఈ సంచిలో పెట్టు. ఆఁ! చూరులో పెట్టుకొన్న పంచాంగం, చిలకకొయ్యకి వ్రేలాడుతున్న ఉత్తరీయం, అన్ని తెచ్చి ఇందులో సర్దు. నేను ఓ రెండు నెలలపాటు అలా యాత్రలు చేసి వస్తాను. పట్నంలో నాకు తెల్సినవాళ్ళు చాలామంది వెళ్తున్నారు.' అని అతి సామాన్యంగా పొరుగూరికి వెళ్ళి ఓ గంటలో తిరిగి వచ్చేస్తున్నట్టు చెప్పేడు నాన్న. ఆ మాటలు వినగానే తనకెంతో సంతోషం వేసింది. 'హమ్మయ్య! నాన్న మరి కొన్నాళ్ల వరకు ఇంట్లో ఉండడు' అనుకొని హాయిగా ఊపిరి పీల్చింది తను. అమ్మ కళ్లలో వస్తున్న నీళ్ల నాపుకోడానికి శతవిధాల ప్రయత్నం చేసినా, ఫలించక నాన్న చేతితో రెండుచెంప దెబ్బలుతింది. రెండునెలలకి తిరిగి వస్తానన్న నాన్న ఆర్నెల్లవరకు రానేలేదు. నాన్న ఏమయ్యాడోనని అమ్మకి ఒకటే బెంగ! తనుమట్టుకు ఆ ఆరునెలలు పంజరం విడచిన పక్షిలా వీధివీధి తిరిగి, ఎందరినో స్నేహితుల్ని సంపాదించుకొని, ఎక్కడలేని స్వేచ్ఛనూ సంపాదించింది. అమ్మ ఆరునెలల్లోనూ తనకు ఎన్నోకథలు, పాటలు, పనులు అన్నీ నేర్పింది. తాను ఇంచుమించు నాన్నని మరచిపోయే సమయానికి చిరిగిన గుడ్డలతో, పెరిగిన గడ్డంతో పిచ్చివాడిలా ఇంటికి తిరిగి వచ్చాడు నాన్న. వెంటనే మళ్ళీ ఇల్లు చెరసాలయింది తనకు. నాన్నకు తనంటే విపరీతమైన అసహ్యం! తను పుట్టటానే తన మేనత్త పనిపోయిందని, తాను పుట్టి అదృష్టం చంపారని నాన్న బాధ. తెల్సినవారెవరైనా తను వచ్చిస్తే, 'పో, పో!' అంటూవారించేవాడు. చిన్నతనంలో తెలియక ఓసారి తను నాన్న ఒళ్ళో కూర్చోబోయింది. అంతే! ఆ రోజు ఒళ్ళు వాచేలా తన్నేడు తనను. అందుకే, వీలై నంతవరకు నాన్నని తప్పించుకొని

తిరగాలన్పించేది తనకు! తన్ను చాటుగా ఎంత ముద్దాడినా, నాన్న ఎదుట తన్ను వెనకేసుకు వచ్చేటంత ధైర్యం అమ్మలో అణగారిపోయింది. ఒకటి రెండుసార్లు నా పక్షం మాట్లాడిన అమ్మను, తన ఎదుటే పశువును బాదినట్లు బాదగానే, మొట్టమొదటిసారిగా నాన్నంటే అంతు లేని అసహ్యం, అమ్మ మీద జాలి ప్రేమ పుట్టుకొచ్చాయి.

రోజులు, వారాలు గడచిపోయాయి. ఋతువులు మారుతున్నాయి. కాని నాన్నలో మార్పు ఏమీ లేదు. ప్రతిరోజూ, అమ్మ చేసిన వంటలో లేని లోపాలని వేలెత్తి చూపించి అమ్మని తిట్టడం, కొట్టడం, అదే తీరున అమ్మ నాటిని సహించడం అలవాటైన దినచర్య అయి పోయింది. అమ్మ సాహసించి ఏదైనా ఒక్క మాట, పొలాల గురించి కాని, ఇంటి విషయం కాని కదిపితే, తారాజువ్వలా మండిపడుతూ లేచి, వీధిలో నలుగురు పెద్దలని చేరవేసి న్యాయా న్యాయాల తీర్పు నడుగుతూండడం, ప్రతి చిన్న విషయాన్ని గోరంతలు కొండంతలుగాచేసి ఇంటి విషయాన్ని రచ్చకెక్కిస్తూండడం చిన్నతనంనుండీ చూసి బాధపడటం తను అలవాటు చేసుకొంది. అది ఒకరకమైన తెలివితక్కువతన మైతేనేమి, అమాయకత్వ మైతేనేమి, ఊరివారికందరికీ తన నాన్న చులకనైపోయేడు. తమ తమ అవసరాలకి నాన్నవద్ద చేరి ఓ గంటసేపు నాన్నను నాన్న వంశంలో పెద్దవారిని స్తుతించి, నాన్నని అమాయకుణ్నిచేసి మోసం చేస్తున్నారు. రైతులు కూడ చివరికి శిస్తులు సరిగ్గా ఇవ్వటం మానేశారు. ఇంక మరి సంతానం బెడద లేనందు వల్ల అమ్మకి, నాన్నకి తిండికి లోప మేమీ జరగలేదు. ఇప్పటివరకూ ఇలా ఎన్నాళ్ళు సాగుతుంది...?

ఊరి పెద్దల సలహా ఏ నిముషాన ఎలా ఫలించిందో కాని, ఉన్న ఆరు ఎకరాల మాగాణిలో రెండెకరాల పొలం వరకట్నంగా ఇచ్చి ప్రక్క ఇంట్లోఉన్న యజ్ఞన్నశాస్త్రి ఏకైక పుత్రుడు దేముళ్ళుకి తననిచ్చి తన పన్నెండో ఏటనే వివాహం జరిపించాడు. పెళ్ళిలో ఏవో లాంఛనాలంటూ గునిసిన ఆడపడు

బలి

చులు, అలకపానుపంటూన్న అత్తగారు వారి కోరికలు తీరనందున ఆ కోప మంతా ఆ క్షణంనుండీ ఈ క్షణం వరకు తన మీద చూపెడుతున్నారు. ఉద్రేకం ఎక్కువయి, నోరు జారడంవల్ల నాన్నపై మామగారికి కోపం వచ్చి, 'ఇంక మీకు, మీ పిల్లకి ఈ నిమిషం నుంచీ సమ్మంధం లేదు. ఏదో మర్యా దస్తుణ్ణి గనక పిల్లని తీసుకు వెడు తున్నాం.' అంటూ పెళ్ళి పందిరిలో తన రెక్క పుచ్చుకొని వాళ్ళింటికి లాక్కు వెళ్ళారు. విధిలేక, అమ్మకోసం, వెనక్కి వెనక్కి చూస్తూ ఈ ఇంట్లో వచ్చి పడింది తను. వచ్చినది మొదలు, ఇంత వరకు తాను తిరిగి వీధి వైపు చూడలేదు. అదంతా అత్తగారి ద్వారా మామగారి శాసనం. నాన్నకూ, మామగారికీ ఏమీ తేడా కన్పించలేదు తనకి.

తెల్లవారింది మొదలు, ప్రొద్దుపోయే వరకు చాటుమాటున ఉండి తాను సేవలు చేయాల్సిందే! కాని, కంటబడితే మాత్రం, గుప్తంగా దాచుకొన్న ముహో న్ను అమాంతంగా నిప్పులుకురిపిస్తుంది. కోడలు నచ్చేకనైన కొడుకులో మార్పు వస్తుందేమోనన్న ఆశ, అత్త మామ గార్లలో ఉండటం వల్ల కొన్నాళ్ళు తాను ఆ ఇంట్లో ఒక మనిషిగా బ్రతక గలిగింది. కాని, ఆ ఆశ నిరాశ అయి, కోడలి పాద మహిమలో లేనిపోని శంకలను పెట్టుకొని, కోడలి వల్లనే తమ ఏకైక పుత్రుడు ఎవ్వరితో చెప్పా పెట్టకుండ ఊరు వదలి పారిపోయాడని గట్టి నమ్మ కంతో నూటిపోటి మాటలతో తన మనసు గాయపరిచేవారు. కాని విషం వంటి నిజం, నిప్పు లాంటి నిజం గుండెల్లో దాచుకొని, పైపై అవమానాలను భరిం చేంత మనసు కలదాన్నని ఎవ్వరూ అర్థం చేసుకోలేదు.

పెళ్ళయిన రెండేళ్ళ వరకు భర్త ముఖాన్ని చూడటానికి కూడ అవకాశం రాలేదు తనకి. పెళ్ళితంతు పూర్తవగానే తన భర్త పట్నం వెళ్ళిపోయాడు. ఎందుకు వెళ్ళాడో ఏమిటో తనకి అప్పట్లో తెలుసుకోవాలన్పించలేదు కూడ! తర్వాత తెల్సింది పట్నంలో చదువుకొంటున్నాడని! రెండేళ్ళ తర్వాత ఒకనాడు ఎడ్లబండిలోంచి, సూటు, బూటు, టోపీతో ఒక వ్యక్తి దిగడం, అత్తగారు మామగార్ల పలకరింపులను బట్టి అతనే తన భర్త అని తాను గుర్తించడం జరిగింది. మూడు రోజుల తర్వాత ఒకనాడు రాత్రి, అలవాటు ప్రకారం పనులన్నీ ముగించుకొని వచ్చి పెరటి వరండాలో చాప వేసుకొని పడు కొంది. గదిలో అత్తగారు, మామగారు ఏవేవో మంతనాలు జరుపుకొంటున్నారు. తనకి బాగా అలసటగా ఉన్నందువల్ల చాలా తొందరగా నిద్ర పట్టింది. సగం నిద్రలో ఎవరో లేపుతున్నట్లన్పించి, ఒక్కసారి ఉలిక్కిపడి లేచింది. అత్తగారు తన చెయ్యి పట్టుకొని, గదిలోకి తీసుకు వెళ్ళి, 'ఇవాళ్టికి ఇక్కడ పడుకో' అని శాసించినట్లు చెప్పి వెళ్ళిపోయింది. నిద్రమత్తులో చాప తెచ్చుకు వేసుకొని, గదిలోనే నిద్ర పోయింది. కోడి కూత వినగానే తెలివి వచ్చి లేచిగానే ఎదురుగా గదిలో మంచం మీద తన భర్త నిద్ర పోతూ కన్పించేడు. భయంతో గాభరాగా లేచి వెళ్ళి ముఖం కడుక్కొని, తిరిగి దిన చర్య ప్రారంభించింది. ఆ మర్నాడే అతను ఊరికి వెళ్ళిపోయాడు. ఆ రోజు నుంచి లోకం దృష్టిలో తను మహా ముట్టు పెద్దదైంది. ఇది జరిగి ఇప్ప టికి పదకొండేళ్ళయింది. ఇంతవరకు తిరిగి తన భర్త రానేలేదు. పట్నంలో నౌకరు చేస్తే, ఆ మాట అసలే తెలియు లేదు. ఈ పదేళ్ళలో తను అనుభవించిన పాట్లకి లెఖ్ఖలేదు.

ఏ ప్రత్యేకతా లేని తన బ్రతుకుపై తనకే విరక్తి పుట్టింది. అమ్మని దృష్టిలో ఉంచుకొని, అత్తగారింట తన బాధ్యతలన్నీ యాంత్రికంగా నిర్వ హిస్తుంటే, తన దుఃఖాన్ని స్వభావంగా అర్థం చేసుకోలేక, పరోక్షంగా ఎన్నో నిందలు మోపడమే కాక, తెల్లవారింది మొదలు ప్రొద్దుపోయే వరకు ఎదిరింపు లతోను, దూషణ ధిక్కారాలతో సత్కా రిస్తూనే ఉంటారు. అసలింతకీ ఎందుకు అంత లోకువ అందరికీ? తనేం పాపం చేసింది...? తాను పుట్టడమే ఒక మహా

పాపంగా పరిగణింపబడుతోందే నాన్న దృష్టిలో...? ఒక్కనాడైనా నాన్న ఎదుట ధైర్యంగా నిలబడలేదే తను ...! ఎందుకు లోకమంతా నన్నిలా వ్రేలెత్తి చూపిస్తోంది?

నాన్న ఆనాడు తీర్థయాత్రలంటూ అమ్మని, నన్ను వదలి నిర్దాక్షిణ్యంగా ఊరు విడచి వెళ్ళిన నాడు అమ్మని ఊరడిస్తూ కల్లబొల్లి కబుర్లు చెప్పి నమ్మించిన ఈ మనుష్యులేనా, ఈనాడు నిస్సహాయురాలినైన నన్ను చూచి ఎన్నెన్నో విధాల అవమాన పరుస్తున్నారు...? ఒంటరియైన ఆడదాన్నిచూస్తే మంచి మనసుతో చేయూతనిచ్చి, మంచి త్రోవలోకి నడిపించాల్సింది పోయి, తమ స్వార్థానికి ఆటబొమ్మగా ఉపయోగించ దలచినవారు కొందరైతే, మరికొందరు చీడపురుగుల్లా చేరి గోరంతలు కొండంతలు చేసి అంతఃకలహాలు లేవదీస్తారు. వీరివల్ల అర్థంలేని అనుమానాలతో తన ప్రవర్తనకి, పాతివ్రత్యానికి వెనుక ఎన్ని పరుసలు చెప్పి నిందలు మోపినా తను అత్తగారింట్లో అనుభవిస్తున్న బాధ వేదనమే కాని వారి ఎదుట పన్నెత్తి మాటైనా మాట్లాడదే కాదు. ఏనా, తనవారికి శత్రువు. తన భర్త పరారీ అయిపోవడానికి తను కారకురాలెలా అవుతుందో, తన ప్రమేయం అందులో ఎంతవరకు ఉన్నదో తనకి ఒక్కర్తికే తెలుసు. కాని, తన పాదమహిమలో మొదట్నించి అనర్థాలనే ఆరోపిస్తున్న నాన్న, అత్తమామల మూఢవిశ్వాసాల ముందు తనెంత...తన వ్యక్తిత్వం ఎంత?

పదేళ్ళయింది, తన భర్త జాడతెలిసి. అత్తమామలు అదే బెంగతో కృశించి పోయి, మనోవ్యథతో మూలుగుతున్నారు. ఆ వ్యథ, బెంగ తను వారికంట పడ్డప్పుడే, వారికి గుర్తొస్తుంది. తన నానాట తను వంటింట్లో పనిచేసు కొంటూనో, పెరట్లో అంట్లు తోముతూనో, అత్తమామలు పైవారి సంగతులు చర్చించుకొంటూరే కాని, కొడుకు ఊసెత్తరు. పొరపాటున తను ఎదురుపడితే, వళ్ళు ఒత్తుకొంటూ మామగారు, ముక్కుచీదుతూ అత్తగారు అక్కసంతా మాటల రూపంలో వెళ్ళగక్కుతూంటారు. మొదట్లో తనూ వాళ్ళతో కల్సి ఏడ్చేది. తర్వాత తర్వాత మనుష్యుల తత్వాల్ని అర్థం చేసుకొన్నాక, తన కళ్ళల్లో నీరు ఇంకిపోయింది.

అమ్మతప్ప ప్రపంచంలో తనకు కావల్సిన వాళ్ళూ, తనను కోరుకునే వారు లేనందువల్ల, ఒకరిబాధలో మరొకరు భాగం పంచుకొని, ఊరడింపుద్వారానైనా కొంత ఉపశమనం కల్గించేవారు లేనందువల్ల, మనిషికోసం మరొకమనిషి కన్నీరు నింపుకునేటంత సహృదయులెవరూ ఇంతవరకు తడసపడలేనందువల్ల, పైగా లోకోద్ధారకుల మనే పేరుతో లేనిపోని నిందలను అమాయకులపై అంటగట్టి చివరికి తమ దారిన తాము పోయేవారి నందర్నీ కళ్ళారా చూస్తూ వారి వారి ఆరోపణలను, నిందలనూ, అవమానాలనూ, అవహేళనలనూ అన్నిటిని సహనంగా భరించడం తన కలవాటై పోయింది. భరించలేని బాధని భరిస్తూ, నిర్వికారత నలవరచుకొన్న మనస్సే తనకు దేవుడిచ్చిన వరం!

ఈ ఆలోచనల కంతు చిక్కకుండా ఉంది కామాక్షికి. బ్రతుకు దుర్భరంగా, భవిష్యత్తు కూడా గతంలాగే అంధకారంగా భయపెడ్తోంది. ఎడతెగని ఆలోచనల్ని జయించలేక మనసు ఇంకా ఇంకా ముందుకు సాగిపోతోంది. అర్ధరాత్రి దాటినా, పరిసరాల ఉనికే తనకేమీ తెలియడంలేదు. తన మనసులో ఉన్నదల్లా ఒకటే ఆలోచన. ఇంతవరకు తన జీవితం ఎలా గడిచింది, ఇకముందు ఎలా గడుస్తుంది, అసలు జీవించి, వీరి కుటిలత్వానికి, రాక్షసత్వానికి తాను బలిపశువుగా బలిపీఠంమీద ఎందుకు నిలబడాలి? బ్రతుకుబాట తానింక మార్చుకో లేదు. మార్చుకోదు, కాని, ఇదేవిధంగా తను బ్రతుకుని ఈడ్చలేదు.

అసలు తను ఎవరికోసం బ్రతకాలి, ఎందుకోసం బ్రతకాలి...? మనుష్యు ను భవిష్యత్తులో ఎప్పుడో దైవం దయ తలచి, తన భర్త తన దగ్గరకు వస్తాడని, తానిన్నాళ్ళూ చేసిన తప్పుకు బాధపడి, తనను సమయానికివచ్చి ఆదుకొంటాడనీ, తనను ప్రాణప్రదంగా చూసుకొంటాడని తనకే కోరిక లేదు. ఇదివరకు ఉన్నా, ఆ ఆశకూడ కొన్నేళ్ళ క్రిందటే సమూలంగా పెకలించ వేయబడింది.

అత్తమామలు తమ కొడుకుకోసం బెంగపెట్టుకొన్నా, తన భర్తమీద తనకే మాత్రం బెంగ ఏనాడూ కలగలేదు. నీళ్ళ అపోహకాని, ఆయనగారు ఏదూర దేశాలకో చదువు కోసమో, ఉద్యోగం కోసమో వెళ్ళి, అక్కడే పెళ్ళిచేసుకొని స్థిరపడి పోయుంటారు. ఆనాడు తన రెండెకరాలకోసం తాపత్రయపడిన మామగారిమాట కాదనలేక తన మెళ్ళో, మూడు ముళ్ళూ వేసి ఉంటాడు. ఇది కేవలం తన అపోహ మాత్రమే కాదు, రెండు మూడుసార్లు అత్తగారి చాటున లమ్మలక్కలు తన నొదుతనొన్న మాటిపోటి మాటలలో సూచనంగా ఉన్న అర్థం ఇదే! అది నిజమైనా తనకే బాధకలగదు. సంసారేచ్ఛ తన కేనాడూ లేదు. ఇది అత్తగారి చెవిన పడితే ఆవిడ చాలా సంతోషించి ఉండేది. కాని ఆవిడ ఎదుట సాహసించి ఎవరూ మాట్లాడలేరు.

కామాక్షి ఆలోచనలు మళ్ళీ మొదటికి వచ్చి, ఉగ్రరూపం దాల్చి మనసు ఉద్రేకంతో ఊగిపోతోంది. 'పెళ్ళైన మున్నాళ్ళకే ఏళ్ళేడు ఇన్నాళ్ళూ తను తల్లి తృప్తికోసం ధైర్యంతో ప్రాణాలను నిల్పుకొంది. తనవల్లకూడ తల్లి దుఃఖపడుతూంటే తన బ్రతుకే వ్యర్థం. తనకి పుట్టినప్పట్నించి సుఖమంటూనే తెలియదు. ఒం అని పిలుపునాన్న కష్టాలవల్ల దుఃఖం ప్రాప్తించినా, ఆ దుఃఖాన్ని నుంచిన ఒకటిమైపోయింది అనుభవించిన మనసు. అందుకే దాన్ననూ కరగించ గలదేమో కాని కలనుపట్టి తన కళ్ళనుండి వెచ్చని నీటిబొట్లను రప్పించలేదు. ఇరవై యేళ్ళ జీవితం లోను ఏ సంఘటనకూడా తన మనస్సును కదల్చలేక పోయింది. మనసు మొద్దు

బారి; శరీరం దినచర్యకి ఇంటిసేవకి అంకితమై ప్రాణంఉన్న శిలాప్రతిమ య్యింది తను. ఎంత చాకిరీచేసినా అల సటలేని శరీరం, ఎన్ని అవమానాలను భరిస్తున్నా మొద్దుబారిన మనసుతో ఇన్నేళ్ళూ గడిపినా, క్రితంరోజు రాత్రి నిద్రరాక ఇలానే ఏవేవో ఆలోచనలతో సతమతమవుతూన్న తనకు పెరటివైపు ఉన్న డూలి రచ్చబండమీద పెద్దలు తన విషయమై మాట్లాడుతున్న ప్రతిపా దన గుండెల్లో సూటిగా గుచ్చుకొని మన సును వెలికి లాగి ఆ ప్రతిపాదనలోని ప్రతి అక్షరం పదునైన బాకులాగా మన సంతా గాయాలతో చిత్రవధ చేసిన బాధ వెయ్యిజన్మల బాధంటేయ్యిం. ఆ క్షణాన్నుండి మనసు శోకాగ్ని విచిత్రమైన ఆలోచనలతో ఏవేవో లోకాల్లోకి తీసుకు వెళ్తోంది తనను.

ఇంకా ఈ ప్రతిపాదన పూర్తిగా వారిలో ముఖ్యులందరికే తెలిసి ఉండదు. తెలిస్తే ఈపాటికి మామగారు ఇంట్లో ఒక పెను తుఫాను సృష్టించి ఉండేవారు. మంచి దాని చెడుదాని ఒక ఆలోచన ఎవ్వరి లోకి వచ్చిందంటే దానిఅంతు తేల్చేవరకు వారికి ఉండబట్టదు. అందులోను, భర్త సజీవంగా ఉన్నాడో లేదోకూడా తెలియని, ఇన్నాళ్ళూ భర్త వదలివేసిన అనాథగా చూడబడుతూన్న తను పదిహేనేళ్ళు దాటినా భర్తజాడ తెలియనందువల్ల శ్రేయోభిలాషులమంటూ చేసిన ప్రతి పాదన, అదే, తనను సుమంగళిగ చూడ లేని పెద్దమనుషులమంటూ మొసలి కన్నీళ్ళను విడుస్తున్నారు. అంత కన్న వారు చెయ్యగల్గిందేముంది?

అత్తగారికి ఒంట్లో అస్వస్థతగా ఉన్నరోజుల్లో ఆమె ఆజ్ఞ ప్రకారం ఎదురుగానే ఉన్న కోనేటికి వెళ్లి బిందెతో నీళ్ళు మోసుకువచ్చిన్నిరోజులు గుటకలువేస్తూ, చూపుతోనే కాల్చేస్తూ, ఏమీ పనిలేకపోయినా ఆమే వద్దన్నా కరణంగారి కొడుకే తన ఆట సాగనందువల్ల, తన శ్రేయస్సు కోరే పెద్దమనుష్యులలో ఒకడయ్యాడు

దూరంనుండి ఉండిఉండి పశువుల అరుపులు వినిపిస్తున్నాయి ఆకాశంలో మబ్బులు మిణుకు మిణుకుమంటు న్నాయి. వాతావరణం భయంకరమైన ప్రశాంతతతో, నిశ్శబ్దంగా ఉంది. మొండి ధైర్యంతో, పెడసరమైన నిర్లక్ష్యమైన చిరునవ్వుతో లేచి నిల్చొంది కామాక్షి. ఎడిపోతున్న జుత్తును కసిగా ముడివేస్తే తన సర్వం చేసుకోలేని మనుష్యుల్ని, సహృదయతతో సాటి మనిషిగా సాను భూతి, కరుణ చూపించలేని మనుష్యుల్ని, మనుష్యుల అశక్తతను అమాయకతను వారి స్వార్థాలను ఎపేక్షిస్తూ ఎత్తుకు పై ఎత్తువేసి స్వార్థంతో నిండిన హృద యాలతో జీవిత చదరంగంలో పావులుగా నడిపించి, మర్మంచేస్తున్న మోసగాం డ్రను, అర్థంలేని ఆచారాలకు, అనుమా నాలకు అవకాశాలిచ్చి, మూఢ నమ్మకా లను ఆక్రోశించి, ద్వేషించిన మను ష్యుల్ని ఒదిలి, నిర్మలమైన నిశీధిలో, భయంకరమైన ఆవేశంలో ఉరకలు పరు గులు పెడుతూ, సుఖదుఃఖాలు రెండిం టినీ సమానంగా భరిస్తూ నిత్య నిర్మ లంగా మెరుపులు తిరుగుతూ నిశ్శాంతితో మెరుస్తూ ప్రవహిస్తున్న ఏటి చివర సాగుతేటలోకి నడక సాగించింది. క్రౌర్యా నికి మారుపేరైన ఎర్రని ఏమవ్వు రంగులో, అంతులేని ఆవేశంతో సము ద్రుడితో పోరాడాలికై ప్రయాణం సాగిస్తున్న వాగులేటిగా సముద్రోత్సా హంతో సాక్షిగా అమితానందంతో ఒడిలో ఒదిగి చేసుకొంది.

ఆకాశంలో మెరుపు మెరిసింది. ఒక చుక్క వెలిగింది. ఉబ్బిపోయిన మేఘం గర్జించింది. చుక్కలేదు, చుక్క వెలుగా లేదు ●

1970 లో మీ రాశి ఫలం

మేషం

ప్రతి సంవత్సరం మార్చి 22 వ తేదీ నుంచి ఏప్రిల్ 20 వ తేదీవరకు సాయన సూర్యుడు మేషరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించినవారు మేషరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడు తున్నారు. జననకాల సమయంతోకాని నక్షత్రంతో కాని దీనికి సంబంధం లేదు.

8, 17, 26 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

జనవరి :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. ఆర్థిక వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో బంధువుల మూలంగా చికాకులు యేర్పడి సర్దుకొంటాయి.

ఫిబ్రవరి :

మీకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు శ్రమ మీద నెరవేరుతాయి. ఉద్రేకాలకు లొంగిపోవడం వలన చేజిక్కిన అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మార్చి :

క్షణం కూడా తీరుబడి లేకుండా మీరు యెంతో కృషి చేస్తేకాని యే వ్యవహారమూ సానుకూలం పడదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులను కూడా నమ్మడానికి అవకాశం ఉండదు. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

ఏప్రిల్ :

మీకు యిష్టం లేకపోయినా, యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు యిదివరకటికంటె బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. మీకు ముమ్ముందు ఉపయోగించగల వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

మే :

భారీ యెత్తున చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. కొంతమంది వ్యక్తులు బాధ్యతారహితంగా ప్రవర్తించడంవలన మీకు యిబ్బంది కలుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు యేర్పడి సర్దుకొంటాయి.

జూన్ :

ఈ నెల శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని పొగడడం ద్వారా తమ పనుల్ని సాధించుకొనడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

జూలై :

పూర్తిగా నెరవేరే వరకూ యే వ్యవహారాన్నీ నమ్మడానికి అవకాశం లేదు. వృత్తి వ్యాపారాల్లో శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి.

ఆగస్టు :

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సామాన్యమైన పనులకు కూడా మీరు విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో వాద ప్రతివాదాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

సెప్టెంబరు :

వృత్తిలో సాటివారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

అక్టోబరు :

సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. కొన్ని వ్యవహారాల్లో కార్యసాధనకోసం మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించవలసి వస్తుంది. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. అనుకూలమైన వార్తలను వింటారు.

నవంబరు :

ఏ పనైనా పేచీలు పెరిగేలోగా పూర్తి చేసుకోవడమే మంచిది కావచ్చును. వృత్తి వ్యాపారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. ముఖ్యమైన నిర్ణయాల భాగస్వాములకు వదలి వేయడం మంచిది. ఉద్యోగంలో మెప్పుకూర్చే కార్యభారాన్ని వహిస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. నెలాఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలమైన మార్పులు వస్తాయి.

డిశంబరు :

ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాలు మీకు ముమ్ముందు చాలా ఉపయోగపడ ఉంటుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. రాజకీయ వ్యవహారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. అలంకార వస్తువులు కొంటారు.

వృషభం

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21 వ తేదీనుంచి మే 21 వ తేదీవరకు సాయన సూర్యుడు వృషభరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించినవారు వృషభరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడు చున్నారు. జననకాల సమయంతో కాని నక్షత్రంతోకాని దీనికి సంబంధము లేదు.

8, 17, 26 తేదీల్లో జన్మించినవారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు కొంచెం శ్రమ మీద కృతార్థులు కాగలరు.

జనవరి :

మీకు భవిష్యత్తులో ఉపయోగించగల వ్యవహారాల్లో [illegible] చూపించవలసిన సమయం. వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ఫిబ్రవరి:

అన్ని వ్యవహారాల్లోను క్రమాభి వృద్ధిని సాధించగలరు. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని కాలాన్ని వ్యర్థం చేసికొనే ప్రమాదం ఉంది. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మార్చి:

వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో కార్యసాధనకోసం మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించవలసి వస్తుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.

ఏప్రిల్:

ఈ నెల బాగా ఉండదు. వృత్తిలో యే వ్యవహారాన్ని పూర్తిగా నెరవేరేవరకూ నమ్మడానికి అవకాశం లేదు. భారీ యెత్తున చేసే వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. దైవకార్యాలు నెరవేరుతాయి. కుటుంబ వ్యవహారాలో కార్యభారం పెరుగుతుంది. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

మే:

ఈ నెలలో మీ కార్యక్రమాలకు ఆకస్మికంగా ఆటంకాలు వస్తుంటాయి. వృత్తి వ్యాపారాల్లో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. అధిక వ్యయం జరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం వలన శ్రమ కలుగు తుంది.

జూన్:

వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది. కాని యేదో ఒక కారణంవలన ఆందోళన కలుగుతూనే ఉంటుంది. ఉద్యోగంలో అనుకూలత లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు శ్రమ మీద నెరవేరుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

జూలై:

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రాగలవు. మిత్రులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ఆగస్టు:

ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. వ్యాపారంలో మీ యెదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుప గలరు. సాంఘిక కార్యక్రమాల్లో వాద ప్రతివాదాలు తగవు. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగు తుంది.

సెప్టెంబరు:

అన్ని వ్యవహారాల్లోను క్రమాభి వృద్ధిని సాధించగలరు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో పోటీవారి పోటీని యెదుర్కొని అభివృద్ధిని సాధించగలరు. కొంతమంది వ్యక్తులు యేదో ఒక విధంగా కలహ ప్రసంగం తీసికొని రావడానికి ప్రయత్నిస్తారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. దైవకార్యాలు నెరవేరుతాయి.

అక్టోబరు:

అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. ఉద్రేకాలకు లొంగిపోవడం తగదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

నవంబరు:

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వ్యాపారంలో మీకు నష్టం కలిగించడానికి యితరులు చేసే ప్రయత్నాలు మీకు లాభదాయకంగాగలవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

డిశంబరు:

కొన్ని పనులు సులువుగా నెరవేరినా, మరికొన్నింటిలో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో అనిశ్చిత పరిస్థితులు యేర్పడతాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

—మహేష్

(పైవారం మిథునం, కర్కాటకం)






లలిత

సీరియల్

జయలక్ష్మి

జరిగిన కథ

సుధాకర్‌కి మగపిల్లాడు బాబ్జి, ఆడపిల్ల మున్ని వున్నారు. భార్య పోయింది. ఆ స్థానంలో లలిత వచ్చింది. రెండోపెళ్లివాడు అనగానే ఆమె ఆదిలో అనేక రకాలుగా వూహించుకుంది. కాని, పెళ్లయ్యాక ఆ అపోహ అంతా తొలిగిపోయింది. సుధాకర్ ఆమెని పువ్వుల్లో పెట్టుకుని పూజిస్తున్నాడు. జీవితం మధురంగా గడిచిపోతోంది. సుధాకర్ చెల్లెలు అరుణ చూడ్డానికని వాళ్లింటికి వచ్చింది. ఎంతయినా ఆడబిడ్డ కదా, ఆమె పేరు నిలబెట్టుకునే వెళ్లింది. పిల్లలిద్దరికీ తల్లి స్థానాన్ని పూర్తిగా నింపింది లలిత. సుధాకర్‌కి కావలసింది అదే. సుధాకర్ సంపాదన చాలకపోవడాన్ని గ్రహించి తనుకూడా ఉద్యోగంలో చేరింది లలిత. సుధాకర్ అతని అక్కని వెనకేసుకు వచ్చి లలితని అంటుండే వాడు. లలిత ఎదిరించక తప్పలేదు. ఆఫీసులోనూ యింటిలోనూ పనిచేయలేక ఆమె సతమతమై పోతూ వుంటుంది.

5

'నిద్ర పోతున్నావా లలితా ?' మీద చెయ్యి వేసి కుదుపుతూ అడిగాడు సుధాకర్.

లలిత కళ్లు తెరిచి చూసింది. 'అలా వున్నావేం? ఒంట్లో బావుండలేదా ? రాత్రినుండీ నీరసంగానే వున్నావు' మృదువుగా అడుగుతూ నుదురుమీద చెయ్యివేసి చూసాడు.

'మీకేం కావాలో చెప్పండి' అన్నట్టు విసుగ్గా చూసింది. అదేమీ గమనించనట్టే ఎలాంటి ఉపోద్ఘాతమూ లేకుండా నెమ్మదిగా మొదలుపెట్టాడు.

'అక్కయ్య మళ్లీ ఎప్పటికో కానీ రాదు. నేను చదుకువునే రోజుల్లో వాళ్లింటికి వెళ్లినప్పుడల్లా బట్టలు కుట్టించేది. అక్కయ్యకయినా యింకా ఎవరున్నారని? అన్నయినా తమ్ముడయినా నేనే కదా ? ఆడబడుచులకి పుట్టింటిమీద ఆశ వుంటుంది అంటారు. రేపు నువ్వు వెళితే మీ అమ్మావాళ్లు చీరలూ అవీ పెట్టరూ? అక్కయ్యల మంచీ చెడూ చూడటానికి అమ్మ ఎటూ లేదు. అన్నీ మనమే చూడాలి మరి...' ఆ ఉపోద్ఘాతం అంతా ఎందుకో అర్థమయ్యింది లలితకి. గభాల్న లేచి పర్సులో వున్న జీతం అంతా తీసి భర్త చేతిలో పెట్టింది.

సుధాకర్ తృప్తిగా చూసాడు 'బస్‌కి వాటికీ కావాలి కదూ?' అంటూ పదిహేను రూపాయలు తీసి లలిత పర్సులో వేసి తనే వెళ్లి డ్రాయరులో పెట్టాడు. 'ఎంతయినా చదువుకున్నవాళ్లకీ చదువుకోని వాళ్లకు చాలా తేడా వుంటుంది. అదే పార్వతి అయితే ఎంత గొడవ చేసేదో! పోయినసారి అక్కయ్య వచ్చినప్పుడు చేతిలో డబ్బులేక మంచి జాకెటు బట్ట ఒకటి తీసుకుంటేనే నాతో పోట్లాడింది. పదిరూపాయలు పెట్టి ఒక జాకెటుముక్క కొనటానికి లక్షాధికార్లు ఆఫీసర్లు అంటూ తనకీ ఒకటి తీసుకోమని పేచీ పెట్టింది. నువ్వేమో నీ సంపాదనలో పైసా వుంచుకోకుండా అంతా నా చేతుల్లో పెడుతున్నావు. నిజంగా ఈ యింటికి రావలసినదానివి కాదు లలితా. నా అదృష్టం నీ రూపంలో యిలా వెతుక్కుంటూ వచ్చింది......'

— ఆ పొగడ్తలకి పొంగి పోలేదు లలిత. తన మంచితనం చెప్పాలంటే పార్వతి చెడ్డతనం అంతా వర్ణించాలా ? చచ్చిపోయిన ఆవిడని నిందిస్తే తనకేం సంతోషం ? తనని చుట్టివేసిన అతని చేతులను తొలగిస్తూ 'నాకేం బావుండలేదు. చాలా విసుగ్గా వుంది' అంది.

'తలనొప్పి వచ్చింది. అవునా ? యిందాకటినుండీ అదోలావుంటే అప్పుడే అనుకున్నాను. టేబ్‌లెటు యిస్తానుండు' అంటూ లేవబోయాడు.

'నా కేనొప్పి లేదు. నిజం. నన్ను మాట్లాడించకండి. నాకు మనసంతా అదోలా వుంది. నన్ను పడుకోనివ్వండి' దాచాలన్నా దాగని చిరాకు ఆ మాటల్లో తొంగి చూసింది. తన అసంతృప్తినీ బాధనీ కనపడనీయకూడదని కళ్లు మూసుకుంది.

'ఈవారంలో మీ అమ్మావాళ్లదగ్గర నుండీ ఉత్తరం రాలేదు కదూ? బెంగగా వుందా? లతని సెలవులలో తప్పకుండా రమ్మని వ్రాయి. కొన్ని తనకీ మార్పు వుంటుంది కొత్త ఊరు చూస్తుంది. నీకూ బెంగ తగ్గి తృప్తిగా వుంటుంది.'

రెండు కన్నీటి బిందువులు జారి చెంపలమీద పడ్డాయి. నెమ్మదిగా ప్రక్కకి తిరిగి పడుకుని కళ్లు తుడుచుకుంది లలిత.

అమ్మా వాళ్లమీద బెంగతోనా తనలా వుంది? ఎంత చక్కగా కల్పించారు? మనసులో ఒకటి వుంచుకుని పైకి మరోలా మాట్లాడుతూ కూడా ఆప్యాయతగా ఎలా వుండగలరో! ఏమీ జరగనట్టే

వింతబుద్ధిగా దగ్గరికి తీసుకుంటున్నారు? భగవాన్! ఏం మనుష్యులో! ఆలోచనల మధ్య ఎప్పుడో నిద్రపోయింది.

మరుసటి రోజు సాయంత్రం ఆఫీసు నుండి లలిత వచ్చేసరికే సుధాకర్ యింట్లో వున్నాడు. 'అక్కయ్యకి పిల్లలకి బట్టలు తీసుకోవాలి. త్వరగా కానివ్వు' అన్నాడు హడావుడి చేస్తూ.

'వంటచెయ్యాలి కదా మీరు వెళ్ళి రండి' అంది లలిత ముభావంగా.

'నువ్వు ఏ ఆఫీసరువో అయితే వందలు సంపాదించుకుంటూంటే అట్లాగే నువ్వు ఏం పెట్టినా మురిపెంగా తీసుకునే వాళ్ళం. నీదేమో చిన్న ఉద్యోగం ఆవిడకూడా సంపాదిస్తూ వుంటె. యిప్పుడీ చీరెలూ సారెలూ పెట్టకపోతే ఏంరా ?' అంది జానకి. ఆ మాటల్లో నిష్ఠూరం అర్థమయ్యింది లలితకి.

'అక్కయ్య ఏమనుకుంటుంది ? తనకి బట్టలు పెట్టటం యిష్టం లేకనే నువ్వు రావటం లేదని అనుకోదూ ?' మందలింపుగా అన్నాడు.

అప్పటికీ లలిత మాట్లాడలేదు. 'నిజంగానే నీ సంపాదనతో వాళ్ళకి పెట్టటం యిష్టం లేదు నీకు. ఆ మాట ముఖావ చెప్పేయరాదూ? నీ డబ్బు నువ్వే దాచుకో. నా వాళ్ళ నేను పెట్టే వాటికోసం ఆశపడి రాలేదు' జేబులో నుండి పర్సుతీసి టేబుల్ మీద విసిరేసాడు.

'రెండు రోజులుండి పోయేదాన్ని. నా గురించి మీరిద్దరూ పోట్లాడుకోవటం దేనికిరా?' గది బయట నుండే కేక వేసింది జానకి.

లలిత మారు మాట్లాడకుండా లేచి ముఖం కడుక్కుని బొట్టు పెట్టుకుంది. అప్పటికే తయారయ్యి పిల్లలని ముస్తాబు చేసి కూర్చున్న జానకి గొణుక్కుంటూ అయిష్టంగానే బయలుదేరింది.

'ఈ బొమ్మ తమాషాగా వుందిరా సుధా. మా పాపకి కొంటే బావుంటుంది. ఎంతవుతుంతో? ఆ బొమ్మ చూడరా. ఎక్కువ ధర కాదనుకుంటాను. చిన్న వెధవ ముచ్చట పడుతున్నాడు. వెధవది డబ్బులు తీసుకుని రావటం మరిచి పోయాను. ఈ పిల్లలు తోచనిస్తేనా?' అంటూ కావలసినవన్నీ కొనిపించుకుంది.



'ఈ సారి హైద్రాబాద్ వెళ్లినప్పుడు పిల్లలందరికీ మంచివి రెడీమేడ్ బట్టలు తీసుకువస్తానంటారు. ఏమిటో రావటమే పడటం లేదు ఆయనకి. ఎంతయినా యిక్కడ వున్నంత అందంగా అక్కడ వుండవు' అని జానకి పెదవి విరుస్తున్నా వినిపించుకోకుండా 'ఈ బట్ట బావుందక్కా. మగ పిల్లలిద్దరికీ తీసుకుంటే బావుంటుంది.' అంటూ చింపిస్తున్న సుధాకర్‌ని చూస్తూ వుంటే ఏదో నాటికలో అతి తెలివిగా మాట్లాడుతూ ఒకరిని మించి మరొకరు నటించిన రెండు పాత్రలు గుర్తుకి వచ్చాయి లలితకి.

'ఈ రోజుల్లో ముప్ఫైరూపాయలన్నా లేందే చీరలేం వస్తున్నాయి సార్? పెట్టుబడికా అలా చెప్పండి. ఎనభై రూపాయలలో ధర్మవరం చీరలు చూస్తారా? పోనీ సింపుల్‌గా ఫస్ట్‌క్లాస్‌గా వుంటాయి. జపాన్ నైలెక్స్ లేటెస్ట్ ఫాషన్. అరవై రూపాయలే సార్...' బట్టల కొట్టులో గుమస్తా చీరలు గుట్టలుగా పడవేస్తూ వర్ణిస్తున్నాడు.

'ఏమంటావ్' అన్నట్టు భార్య ముఖంలోకి చూసాడు సుధాకర్. తనేమీ పట్టించుకోదలచుకో లేదు అన్నట్టు ముఖం ప్రక్కకి తిప్పేసుకుంది లలిత. జానకి అంతా చూసీ చూడనట్టే ప్రక్కన మరెవరికో చూపిస్తున్న పట్టు చీరలని చూస్తోంది.

లలిత

యిందాక చూపించినవి కాకుండా ముప్పయి రూపాయలలో లేటెస్ట్‌వి యింకా ఏం వచ్చాయో చూపించు' ఆడవాళ్లిద్దరూ మాట్లాడక పోవటంతో యింకా తప్పదని తనే కల్పించుకున్నాడు.

'నీకే రంగు బావుంటుందో చూడక్కా' ఒకే డిజైను అయిదు రంగులలో వున్న చీరలని చూస్తూ అన్నాడు సుధాకర్.

జానకి గుట్టగా పడివున్న చీరలన్నీ మరోసారి పరీక్షగా చూసి చివరికి తమ్ముడు చూపించిన వాటిలో తనకి యిష్టమైన ఎరుపు రంగుచీర తీసుకుంది.

'మీకేం కావాలమ్మా? యిలాటిదే యింకోటి పేక్ చేయమంటారా?' మేచింగ్ జాకెటు చించుతూ అడిగాడు గుమస్తా.

'గౌనుకి గుడ్డలు చూపించు' ముక్తసరిగా అంది లలిత.

జానకి కూతురికి నలుపు రంగులో తీసుకుంది. లేత గులాబీ రంగు మీద సన్నని చుక్కలతో అందంగా వున్న ఆ బట్టని మున్నికి కూడా తీసుకుందామనుకుంది లలిత.

అది గ్రహించి 'యిప్పుడెందుకు? తర్వాత తీసుకుందాం' అన్నాడు సుధాకర్ నెమ్మదిగా.

లలిత మౌనంగా తల ఊపింది.

'అదేమిటి? తను చీర కొనుక్కోక పోతే మానె పిల్లలకి గౌను గుడ్డ కొంటేనే అయిపోతుందా?' బిల్లు లెఖ్ఖ చూసుకుంటున్న తమ్ముడి చెవిలో గొణిగింది జానకి.

యింటికి రాగానే బట్టలు మార్చి వంట ప్రయత్నం ప్రారంభించింది లలిత. తమ్ముడు కొన్న బట్టలని ప్రక్కింటావిడకి చూపిస్తూ మరదలికి వినపడేలా అంది 'వాడి సరదా కొద్దీ పెట్టాడు కానీ రేపు వాళ్లిద్దరూ మా యింటికి వచ్చినప్పుడు మాకు వున్న దానిలో చూసి మేము పెట్టమా? ఏదో యిచ్చి పుచ్చుకోవడాలు అదో వేడుక'

మొదటిసారి తమ్ముడి పెళ్లికి బట్టలు కుట్టించుకోమని పంచరూపాయలు చదివించటం రెండవసారి సమయానికి చేతిలో లేక ఓ పాతిక యివ్వటం గురించి వచ్చిన రెండురోజుల్లో పదిసార్లయినా జానకి చెప్పటం గుర్తుకి వచ్చి నీరసంగా నవ్వుకుంది లలిత.

* * *


జానకి వెళ్లిపోయింది.

కొత్త కాపురంలో కలతలూ మనస్పర్థలూ లేపి వెళ్లింది ఆడపడుచు మాటలు శూలాల్లా గుచ్చుకుంటున్నట్టే బాధ పడింది లలిత చాలా రోజులవరకూ.

యింట్లో ఎలాంటి సాధింపులూ గొడవా లేదు. పిల్లల రణగొణ ధ్వని లేదు. వాన వెలిసినంత ప్రశాంతంగా వుంది.

యింట్లో సామాను ఒక్కటీ వుండవలసిన స్థానంలో లేవు. గోడలకున్న క్యాలెండర్లని కుర్చీలు వేసుకుని ఎక్కి మరీ చించారు జానకి పిల్లలు. దిళ్లూ దుప్పట్లూ విపరీతంగా మాసాయి. చేతులు ముక్కూ తుడుచుకోవటానికి బొట్టూ కాటుకా పులుమటానికి ఉపయోగపడిన డోరు కర్టెన్ రకరకాల మాసికలతో నిండి వుంది. యిల్లంతా సర్దుకోవటంతోనే రెండవ శనివారం గడిచిపోయింది.

ఆదివారం పని త్వరగా ముగించుకుని విశ్రాంతి తీసుకోవాలని కరువుతీరా నిద్రపోవాలనీ ఉదయమే వంట ప్రారంభించింది లలిత. మధ్యాహ్నం భోజనాలయ్యే



వరికి సుధాకర్ స్నేహితులు వచ్చారు.

భర్త పురమాయింపు మీద వాళ్ళకి టిఫినూ కాఫీలు అందించే ప్రయత్నంలో తిరిగి వంటగదిలోకి వెళుతూ పూర్వం 'వంటింటి కుందేలు' అని స్త్రీని ఎందు కనేవారో ఆలోచిస్తూ నిట్టూర్చింది లలిత.

'ఏమిటో లలితా. అనుకున్నవేవీ జరగటం లేదు. బాంక్ ఎక్కౌంట్ ఓపెన్ చేద్దామనుకున్నాను. అది లేకపోగా శేఖర్‌కి కూడా డబ్బు తిరిగి యివ్వలేకపోయాను. వాడు కనుక సరిపోయింది. యింకొకళ్ళయితే ఎంత ఒత్తిడి చేసేవారో! సరే కానీ సిగరెట్టుకి కూడా లేవు. రెండురూపాయ లుంటే యివ్వు' అన్నాడు ఖాళీ పర్సు చూపిస్తూ.

నెలాఖరు అంటే యిలాగే వుంటుంది కాబోలు అనుకుంటు లలిత. తన దగ్గ రున్న మూడురూపాయలలో భర్తకి రెండు యిచ్చింది.

ఫస్టు తర్వాత 'యింటి యజమాని రేపు ఉదయం వస్తాడేమో. నువ్విస్తావా లలితా' అని అర్థవంతంగా అడుగుతున్న సుధాకర్ ముఖంలోకి ఒకసారి చూసి పర్సు తీసి అతని చేతిలో పెట్టింది.

'బస్ పాస్ తప్ప నీకేం ఖర్చు ఉండ వుగా' అంటూ పన్నెండు రూపాయలు లలిత పర్సులో వుంచి మిగతావి జేబులో వేసుకున్నాడు.

యిలా ఖర్చు చేసాను అని సుధాకర్ చెప్పలేదు. అతను చెప్పనిదే తనెందుకు అడగాలని లలిత అడగనూలేదు.

నెల చివరలో ఏదో అవసరంకొద్దీ

అయిదు రూపాయలు కావాలని అడిగింది. 'సారీ. రూపాయే వుంది. ఫస్ట్‌కి తీసుకుందువుగానిలే' అన్నాడు.

అర్థం కానట్టు చూసింది లలిత.

'పోయిన నెలలో ఎంత ఖర్చు అయిందనుకున్నావు? కిరాణా షాపులో డాల్డా అవీ కావాలంటే అప్పు చేసాను. ఆ బాకీ తీర్చాను. మొన్న మా ఫ్రెండ్‌కి ఓన్నరు యిచ్చాను. ఎంతయ్యిందో తెలుసా...'

లలిత వినిపించుకోకుండా వెళ్ళిపోయింది. యింటిపని ఆఫీసు పనితో క్షణం విశ్రాంతి లేకుండా తను పడే కష్టం అంతా వ్యర్థమైపోతోంది. యిద్దరూ కలిసి సంపాదిస్తున్నప్పుడు ఒకరితో ఒకరు సంప్రదించుకుని ఖర్చు పెట్టనవసరంలేదా? కావాలంటే తను ఖర్చు చేయలేదూ? స్నేహితులకి ఓన్నర్లు పేకాటలో డబ్బు పోగొట్టుకోవటం, సినిమాలూ హోటళ్ళూ—డబ్బెలా ఖర్చయిపోతోందో తను ఊహించుకోగలదు. ఆ మాటే పైకి అంటే అతనెన్ని అర్థాలు తెస్తాడో— లోలోపల బాధపడి ఊరుకుంది.

ఆ వారంలోనే మూడో ఆడపడుచు ఉత్తరం వ్రాసింది. 'మా మామగారికి ఆరోగ్యం బాగుండటంలేదు. పెద్ద డాక్టర్లకి చూపించమంటున్నారు. మీ బావగారూ నేనూ ఆయన్ని తీసుకుని వస్తున్నాం' అంటూ.

తన బ్రతుకంతా ఆడపడుచుల రాకపోకలతోనే సరిపోతుందేమో అనిపించింది లలితకి.

పెళ్ళి కాకపూర్వం ఏ వదినగారయినా ఆడబిడ్డలకి భర్త పెట్టేస్తున్నాడని బాధపడుతూ వుంటే ఆవిడని ఎంతయినా విమర్శించేది లలిత. మధ్యలో వచ్చిన భార్యకోసం చిన్నతనంనుండీ పెంచుకున్న మమతలని వదులుకుని కన్నవారికీ తోడబుట్టినవారికీ దూరమవ్వాలా—భర్త? తన వాళ్ళంటే తనకెంత అపేక్ష వుంటుందో అతనికీ అంతే వుండదూ? అనుకునేది.

అనుభవంలోకి వచ్చేసరికి 'ఈవిడ ఏరకం మనిషో? యింకా ఎన్ని మాటలు అని పోతుందో' అనుకుంది దిగులుగా.

సావిత్రి భర్తా మామగారూ కూడా రావటంతో మర్యాదలూ అవీ ఘనంగా చేయవలసి వచ్చింది. హడావుడి పడుతూ వంట చేస్తున్న లలిత దగ్గరికి వచ్చి 'మా మామగారు అన్నం తినరు వదినా. ఆయనకి కావలసినవి నేను చూసుకుంటానులే' అంటూ చనువుగా పనిలో సహాయం చేస్తూ మాట్లాడుతూ కూర్చున్న ఆడబడుచుని చూసి తేలికగా ఊపిరి పీల్చుకుంది లలిత.

మర్నాడు ఉదయమే ముసలాయన్ని హాస్పిటల్‌కి తీసుకుని వెళ్ళారు. డాక్టర్ చెప్పటంతో అడ్మిట్‌చేసి కావలసినవి అమర్చి తిరిగి వచ్చారు.

సావిత్రి మున్ని బాబ్జీల పనులు పైపనులూ అన్నీ తనే చేసేది. ఉదయం వంటలో చాలామట్టుకూ సహాయం చేసేది. లలిత వారించినా వినకుండా సాయంకాలం లలిత వచ్చేసరికి వంట సగం అయిపోయేది. ఆవిడ వున్న నాలుగు రోజులూ లలితకి ఎంతో హాయిగా అనిపించింది. కలుపుగోలుగా మాట్లాడుతూ సరదాగా నవ్వుతూ నవ్విస్తూ వుండే సావిత్రి ఎంతో నచ్చింది. జానకిలా అరుణలా ఆడపడుచులమన్న గర్వం, ఎవరికోసం చేసిపెడతావన్నట్టు ధీమాగా అధికారాలు చెలాయించటం సావిత్రిలో లేవు. ఎప్పటినుండో పరిచయం వున్న స్నేహితురాలిలా ఆప్యాయతగా మసిలేది. ఆడపడుచులందరూ యిలా వుంటే ఎంత బాగుంటుందీ! అనుకుంది లలిత.

'నువ్వు మరోలా అనుకోవద్దు వదినా. యిద్దరు సంపాదిస్తున్నారు. ఏం చేస్తున్నారు? కొత్తగా సామానూ కొనలేదు. నువ్వు చీరలూ అవీ కొనుక్కున్నట్టూ లేదు. మరి ఏమవుతోంది డబ్బంతా? వచ్చిన వాళ్ళందరికీ చీరెలూ సారెలూ పెట్టటానికి బట్టలుకొట్టు వుందా? కాలంతోపాటె మారాలి వదినా. యింటికి వచ్చిన వాళ్ళకి కలిగిన దానిలో పెడితే చాలు. అన్నయ్య అసలే ఖర్చుదారి. నువ్వే జాగ్రత్తగా వుండాలి. నెలవారీగా చిట్టీలూ అవీ కడితే కొంత సామాను ఏర్పడుతుంది. యిట్లా వచ్చినదంతా ఏనెల కానెల ఖర్చు చేసేస్తే ఎలా? యిదివరకే తన వక్కడిజీతంతో అన్నయ్య సంసారాన్ని పోషించలేడూ...' మృదువుగా చెబుతున్న ఆడపడుచుని కృతజ్ఞతగా చూసింది.

'మీ అన్నయ్య సంగతి నాకంటే మీకే బాగా తెలుసు సావిత్రీ. నేను ఎన్నని చెబుతాను? తనే తెలుసుకోవాలి కాని' చెప్పిచెప్పలేక, చెప్పకుండానూ వుండలేక అంది లలిత.

'నువ్వు మెత్తగా వూరుకున్నావంటే లాభంలేదు వదినా. యిది నీ సంసారం. నువ్వు చక్కదిద్దుకోవాలి. ఎవరేమనుకుంటే నీకెందుకు? నీ జీతం అందగానే బాంక్‌లో వేసెయ్యి. అన్నయ్య చేసే ప్రతి ఖర్చు అడిగి కాగితంమీద వ్రాసి అందులో అనవసరమైనవి ఎత్తిచూపించు. వాటిని యింకా ముందు తగ్గించుకుని జాగ్రత్తగా వుండటం నేర్చుకుంటాడు. అవసరమైతే అప్పుడు నీ డబ్బు వాడు. అంతేకాని అన్నయ్య ఏమనుకుంటాడో అని నువ్వు యిచ్చి చేతిలో వుందని జల్సాగా ఖర్చుపెడితే నువ్విలా లెక్కలు ముక్కలు చేసుకోవటం దేనికి?' అంది.

అయిదవ రోజునే పిల్లలని వదిలి పెట్టి వచ్చానంటూ ప్రయాణం అయ్యింది సావిత్రి. 'మా మామగారి బాధ్య కూడా మీమీదే పడుతున్నందుకు నాకెంతో బాధగా వుంది వదినా. నీ పనే నీకు సరిపోతుంది. యింకా ఉదయం ఆయనకి కావలసినవికూడా ఎక్కడ చేస్తావు? మా మామగారి విధవ చెల్లెలు ఒకావిడ వుంది. ఆవిడని తీసుకుని వచ్చి ఆస్పత్రి దగ్గర్లో ఒక గది మాట్లాడితే ఆయన బాధ్యత అంతా చూసుకునేది. ఆవిడ రాదు అంటారేకాని ఖర్చు ఎక్కువై పోతుందని భయం ఆయనకి. మా బావగారేమీ పట్టించుకోరు. యిప్పటికే చాలా అయ్యిందని లెక్క చూసుకుని భయపడుతున్నారు. ఏమిటో ఈ మనుషులు! అసలే మధ్యతరగతి వాళ్ళం. రోగాలు వచ్చినా చుట్టాలు వచ్చినా అప్పులు చేయవలసిందే' భర్తమీద విసుక్కుంటూ బాధపడుతూ వెళ్ళిపోయింది సావిత్రి.

తెల్లవారు ఝామునే లేచి ముసలాయన కోసం బార్లీ అదీ కాచి పంపటం మరొకపని అయ్యింది లలితకి. సావిత్రి

వెళుతూ వెళ్ళకి కావలసిన వాటికని చేతిలో పెట్టిన డబ్బుతో ముసలాయనకి అడిగినవి కొని బార్లీ తీసుకుని ఉదయమే వెళ్ళేవాడు సుధాకర్.

ఆ పని చాలదన్నట్టు ఆయన్ని పరామర్శించటానికి ముసలాయన తాలూకా బంధువులు ఒక్కొక్కరుగా సుధాకర్ యింటిని వెదుక్కుంటూ రావటం మొదలుపెట్టారు. అంతదూరంనుండీ వచ్చారు. మనం కావాలంటే మాత్రం వస్తారా ఏమిటి' అంటూ బడాయి కోసం అతి మర్యాదలు చేస్తూ లలిత చేత చేయించేవాడు.

యింటిని ముసలాయన పనీ చేయలేక సతమత మవుతూంటే యింకా అతిథుల కోసం పిండివంటలు ఎక్కడ వండి వార్చాలని విసుక్కునేది లలిత.

రేషన్ కార్డుమీద యిచ్చే బియ్యం చాలక స్నేహితులనీ తెలిసినవాళ్ళని అడిగి వాళ్ళ కార్డులమీద తెచ్చాడు. పంచదార రెట్టింపు ధర పెట్టి బ్లాక్‌లో కొనవలసి వచ్చింది. చిల్లర ఖర్చులు ఖాతా పెట్టి మరీ తెచ్చి ఘనంగా మర్యాదలు చేయించాడు.

పనీ—పనీ! యింట్లో, ఆఫీసులో పనిలో విసిగిపోయింది లలిత. పిల్లలకి జ్వరాలు, వాళ్ళ సపర్యలు, హాస్పిటలు చుట్టూ తిరగటం నీరసంతో విసిగిస్తున్న ఆ పసివాళ్ళని సముదాయించటం, వంట పని చేసుకుని వేళయిపోతోందని ఆఫీసుకి పరిగెత్తటం—అదే లోకం అయిపోయింది.

ఒంట్లో ఓపిక వున్నా లేకపోయినా యంత్రంలా పనులు చేసుకుని పోతూ యాంత్రికంగా రోజులు దొర్చి చేస్తున్న ఆ సమయంలో లత దగ్గరనుండీ ఉత్తరం వచ్చింది.

నిన్ను చూడాలని వుందక్కా. నిజం. చాలా బెంగగా వుంది. మా కాలేజీకి సెలవలు. తమ్ముడూ నేనూ వస్తున్నాం బావా నువ్వూ స్టేషన్‌కి వస్తారుగా? చెల్లాయిలూ చిన్న తమ్ముడూ నిన్ను చూడాలని గొడవ చేస్తున్నారు. నీ దగ్గరనుండి ఈ మధ్య మరీ ఆలస్యంగా వస్తున్నాయి ఉత్తరాలు. చాటుగా అమ్మ కళ్ళు తుడుచుకుంటోంది నిన్ను తలుచుకుని. నాన్నగారు ప్రతి చిన్న విషయానికీ నిన్ను ఉదాహరణగా చూపిస్తున్నారు. ఎటూ నేను వస్తున్నానుగా. మిగిలిన ఖబుర్లన్నీ సమక్షంలో.'

చెల్లెలు వ్రాసిన ఉత్తరాన్ని నాలుగు సార్లు చదువుకుంది లలిత. అందులో విశేషాలు ఏమీ లేవు. అయితే ఎంతో తృప్తి ఆనందం—ఆ ఉత్తరంలో కన్నతల్లినీ తోడబుట్టిన వారినీ అందరినీ చూసుకుంటూ సంతోషపడి పోయింది. కనీసం తండ్రి అయినా వీలు చేసుకుని ఒకసారి వచ్చి చూసి వెళ్ళకూడదా అని దిన్న బుచ్చుకున్న మనసు పట్టరాని ఆనందంతో గంతులు వేసింది.

యింటికి నన్నూనే పిల్లలిద్దరికీ చెప్పింది. 'లత ఎవలమ్మా' అని మున్ని ఆశ్చర్యంగా అడిగింది. తన అమాయకత్వానికి నవ్వుకుంది.

'పిన్ని వస్తుందమ్మా మనింటికి. మీతో ఆడుకోవటానికి ఒక మామయ్య కూడా వస్తున్నాడు'

'మామయ్యా?' మున్ని కళ్ళు పెద్దవి చేసుకుని చూసింది. 'మా లాము మామయ్యా అమ్మా? మరి మామయ్య నాకేం తెత్తాలమ్మా? కొత్త గౌనులు చాకలెత్తులు తెత్తాలా?' తన చిన్నారి బుర్రలో మామయ్య తాలూకా ఏర్పడుచుకున్న భావాలతో సంతోషపడి పోతూ ఎన్నో సందేహాలతో అడిగింది.

లలిత సాలోచనగా చూసింది. మున్ని తాతయ్యా అమ్మమ్మా వాళ్ళు సుధాకర్ రెండో పెళ్ళి చేసుకోవటంతో రాకపోకలు మానుకున్నారు. అంతకు పూర్వం పిల్లలని తీసుకుని వెళ్ళి కొన్ని రోజులుంచుకుని పంపించేవారు.


'మరి...తమ్ముళ్ళకి కూడా మామయ్య బొమ్మలు తెత్తాలా అమ్మా?' లలిత గడ్డం పట్టుకుని అనుమానంగా అడిగింది మున్ని.

'ఆ మామయ్య కాదమ్మా. యింకో కొత్త మామయ్య కొత్త పిన్ని వస్తారు' సమాధానం చెప్పి మంచంమీద వాలి పోయింది.

ఈ పాటికి నాన్నగారు ఆఫీసునుండి వచ్చేసి వుంటారు. అందరూ ఖబుర్లు చెప్పుకుంటూ కాఫీ తాగుతూ వుంటారు. ... లలిత కళ్ళు చెమ్మగిల్లాయి. ఎంతో కాలం అయిపోయినట్లుంది వాళ్ళందరినీ చూసి. తనేదో సుఖపడుతుందని ఆశ పడ్డారు. అమ్మకీ నాన్నగారికీ గుండెల మీద బరువు వదిలింది. తనని బాధ్యతలూ బరువులూ చుట్టూ ముట్టుకున్నాయి. వాటి బరువుకింద నలిగి పోవలసిందే తను!

* * *

రిక్షా దిగుతూనే ఎదురు వచ్చిన అక్కని వాటేసుకున్నంత పని చేసింది



లలిత

లిత. తమ్ముడిని ఆప్యాయంగా పలకరించి చెల్లెలు చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకుని వెళ్ళింది లలిత.

ఆ రాత్రి రెండు గంటల వరకూ యిద్దరూ చెప్పుకుంటూనే వున్నారు. ఈ మధ్య ఎన్నడూ లేనంత ఉత్సాహంగా చెల్లెలితో పాటు కేరింతలు కొడుతూ కులాసాగా మాట్లాడుతున్న భార్యని విస్మయంగా చూసాడు సుధాకర్.

ఆడవాళ్ళకి పుట్టింటి వాళ్ళమీద ఎంత అపేక్ష! నిద్రపోయేవరకూ వాళ్ళ కబుర్లేంటూ పడుకున్నాడు.

ఉదయం ఏనిమిది గంటలకి లత నిద్ర లేచేసరికి లలిత ఊపిరి పీల్చుకొనటానికి కూడా తీరికలేనంత పనిలో వుంది. చెల్లెలు లేవటం చూసి 'త్వరగా ముఖం కడుక్కుని రా. టిఫిన్ అరిపోతోంది' అని కేక వేసింది.

బద్ధకంగా లేచి వంటింటి గుమ్మంలో నిలబడింది లత. 'నిన్ను చూస్తుంటే నా కెంతో ఆశ్చర్యంగా వుంది అక్కా' అంది.

'తర్వాత తీరికగా ఆశ్చర్య పోదువు గానీలే చెల్లాయి. మంచిదానివి కదూ. ముందు ముఖం కడుక్కోసిరా. మళ్ళీ నాకు టైమ్ అయిపోతుంది. యింకా ఎక్కడపని అక్కడే వుంది' అంటూ మున్నిని స్నానానికి పిలిచింది.

ముఖం తుడుచుకుంటూ 'గుండూ. నువ్వు రామ్మా. నీకు నేను నీళ్ళు పోస్తాను' అంటూ కబుర్లు చెబుతూ బాబ్జిని స్నానానికి తీసుకుని వెళ్ళింది లత.

'హాయ్ మరదలు పిల్లా. ఏంటున్నా' అని కేకపెట్టాడు సుధాకర్.

'వినండి బావగారూ. భయమా? మున్నికి ఏం పేరు పెట్టావో విన లేదనుకుంటా. మీ రింకా అదృష్టవంతులు. పాపీలే అని మీకేపేరు పెట్టకుండా విడిచి పెట్టేసాను' అంది కిల కిలా నవ్వుతూ.

'ముందు టిఫిన్ తీసుకోవే' అని లలిత చెబుతున్నా వినిపించు కోకుండా అక్క చేతిలోనుండి దువ్వెన లాక్కుని 'పిల్లల పని నేను చూస్తాలే. నీ పని కానివ్వు' అంటు వాళ్ళకి కబుర్లు చెబుతూ దగ్గరికి తీసుకుని ముస్తాబు చేసింది.

'టైమయిపోతోంది లలితా. యింకా వడ్డించలేదూ?' సుధాకర్ విసుక్కున్నాడు.

కబుర్ల మధ్య లలితకి పని సాగటం లేదు. ఖంగారుగా టైం చూసింది.

'బావకి నేను వడ్డిస్తాలే అక్కా. నువ్వు స్నానం చేసిరా. నీకు కావటం లేదేమిటి టైమ్?' అంటూ లత గ్లాసులూ కంచులూ అందుకుంది.

బాత్‌రూమ్ ఖాళీలేక ఎందరు విసుక్కుంటున్నా తల్లి కొప్పుడినా పావుగంట దాటనిదే బయటకి వచ్చేది కాదు లలిత. అటువంటిది రెండు నిముషాలలో స్నానం పూర్తిచేసి వచ్చిన అక్కని విస్మయంగా చూసింది లత. అంతలోనే నవ్వేసింది. 'అదేమిటక్కా అంత ఖంగారు? యిస్త్రీలేని చీర కట్టుకున్నావేం?' అంటూ లలితకీ వడ్డించింది.

'ఆ ఉప్మా ఆరిపోతే చద్దన్నంలా వుంటుంది ముందు నువ్వు తిను' మాట మార్చేసింది లలిత.

'యిస్త్రీ చేసుకునే ఓపికా సమయమూ లేవు. చాకలి వదిపేను రోజులకి ఒకసారి వస్తాడు. అందుకని ఉతికిన చీరలని మడకపెట్టి పరుపుకింద పెట్టి అవే కట్టేసుకోవటం అలవాటు చేసుకుంది లలిత.


ఉప్మా ప్లేట్లో పెట్టుకుంది లత. గడియారం చూసుకుంటూ రెండు ముద్దలు ఎంగిలిపడి లేచింది లలిత. హడావుడిగా యిల్లూ పిల్లలూ అప్పగించి పరుగులాంటి నడకతో వెళ్ళుతున్న అక్కని జాలిగా చూస్తూ వుండిపోయింది.


సాయంకాలం లలిత వచ్చేసరికి పిల్లలకి స్నానాలు చేయించి అన్నం వండి కాఫీకాసి కూర చేస్తోంది లత. అమ్మ పంపిన కారప్పూస రవ్వలడ్డూ ప్లేట్లో పెట్టి మంచినీళ్ళు అందించి పగలంతా తమ్ముడూ తనూ పిల్లలతో ఎలా గడిపిందీ కబుర్లు చెబుతూంటే చెల్లెలి ఆప్యాయతకి లలిత కళ్ళు చెమర్చాయి. యింట్లో యివతలి పుల్లతీసి అవతల పెట్టమంటే ఎదురు తిరిగి పోట్లాటకి సిద్ధమయ్యే లత తన యింట్లో యింత పని చేస్తోంది. తన సవతి పిల్లలని కూడా లాలిస్తూ వాళ్ళ పనులని కూడా చూసుకుంటూ తనకి విశ్రాంతి నిస్తోంది.

స్వంత తమ్ముడి పిల్లలే అయినా ఏమీ పట్టనట్టే కూర్చునేది జానకి పిన్నది. పెంకిపిల్ల అనుకున్న లత బాధ్యత తెలిసినా దానిలా ఎంత తెలివిగా ప్రవర్తిస్తోంది!

'నీకు పరధ్యానం కూడా ఎక్కువయిందక్కా కాఫీ అరిపోతోంటే చూస్తూ కూర్చున్నావేమిటి? నేను చెబుతున్నది నీకంటే ఆగోడ చాలా శ్రద్ధగా వింటోంది' అంటూ నవ్వుతున్న చెల్లెలి నవ్వులో శ్రుతి కలిపింది లలితకూడా.

(ఇంకా వుంది)





గ్రంథం ఉపయోగం ఎంతవరకు?

బుసు వెంకటరమణయ్య

ధర్మపథం ——

ఏదైనా విషయం తెలుసుకొనుటకు ఆ విషయాన్ని తెలియజేసే గ్రంథం అవసరం. ఈ కాలంలో ప్రతి విషయానికీ సంబంధించిన పుస్తకాలను ఎన్నిటినో విద్యార్థులు సంపాదించుకోవలసి ఉంటున్నది.

ప్రాచీన కాలంలో లిఖిత రూపమైన గ్రంథాలు—మొట్ట మొదట లేనే లేవు. వేదశాస్త్రాలనూ, తదితర విషయాలనూ శిష్యులు గురుముఖతః నేర్చుకునేవారు. మహా ప్రతిభావంతులైన మహా మునులకు అన్ని విషయాలూ అవగతమై యుండేవి. ఆది కవి వాల్మీకి రామాయణాన్ని కుశలవులకు వినిపించేడు కాని పుస్తకాన్ని చదివించలేదు. కాని ఆ కాలం వేరు. ఈ కాలంలో గ్రంథాలు కావాలి. కావాలిగాని, ఎంతవరకూ కావాలి? అనేదే ప్రశ్న.

మనదేశంలో ప్రతిభావంతులకు లోపం లేదు. ఎందరో మహా మేధావులు ఏక సంథాగ్రాహులు ఉండేవారు, — ఉన్నారు కూడాను. ఒకసారి పుస్తకాన్ని చూస్తే చాలు. అదంతా వారికి కంఠస్థమయ్యేది. తు. చ. లు తప్పకుండా అప్పగించేవారు. ఈ విషయంలో పండితరాయల కథలు ప్రసిద్ధాలు. కొందరు అంత ప్రతిభావంతులు కాకపోయినా కొద్దిసార్లు గ్రంథం చదివి కంఠస్థం చేసుకునేవారు చాలామంది ఉన్నారు. సామాన్యమైన బుద్ధి కలవారు కూడా ప్రతిరోజూ చదువుతూ వుంటే ఒకటి రెండు నెలలకైనా గ్రంథం నోటికి వచ్చేస్తుంది. కంఠస్థం చెయ్యడమనేది శుద్ధ పాఠమని కొందరు అనుకోవచ్చు. కాని, గ్రంథం నోటికి వచ్చేసి—అర్థ జ్ఞానం కలిగిన తర్వాత దాని ప్రయోజనం అనుభవైక వేద్యం. ఇలా గ్రంథం కంఠస్థమైన తర్వాత దాని ప్రయోజనం మరి ఉండదు.

మన మిత్రులో, బంధువులో మనకి ఒక జాబు వ్రాసారనుకుందాం. ఆజాబును చదవగానే అందులోని విషయమంతా బోధపడుతుంది. తర్వాత ఆ జాబు చెత్త బుట్టలోకి వెళ్ళుతుంది. కాని, దాన్ని భద్రంగా వుంచి మళ్ళీ మళ్ళీ చదువుకోవడం వుండదు. విషయం తెలిసేటంతవరకే దాని అవసరం!

మనం బజారుకు వెళ్ళుతూ—ఏ వస్తువులు తేవలెనో జ్ఞాపకార్థం ఒక చీటీలో వ్రాసుకుంటాం. పది వస్తువులయితే—ఏవేవి తేవాలో పద్దు వ్రాసుకుంటాం. దాన్ని ఒకసారి చూచుకుని, దాన్ని మడతపెట్టి చొక్కా జేబులో పెట్టుకుంటాం. బజారుకు వెళ్ళాక వస్తువులు కొనడం ప్రారంభించి—వేటిని కొనాలో జ్ఞప్తికి తెచ్చుకుంటూ కొంటామే గాని, జేబులోనుంచి చీటీ తీసి చూచుకోవడం సాధారణంగా తటస్థించదు. ఇది అందరికీ అనుభవంలో వున్నదే!

గ్రంథాల సంగతి కూడా అంతే! వాటిలోని విషయం తెలుసుకునేటంత వరకే వాటి ఉపయోగం. ఆ తర్వాత అవి బీరువాలలో ఉండవలసిందే! అవన్నీ మనకు చక్కని మార్గాన్ని చూపుతాయి. ఎలా నడవాలో వివరిస్తాయి. అంతే కాని మన చెయ్యి పట్టుకుని ఆ మార్గంలో నడిపించవు. అలా నడుచుకునే బాధ్యత మనది. మొదట—నియమిత పద్ధతిలో నడుచుకోవడం కష్టంగానే తోచవచ్చును. పసిబిడ్డ మొదట్లో తప్పటడుగులు వేస్తున్నా అత్యల్ప కాలంలోనే నడవగల్గి వుండడం మనం చూస్తున్నాము. ఆ రీతినే గ్రంథాలు చూపిన మార్గంలో అడుగు పెడితే—కొంత కాలానికే ఆ మార్గాన్ని ధారాళంగా నడవగల శక్తి కలుగుతుంది. ●





ఎంకిగాడు సొంచాయించ బట్టిండు. 'పట్నంసూసి ఎన్నో దినాలు బితాయించిన్నె, ఇగ సొప్పుదంట్ల పొలెంల నైతె పంటలుభి ఎండ్కపోయిన్నె. గీడ బితాయించటం ముష్కిలైంది. పట్నంకి బోతె ఆడ ఎన్నోరకాల దందలు నడుస్తయి, ఏదిచేసినా దర్జగ బతకొచ్చు' అనుకున్నడు గాని అప్పట్ల పట్నం సూడనీకే ఇరువైదు రుపాలు సరిపోతె. గట్లైతె మరిగ దందలు సద్యాలంటె ఎంత పైకం కావాల్సుంటది?!'

'మాంవా ఏందో సొంచాయిస్తున్నవ్?' అన్నది నాగి ఆడికాడికొచ్చి.

'ఏంలేదే నాగి, ఈడ పంటలు ఎండ్క పోతున్నయి, ఇగ ఈడ దినం గడపటం ముష్కిలైద్ది. మరి పట్నంపొయ్యి ఏదైనా దంద సూస్తం అనుకుంటున్న. దానికి యాడలేదన్నా మూడొందల రుపాలు ఉండాలె. యాడికెల్లి తేవాలని సూస్తున్న' అన్నడు దాని సొయిగ సూస్తు.

నాగి ఎంకిగాడి మొహంలకి సూసింది. 'అడు ఎంత తెలివిపట్ల సొంచాయిస్తుండో' అనుకుంది. 'ఔను పంటలు ఎండ్కపైతే యాడికెల్లి దినాలె బువ్వ. పట్నంలనైతె ఎన్నోరకాల దందలు పడుస్తయంట. పట్నం పోడబోవాలంటె ఎంకిగాడ్ని బైతెల్లతియ్యాలె' అనుకుంది.

'మావా నీకు పైకం గిట్ల కావాలంటె ఎందుకంత గిదౌతా. నేను యాడికెల్లన్న తెస్తగద!' అంది ఆడి సెత్ల సెయ్యి ఏస్తు.

'యాడికెల్లే?' అడిగిండాడు జర్రంత జోషొచ్చెటాల్కి.

'నీ కెందుకు? నా కడియాలమ్మి తెస్త పైకం. బతకాలంటె పైకం కావాలె. అప్పుడు పట్నం బోవాలె, అడనైనా బతకాలె. ఏమంటవ్?' అడిగింది నాగి.

'ఔ. అనుకో' అన్నడాడు సొంచాయిస్తు.

'ఏందే గట్ల సిన్నబోతవ్? ఒకపారి పట్నం సూసొచ్చి నోడవు. రామిగాడ్ని కలుపుకొని, ఆడ ఏదైన దందగిట్ల సూస్కొని బతికితె బాగుంటది.' అన్నది ఆడ్ని సమ్జాయిస్తు.

'మరి కడియాలు మీ అయ్యమ్మ ఇచ్చినవి గద అవి అమ్మితె సచ్చిపోయిన ఆమె ఊకుంటదా?' అడిగిండాడు.

'ఊకోక సిగ కోరిగేస్తదా! సచ్చిన్న అయ్యమ్మ సూడొచ్చిందా నీ కెందుకు మువ్వ సరె అనరాదు.' అన్నది ఆడి బుజంపట్టి ఊపుకుంట.

'సరె.' అన్నడాడు కండవ సుట్టుకొని పుల్ల నములుకుంట బైటకి పడుస్తు.

నాగి మనసుల ఖుషీ ఎక్కువైంది. అది పట్నం, ఆడిదాక రైలుగాడిమీద పయనం, ఇవ్విటె గురించే ఎక్కువ సొంచాయించ బట్టింది. అది ఎంత సొంచాయించినా కడుపుల పేగులు బువ్వ కెద్యంగనె ఏసరు ఉడికెయ్యనీకి పొయ్యి కాడికి పోయింది.

* * *

నాగి, ఎంకిగాడు రైలెక్కి కూకునెటాల్కి రైలు ముందుకు ఉరక బట్టింది.

'మావా గుబులైతుందె' అన్నది నాగి ఆడి బుజంమీద సెయ్యివేసి.

'ఎహె గింత గుబులైతె ఎట్లగైద్ది? నేను పట్నంకి ఎంత దర్జగ పొయ్యి ఒచ్చిన్నో దెలుసా?' అన్నడాడు. బితా

యుంచిన దినాలు యాద్ సేసుకొని.

'ఏమొనె! ఏది గుండె బండనే,' అన్నది నాగి కిటికీల కెల్లి ఎనక్కురుకుతున్న పొలాలసొయిగ సూస్తు.

'ఇగో నాగో, నీకు ఎరకలేదు గాని నాకు రెలుదొర బాగ ఎరక, అయిన నాకాడికొచ్చి తిక్కట్లడిగి సూసిపోలేదు.' అన్నడాడు జర్ర మీసం దువ్వుకుంట.

'గట్లనా?' అని ముక్కున ఏలేసుకుంది నాగి.

ఇంతల తెల్లకోటు ఏసుకున్న ఒక దొరొచ్చి ఎంకిగాడ్ని తిక్కట్లడిగిండు. ఆడు కండువ ముడ్తలకెల్లి తీసి ఇచ్చిండు. ఆ దొర తిక్కట్లమీద 'దస్తకత్' సేసి మళ్ల ఇచ్చిపొయిండు. నాగి ఎంకిగాడ్ని సూసి బాగా మురిసిపోయింది. 'ఆదుండ బట్టే సరిపొయింది. ఆడికి రైలుదొర తెలుసు. అందుకె రైల్ల దర్జాగ బల్ల పీటలమీద కూకోపెట్టిండు.

రైల్ల జనం తొక్కుడు ఎక్కువైంది.

'కళ్లులేని కబోదిని బాబు, పైస ధర్మం సేయండి' అని ఒక బిచ్చగాడు రైలుడబ్బల పైకం అడుక్కోబట్టిండు.

నాగి మనసు నొచ్చింది. 'పాపం గుడ్డోడు ఆడికి ఎవరు పెడ్తారు బువ్వ. బగమంతుడు ఆడి కెంత అన్యాయం సేసిండు. ఆడు ఎంత కష్టపడ్తే బువ్వ దొరుకుద్ది?! ఆడ్ని అందరూ కసురుకునే ఒళ్లే'. ఆడు దగ్గరికి రాంగనే ఎంకిగాడి నడిగి ఆడిసేత్ల ఒక సిన్నపైస ఏసింది నాగి. ఆడు గట్లనే రైల్ల అందర్ని పైకం అడుకున్నడు. రైలు ఆగంగనె కళ్లుతెరచి పైకం లెక్కసూసుకొని రైలుదిగి ఎల్లిపొయిండు.

నాగి ఎర్రిమొగ మేసింది.

'మావా ఆడు కళ్లులేవని పైకం గిట్ల అడుక్కొని అంతైనాంక లెక్కసూసుకొని రైలుదిగిండు. అయితె ఆడికి కళ్లు ఉన్నయన్న మాట.' అన్నది నోరెల్లబెట్టి.

'అన్నీ గిట్లనే సేస్తరు దందలు. ఈడి కంటె తెలివిగ ఉంటయి పట్నంల దందలు,' అన్నాడు.

రైలు మూడు కురకబట్టింది.

'అం! మాడండి బాబు, ఇగో ఒక తాళం; ఒక చేతిగడియారం; ఒక బ్యాటరీలైటు అన్నిటికీ కలిసి పెట్టండి పాట. లాభం రాకుంటె దువ్వెన దబ్బురుది, కమీషన్‌గా ఇస్తాను' అన్నడొక్కడు మూడు సామానులని సేతుల పట్టుకోని.

ఎంకిగాడు నాగి ఆడిసొయిగ సూసిండ్రు.

'మొదటిపాట రూపాయి బాబు, ఒకే ఒక్కరూపాయి, ఒన్ల వన్‌రుపీస్ బాబు, భయం అఖల్లేదు ఫస్ట్‌క్లాస్ 'మాల్' బాబు. పదిరుపాల మాలు ఏక్ రుపియా, పాడండి బాబూ పాట' ఆడ ఒర్ల మురు జేసిండు.

ఇంతల నడిపికెల్లి ఒక మడిసి 'రుపాయి ఆఠానా' అన్నడు పెద్దంగా.

'రుపాయి ఆఠానా బాబు, గిట్టకుంటె దువ్వెన కమీషన్, పాడండి బాబు, ఒక తాళం అమరీకాది, ఒకబ్యాటరీ లండన్‌ది ఒక గడియారం స్విస్‌ది. అన్ని కలిసి రూపాయి ఆఠానే బాబు'

ఆడి మత్లబేందో, ఆడు ఒర్లేదేందో ఎంకిగాడికి నాగికి అంతే బట్టలేదు.

ఇగ ఎంకిగాడు పక్కన కూసున్నాయి నని అడిగిండు. 'ఆడు సెప్పేది ఏందని?' పక్కనున్న పెద్దమడిసి గిట్ల ఎరక బర్చిండు.

'దాన్ని 'హరాజ్' అంటరు, లేదా 'వేలం' అంటరు. ఆమూడు సామాన్‌లకు రుపాయి ధర కట్టిండు ఆడు. ఇంకొకడికి అది రుపాయిఆఠానా పెట్టినా దండగ లేదనిపిస్తె ఆడు రుపాయి ఆఠానా అంటడు. నీకు రొండు రుపాయిలు పెట్టినా దండగ లేదనిపిస్తె నువ్వు రొండు రుపాలు పాడ్తవు. ఇంకొకడు రొండు రుపాల ఆఠాన అంటడు. గట్ల పాటను పెంచుతరు. ఎవరు ఎక్కువ పైకం పాడ్తరో ఆరికి పైకం తీసుకొని సామాన్ ఇస్తడు. ఇగ ఎంతపాడినా ఆడికే నష్టం ఒస్తదంటె ఆడు సామాన్ ఇయ్యడు. ఏదైన కమీషన్ ఇస్తడు, ఇగో ఇప్పుడు దువ్వెన ఇస్తనన్నడు గద? గట్లనే అనుకో' అని ఎరక పర్చిండు.

'గట్లనా!!' అని నాగి ఎంకి ఇద్దరు ఆడి సామాన్‌సొయిగ సూసిండ్రు.

'ఒక అమరీకా తాళం, ఒక లండన్ బ్యాటరీ, ఒకస్విస్ చేతిగడియారం అన్నీ రుపాయి ఆఠానా బాబు పాట ఇంకా పాడండి బాబు!' అన్నాడు ఆడు అందరి సొయిగ సూస్తు.

'మావా నువ్వు రొండు అనవే' అన్నది నాగి ఆడి సెవుల.

'రెండు రుపాల్.' అన్నాడు ఎంకిగాడు పెద్దంగ.

'రెండు రుపాయిలు బాబు, రెండు రూపాయిలు' అనబట్టిండు ఆడు.

'రొండు రుపాల ఆఠానా.' అన్నడొకడు పెద్దంగ.

'రెండు రుపాయిల ఆఠానా..., రెండు రుపాయిల ఆఠానా.'

ఆడు ఎంత ఒర్లినా ఎవ్వరు పైకం పెట్టకుండ ఊకెనే కూకున్నరు.

ఇగ ఆడు అరవటం ఆపిండు. 'రెండున్నర. ఇంతవరకు రెండున్నర నష్టం బాబు. కమీషన్ ఇస్తాను రుపాయిలు సూపండి' అన్నడాడు పెద్దంగ.

అందరితో ఎంకిగాడు ఐదురుపాల కాగితం సూపిండు. ఆడు ఒక అబ్బరి దువ్వెన ఎంకిగాడికి ఊకెనే ఎప్పటికి ఇచ్చేసిండు. ఇగ ఎంకి నాగి ఎంతో ఖుషైండ్రు.

'బాబు, ఇదిగో ఇప్పుడీ చేతి గడియారం' అని ఒక పెద్ద సేతి గడియారం తీసి సూపిండు.

ఎంకిగాడికి జోషొచ్చింది. 'నాలుగు రుపాయి' అన్నడు మట్ట కండువలకెల్లి పీకి నోట్ల పెట్టుంట.

'నాలుగు రుపాయిలు బాబు.' ఆడా పెద్దంగ ఒర్ల బట్టిండు.

ఇగ అందరు ఎంకిగాన్నే సూడబట్టిరి ఎర్రిమొగాలేసుకొని. అందరూ తననే సూస్తున్నాల్క ఎంకన్నకు ఖుషి అయింది. నాగి మావ గొప్పదనానికి మురిసి ముక్కు నేలు ఏసుకుంది.

ఇగ ఎవ్వరూ పాట పెంచలేదు.

'పైకం సూపండి.' అన్నడు పాటగాడు.

ఎంకన్న దర్జాగ పైకం తీసి సూపిండు. ఆడా పైకం తీస్కొని అందరికీ సూపి జేబుల ఏస్కోని గడియారం ఇచ్చి

ఎంకిగాడి దందాలు

మూట ముల్లె కట్టుకొని స్టేషన్‌ల దిగి ఎల్లిపొయ్యేటాలికి ఎంకన్న ఎర్రిమొగ మేసిండు.

నాగి ఎంకిగాడి సేతులకెల్లి గడారం గుంజుకొని సూసింది. 'అబ్బ భలె' అనుకుంది దాన్ని సూసి.

పక్క మున్న పెద్ద మడిసి గడారం సేత్లకి తీసుకొని సూసి 'ఇగో ఇది నకిలీది, గిదే పట్నంల నైతె పది పైసలకే ఒస్తది. గిది నడవదు.' అని సెప్పిండు.

ఇగ ఎంకిగాడు, నాగి ఎర్రి మొగాలు ఏసిండ్రు.

రైలు ముందు కురకబట్టింది.

'దున్యల గిట్ల అనేకంగ దోఖలు జరుగుతై, అన్ని ఎరక జేసుకుని మసిలితెనే మనిసి. ఏదైనా దీస్కునే ముందు జర్ర సొంచాయించాలె.' అన్నాడు పక్కన కూసున్నాయన.

'ఛా' అనిపించింది ఎంకిగాడికి. అయినా ఐదు రుపాలు పోయినందుకు ఆడి పానం నొచ్చింది.

నాగి మాత్రం ఐదు రూపాలకు కొన్న పది పైసల గడారాన్ని సేతి కెక్కించింది.

పట్నంల రైలు ఆగెటాలికి పొద్దుగూకింది. ఇగ సామానంత లెక్క సూసుకొని ఇద్దరు నెత్తి కెత్తుకొని నడవ బట్టిండ్రు. 'యాడ్కి పోవాలె?' అని.

ఇద్దరు సామానోకాడ దించిండ్రు.

'యాడ్కి బోవాలమ్మా?' అడిగిండో రిచ్చాయిన నాగిని.

'పట్నం.' అన్నది నాగి.

'పట్నంల యాడ్కి?' అన్నాడా రిచ్చాయిన.

'మా రామిగాడింటికి.' అంది నాగి.

ఆడి పానం ఇసిగింది. 'అదేనమ్మా పట్నంల యాడ?' అన్నడాడు ఎంకన్న సాయిగా చూస్తు.

'పట్నంలో శాలిబండ.' అన్నడాడు.

'శాలిబండకా? వస్త పదుండ్రి.' అన్నడాడు.

'ఏం దీస్కుంటవ్?' అడిగిండు ఎంకిగాడు.

'అడ్డై రుపయ్ ఇయ్యి.'

'అంతే?' అడిగింది నాగి.

'రెండు రుపాల ఆణాన.' అన్నడాడు.

'ఆర్ని అక్క అంటెందుకు?' అన్నాడు ఎంకిగాడు.

'అరె శాలిబండంటె ఊదున్నాది, చార్‌మినార్ దాటి పోవాలె.' అన్నడాడు.

'ఇగో మా రామిగాడు కూడ రిచ్చోడె, ఆడెంత ఇయ్యమంటె అంత ఇస్తం. ఏమంటావ్?' అడిగిండు ఎంకి.

'సరె కూకొ.' అన్నాడా రిచ్చాయిన ఒక రిచ్చబండి తెచ్చి.

నాగి, ఎంకిగాడు రిచ్చబండి ఎక్కిండ్రు.

నాగి రిచ్చల కూకొని రిచ్చను సూడబట్టింది. రిచ్చబండి సర్రుమ ముందుకు జారుకుంట ఉరకబట్టింది.

నాగికి ఏదో కొత్త దునియలకి పోతున్నట్లయింది. రంగుల దీపాలు. పెద్ద పెద్ద భవంతులు. ఇగ ఇవ్వి ఎంతదూరం పోయినా ఐపోతానే లేవు. గిట్ల రొస్తవంటి భవంతులు సూసుకుంట పోబట్టిండ్రు.


చార్‌మినార్ జేరంగనె ఆడికెల్లి శాలిబండకు పొయ్యె రస్త ఎరకపట్టి రామిగాడి గుడిసెకి జేరిండ్రు. ఆరు రామిగాడింటికి జేరెటాల్కి అరిపానం బెజారైంది. రిచ్చోడికి పైకం చెల్లించి నాగమ్మ ఎంకిగాడు గుడిసెంకి పోయిండ్రు — రామిగాడు సారత్త ఆరి సూసి ఇగ కూకోబెట్టిండ్రు. ఇగ పాలెం ముచ్చట్లు ఐనాంక బువ్వలుదిని అందరు పడుం పొల్లిండ్రు.

ఇగ నిద్రపొయ్యేముందు అన్నడు రామిగాడు 'ఎంకన్నా ఇగ నువ్వ పట్నం ఒత్తవనుకోలేదు, అయినా ఒచ్చినవ్, ఏంది, ఎందుకొచ్చినట్టు?' అన్నడు లాంతరు ఒత్తి సిన్నగ సేసి.

'రామి పాలెంల అనలులేక పొలాలన్ని యెండ్కపోబట్టున్నయ్ ఇగ ఆడ బత్కటం ముష్కిలైద్ది అందుకే ఈడకొచ్చినం. ఈడనైతే ఏదైన దందగిట్ల సూస్కోవచ్చు' అన్నడు చుట్ట నాపి ధోలి బొడ్ల పడతపెడ్తు.

రామిగాడు సొంచాయించిండు.

'లవ్‌గాని ఎంతపైకం తెచ్చినవ్?' అని అడిగిండు.



మీ ప్రత్తిని సీబా కీటకనాశినితో కాపాడుకోండి

డిమెక్రాన్ 100

చీల్చివేయు, నమిలివేయు చీడ పురుగులను అరికట్టు నిజమైన, నీటిలో కరగు దైహిక క్రిమిసంహారి.

నువాన్ 100 ఇసి

సంపర్క, పొగబారు చర్యగల, ఆర్గానో ఫాస్ఫరస్ క్రిమి సంహారి.

కోసాన్

సూక్ష్మరేణు పరిమాణములో నుండు, నీటిలో తడపగల, బింక రూపంలో నుండిన గంధకయుక్త క్రిమి సంహారి.

ఇంకా వివరాలు కావాలంటే
సీబా ఆఫ్ ఇండియా లిమిటెడ్
పెస్టిసైడ్స్ డివిజన్
పోస్ట్ బాక్స్ 479
బొంబాయి. 1 కు వ్రాయండి.



CIBA



CIBA/COT-46 TEL

డిస్ట్రిబ్యూటర్లు.

* శ్రీ బాలాజీ కెమికల్స్, పోస్ట్ బాక్స్, తాడేపల్లిగూడెం, ప.గో. జిల్లా. * మెసర్స్. టి జి. లక్ష్మయ్య శెట్టి & సన్స్, పోస్టుబాక్సు నం. 28, ఆదోని. * మెసర్స్. రేకా కార్పొరేషన్ 5-9-31/1, బషీర్‌బాగ్, హైదరాబాదు-29. * మెసర్స్. క్రిషి కెమికల్ ఏజెన్సీస్, c/o, భాను ట్రేడింగ్ కంపెనీ, మెయిన్ రోడ్డు, రాజమండ్రి తా. గో. జిల్లా.

'మూడు బందల రూపాయ' అన్నడు ఎంకిగాడు.

ఇగ ఆ ముచ్చట ఈ ముచ్చట చెప్పుకునె టాల్కి తాన పొద్దుపోయింది. ఇగ ఇద్దరు నిద్ర బోయిన్రు.

* * *

తెల్లారిగట్లలేసి సూరత్తి యిచ్చిన 'చాయ్' తాగి తానం ఐనాంక బువ్వదిని రుపాయి, నెత్తికి సుట్టిన రుమాల మచ్చల్ల దాసి రామిగాని దిచ్చిపనే చార్ మినార్ దాక ఎల్లి, ఆడనిగె పట్నంల జరిగెదందలు సూడనీకి నడవబట్టిండు ఎంకిగాడు.

'ఇగో వో చెక్కమనిసి గిట్రా.' అని ఎంకిగాన్ని పిలిసిండొక చెక్కమనిసి. ఆనికి పిల్లిగడ్డం ఉంది. కళ్లకు సులోచనాలు పెట్టిండు ఫ్రేమటోపి నెత్తి మీదున్నది.

'ఏంది ?' అడిగిండు ఎంకిగాడు ఆన్ని సూసి.

'నీకు లక్షరుపాలు కావాలె ?' అడిగిండాడు.

'అన్ని లక్షరుపాల ? యాడివి ?' నాకెందుకిస్తవ్ ?? !!' అన్నాడు ఎంకిగాడు నోరెల్లబెట్టి.

ఎంకిగాడు దందాలు

'గదంత నీకెందుకు? నీకు లక్షరుపాలు కావాలంటె చెప్పు' అన్నడాడు.

'పైకం ఇస్తనంటె ఒద్దంటాను. తే!' అన్నడు ఎంకిగాడు.

'ఒక రుపాయి ఇయ్యి' అన్నడాడు.

'గదేంది. లచ్చరుపాలు ఇస్తనన్నవ్ తెమ్మంటె నన్నే రుపాయ్ ఇయ్యమంటవ్?' అన్నడు కోపంగ.

ఆడు సమ్జాయించ బట్టిండు.

'ఇగో ఈ కాగితాన్ని లాట్రీ టికెట్ అంటరు. నువ్వు ఈ టికెట్‌ని రుపాయి పైకంపెట్టి కొనాలె. నీకు అదృష్టముంటె లక్ష రుపాలు నీకె ఒస్తయ్' అన్నడాడు.

ఇగ ఎంకిగాడు సొంచాయించిండు. 'రుపాయి పెట్టి టికట్టుకొనాలె. కొంటె లక్షరుపాలు ఒస్తయ్. లాభమె!' అనుకున్నాడు.

'అయితె ఈ పైకం ఎప్పుడొస్తది?' అడిగిండు ఎంకిగాడు.

'ఒచ్చే నెలల తీస్తరు నెంబర్లు. అప్పుడొస్తయి' అన్నడాడు.

'సరె ఐతె ఇయ్యి' అన్నడు ఎంకిగాడు.

'ఎన్ని ఇయ్యాలె?' అడిగిండాడు.

'అంటె? రెండు కొంటె రెండులక్షల రుపాలొస్తయా?' అడిగిండు పల్లెటూరోడు.

'గట్ల కాదయ్యా, నీకు అమ్మినట్టు ఎంతొస్తదికి టికెట్లు అమ్ముతం. గట్ల లక్షరుపాయలు సమ్మస్తం. అన్ని టికెట్ల నెంబరు డబ్బులవేసి కలుపుతం. ఒక చెక్కమనిసి నెంబరు ఎత్తుతడు. ఆడు ఎత్తిన నెంబరు నీదైతే నీకె లక్ష రుపాయలు ఒస్తయి. ఎరకైందా ?' అడిగిండాడు.

'గట్లనా, ఐతె ఒక టికెట్టియ్యి' అని ఎంకిగాడు ఒకటికెట్టు కొన్నడు. 'పేరు గిట్ల రాసుకోని టికెట్టిచ్చిండె దాయన.

'నీ పేరేంది ?' అడిగిండు మల్ల ఆ పిల్లిగడ్డపాయన.

'ఎంకిగాడు.'

'ఇంటిపేరు'

'సొప్పదంట్ల పాలెంలుండె ఇల్లు.'

'ఐతె సొప్పదంట్ల ఎంకిగాడు అని రాస్త' అన్నడాడు.

'నీ ఖుసి' అన్నడు ఎంకిగాడు.

ఆడు పైకం తీస్కొని టికెట్టిచ్చి పంపిండు. టికెట్టును రుమాల ముల్లెల్నె దాసి ముందుకు నడవ బట్టిండు ఎంకిగాడు. ఆనికి కళ్లల లచ్చరుపాలు కనబడబట్టినై. ఆ ఇప్పటి నుంచి సొంచాయించుకుంట ముందుకు నడవ బట్టిండు.

'అబ్బ! లచ్చరుపాలు ! ఎన్ని పైసలో, ఎన్ని నూర్లో ?! అన్ని రుపాలు ఏం చేయాలో ! ఏం చేస్తరు ? ఏం చేసినా కొనాలె, భూములు కొనాలె, హాయి హాయిగ ఉండొచ్చు, లచ్చరుపాలొస్తయి !!!!



నాగికోసం నేతచీరలు కొనాలె. తను కండువలు కొనాలె. ఒక్కపాలె బస్తు బొమ్మలు కొని దాసాలె. అయినా పాలెంల సుడిసె పిస్సది. అది ఒక ధనంతి కట్టాలె. అయినా అప్పరుపొలంలొ ఎప్పుడ్డు ??' అనుకుంట నడవబట్టిండు.

ఇగ బస్సులు ఆగేసోటికి వచ్చిండు. కండువ తడుముకున్నడు ముట్టకోసం. ముట్ట అడలేదు జేబ్ల ఉండాలె. జేబ్లకి చెయ్యి పోనిచ్చిండు. జేబుకు సిల్లి ఉన్నది. 'అరె గిదెట్లయింది !?' అని సోంచాయించబట్టిండు.

'పట్టుకోండి, కాచ్‌హిమ్ !!!' ఎవరో పెద్దమనిసి ఒర్రిండు.

అందెరు ఉరికిపోతున్న ఒక పెద్ద మనిసిని పట్టుకొని బాదటం సురు — జేసిండ్రు. పెద్దగ ఒర్రిన పెద్దమనిసి జేబుగుడ్డ బైటికి ఎల్లదీసిండు. ఎవరో కోసినట్లు ఉన్నది. దెబ్బలు తింటున్నోడి చేతుల్ల కత్తెర ఉండది !

తన జేబు సూసుకున్నాడు వెంకిగాడు. అచ్చుగూడ కోసినట్లు ఉంది. 'పైకం కండువల దాసినట్టు దక్కింది. లేకపోతె గదిగూడ పొయ్యేటిదో ఏమో !?' పల్లెటూరోడు నోరెల్లబెట్టి జరిగేది సూడబట్టిండు.

ఆ పెద్దమనిసిని అందరూ పికకబాది ఆయిన జేబుల్లెల్లి పైకంతీసి ఒర్రిన పెద్దమనిసికి ఇచ్చిండ్రు. అంత ఎల్లిపోయినాంక ఒక పెద్దమనిసి అన బట్టిండు—'అబ్బ ఈ జేబుదొంగలబెడద మరీ ఎక్కువగా వుంది. చస్తున్నాం బాబు ! మీరు జేబుల్ని సరిగా ఉంచక పోతే రంధ్రాలు పెడుతుంటారు వెధవలు.'

ఆయిన అన్నది మనోనికి సరిగ్గ ఎరక కాకపోయినా ఆ పైకం కొట్టిన పెద్ద మనిసిని కసిరింపలేదని అనుకున్నడు.

లోకంల జరిగేటిది ఎరకైతున్న కొద్ది వెర్రిమొగ మెయ్యబట్టిండు వెంకిగాడు. లబ్ ! తను జరంత హోషియారిగ ఉండాలని ఎప్పుడో అనుకున్నడు.

(ముగింపు వైశాఖం)

లేఖా వాణి



విజయ నిర్మల

వెంకట వాసాకి, నేలాపూరి.

ఇదివరకటి రోజుల్లో స్త్రీ పాత్రల్ని సాధారణంగా పురుషులే వేస్తుండేవారు కదా. ఇపుడు పురుషుల పాత్రల్ని స్త్రీ ధరిస్తే ఎలా వుంటుందంటారు?

స్త్రీపాత్ర పురుషుడు వేసినా, పురుషపాత్ర స్త్రీ వేసినా మాసి అలరించే కాలం కాదిది! అలా వేస్తే మెచ్చుకొనే మాట అటుంచి కర్రలు తీసుకు వెంటబడే ప్రమాదం లేకపోలేదు.

మురగాని సరోజాదేవి, పలమనేరు.

ఇంత త్వరలో తారాపథాన్ని అందుకున్నారు? దానికి అందమా? నటనా? ఏది ముఖ్యం అక్కయ్యా?

ఇందులో ఏది లోపించినా తారగా పైకిరావటం కష్టమే!

ఇంతవరకూ మీరు నటించిన చిత్రాలలో ప్రేక్షకులు మెచ్చినది మీ కిష్టమైన చిత్రమేది?

అన్నదమ్ములు, మామకు తగ్గ కోడలు.

మీరు, కృష్ణగారు కొన్ని నెలల క్రితం మదనపల్లికి వచ్చారెందుకు?

హార్సిలీ హిల్స్ కి వెళ్ళడానికి మదనపల్లి మీదనుంచేగా వెళ్ళాలి. అందుకు!

ఎం. కె. రావు, యడ్లపూడి.

పూనాలో కెమెరా, ఎడిటింగు మొదలైనవి నేర్పే ఒక ఇన్‌స్టిట్యూట్ ఉందని విన్నాను. ఆ సంస్థ పూర్తి అడ్రసు, ఆ ఇన్‌స్టిట్యూట్‌లో చేరటానికి కావలసిన క్వాలిఫికేషన్సు, ఎడ్మిషన్స్ ఎప్పుడు ప్రారంభమగునో దయచేసి తెలుపుతారా?

'ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూనా'కి రాసి తెలుసుకోండి.

కె. అరుణాదేవి, హైదరాబాదు.

ఏమండీ, ముహూర్తబలం సినిమాలో మీరు చాలా బాగా నటించారు. మీ మొదటి సినిమా ఏదండి?

పాండురంగ మహాత్మ్యం.

యు. రామకృష్ణారావు, రఘుదేవపురం.

మీరు 'బుద్ధిమంతుడు' సినిమాలో గాజులు తీసి పారవేసినారు. తరువాత కొన్న ప్రియుణ్ణి వివాహం చేసుకున్నారు. అందలి మీ ఉద్దేశమేమిటి?

అందులో నా ఉద్దేశమేమీ లేదు. దర్శకుని సూచనమేరకు చేశాను.

గుణ్ణం ప్రమీల, అలంపురం.

'మామకు తగ్గ కోడలు', 'అన్నదమ్ములు' ఈ చిత్రాలలో మీకు నచ్చిన పాత్ర ఏది?

రెండుపాత్రలూ నచ్చాయి.

ఎ. ఎస్. జయ, కడప.

మీరు ఆ మధ్య కడప వచ్చారని విన్నాను నిజమేనా?

నిజమే! 'బందిపోటు భీమన్న' అవుట్ డోర్ షూటింగ్ కి వచ్చాం.

ధూళిపాళ వెంకట సుబ్బారావు, బుచ్చిరెడ్డిపాలెం.

అక్కయ్యా మంచిచిత్రం అంటే ఏది? కేవలం ఆర్థికంగా విజయం పొందినదా? లేక అవార్డు వచ్చిన చిత్రమా? లేక పత్రికలచే పొగడ్తలందిన చిత్రమా?

ప్రజల ఆదరాభిమానాలు పొందినదే – మంచి చిత్రం!

జి. కాశీ విశ్వేశ్వరరావు, రాజంపేట.

మీ సంసారంలో మీకు ఎ. ఎన్. ఆర్., ఎన్. టి. ఆర్.ల వంటి అన్నగార్లు, చంద్రకళవంటి అక్కగారు, కృష్ణవంటి భర్తగారు, హేమలతవంటి అమ్మగారు, నాగయ్యవంటి తండ్రిగారు ఉంటే మీ సంసారం ఎలా ఉంటుంది?

స్వర్గతుల్యంగా ఉంటుంది.

పెదిరెడ్ల అప్పారావు, అనకాపల్లి.

కృష్ణ, మీరు 'పెళ్ళి [illegible]'లో నటిస్తున్నారు కదూ! మీ పెళ్ళికి సంబంధించినదని నేను, కాదు అని మా ఫ్రెండు! ఏది నిజం?

మీ ఫ్రెండ్ చెప్పిందే నిజం.

కె. జయలక్ష్మి, హైదరాబాదు.

మీ ఇష్టదైవ మెవరు?

వెంకటేశ్వరస్వామి.

వి. సత్యనారాయణ, [illegible].

మొదటి సారిగా కెమెరా ముందు నిలుచున్నప్పుడు మీ మనసులో ఎలా ఉండేది?

ఏవిధమైన ఫీలింగూ రాలేదు.

కె. ఎస్. మణి, ప్రొద్దుటూరు.

మీ ప్రియుడు అసాధ్యుడా? లేక అమాయకుడా? లేక అఖండుడా?

'అమాయకుడు'గా ఉండి 'అసాధ్యుడు'గా మారి చివరకు 'అఖండుడు' అయ్యారు.

[illegible], కర్నూలు.

మీరు మాకు చాలా ఇష్టమైన నటి. ఇక్కడ మీ అభిమానసంఘం ఉన్నది. మీరు మా క్లబ్బుకు వస్తే మీ అభిమాన సంఘము సత్కరిస్తుంది! ఏమంటారు?

ఏమంటాను? మీ అభిమానానికి ధన్యవాదాలంటాను.

ఏకవీర

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి రసవత్తరమైన నవల 'ఏకవీర.' నవలగా కంటె కావ్యంగా ప్రసిద్ధికెక్కిన కమనీయ గాథ. ఇది వ్యక్తుల గురించిన కథ కాదు, నాలుగు అంతరంగాల మధురమైన బాధ! కథ ఎంత తియ్యగా ఆరంభమవుతుందో అంత చేదుగానూ ముగుస్తుంది. భావ గాంభీర్యమైన ఈ కవిత్వాన్ని పద్మా ఫిలింస్ వారు చలనచిత్రీకరించాలనే సాహసం చేశారు!

కుట్టాన్ సేతుపతీ మీనాక్షి ఇద్దరూ ప్రేమించుకుంటారు. అలాగే వీరభూపతీ ఏకవీరా ప్రేమించుకుంటారు. విధి వశాత్తూ సేతుపతి ఏకవీరని, వీరభూపతి మీనాక్షిని పెళ్లి చేసుకోవలసి వస్తుంది. ఈ కథ సుఖాంతమెలా అవుతుంది? సుఖాంతం చెయ్యాలని ఆదిలో ఏకవీర, వీరభూపతీ, తర్వాత మీనాక్షి, సేతుపతీ ప్రయత్నంచేస్తారు. కాని మనో సంఘర్షణలో ఓటమే వారికి లభిస్తుంది. భూమ్మీద ఒక చరిత్రని సృష్టిస్తూ చివరికి నలుగురూ ప్రాణాలు విడిచిపెట్టేస్తారు!

కథనలా విడిచిపెట్టేసి చిత్రాన్ని పట్టి చూస్తే నలుగురూ రాజకుటుంబాలనుంచి వచ్చినవారిలానే కనిపిస్తారు. బహుశా వస్తువాస్తవికత కంటె పాత్రల గ్లామర్‌ని దృష్టిలో వుంచుకొని వుంటారు నిర్మాతలు. వైగా నదికి, మధురకి, మీనాక్షి దేవి ఆలయానికి మరింత స్థానం యిచ్చివుంటే చిత్రం చరిత్రకి మరింత దగ్గరగా వచ్చివుండేది. క్లయిమాక్సు సినిమానుకరణం ఇంకా పటిష్టంగా వుండివుంటే ముగింపు మరింత రక్తికట్టి వుండేది.

ఏమయినా, ఏకవీర నవలని చిత్రీకరించడం సామాన్యమైన విషయం కాదు. అలాంటి దుస్సాధ్యమైన పనికి పూనుకుని జనరంజకంగా, 'వున్నంతలో' లోప రహితంగా నిర్మించిన పద్మా ఫిలింస్ అధినేతల్ని అభినందించి తీరాలి.

చారిత్రాత్మకమైన పాత్రలకి తానెంతగా ప్రాణం పొయ్యగలరో ఈ చిత్రంలో బాగా నిరూపించుకున్నారు యన్. టి. రామారావు. ఈ చిత్రంలో ఆయన ప్రతిభ చూసిన నిర్మాతలు కొందరయినా 'చరిత్రల్ని' తిరగనెయ్యక మానరు! అలానే ఏకవీర పాత్రను కె. ఆర్. విజయ అర్థవంతంగా పోషించిందనే చెప్పాలి. వీరభూపతిలాంటి పాత్రలు కాంతారావుకి కొట్టిన పిండే. ఆయన నటనలో సహజ చాతుర్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. మీనాక్షిగా జమున నటన ఉదాత్తంగానూ ఉత్తమంగాను వుంది. మిగతా ముఖ్యపాత్రలని రాజ్‌బాబు, ధూళిపాళ, మిక్కిలినేని, సత్యనారాయణ, ముక్కామల, శాంతకుమారి, శ్రీరంజని, శుభలక్ష్మి, రాజసులోచన, ఏకా సుబ్బారావు మొదలైనవారు పోషించారు.

కథ బిగువుగాను, రసవంతంగాను సాగడానికి పి. వెంగయ్య స్క్రీన్‌ప్లే ఎంతగా సాయపడిందో సి. యస్. రావు దర్శకత్వం అంతగానూ సాయంపట్టింది. ఈ చిత్రానికి దర్శకత్వంవహించి తన పరిపక్వతని ప్రదర్శించుకున్నారు సి. యస్. రావు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి పాటల్లో సాహిత్యమూ మహదేవన్ సంగీతమూ పోటాపోటీలు వేసుకుని చిత్రానికి అలంకారాలుగా నిలిచాయి. సి. నారాయణరెడ్డి సంభాషణల్లో కవిత్వం 'రసజ్ఞుల' ప్రశంసలందుకుంటుంది. జె. సత్యనారాయణ కెమెరా వర్కు చాలా బాగుంది. గోడ్గాంకర్, వాలి కూర్చిన కళ చిత్రానికి మంచి ఆకర్షణ!

ఒక చక్కని కథా కావ్యాన్ని తెరకెక్కించిన డి. యల్. నారాయణ, బి. ఏ. సీతారాం కృషి ఎంతయినా ప్రశంసనీయం.

—సికరాజు

సినిమా

హిందీ నిర్మాత తెలుగులో నిర్మించిన చిత్రం


ప్రముఖ హిందీచిత్ర నిర్మాత హోమీ వాడియా తెలుగులో నిర్మించిన 'భలే గూఢచారి' అతి త్వరలో ఆంధ్రాలో విడుదలవుతుంది. ఆరుద్ర రచన సాగించిన ఈ క్రయిం చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, కె. వి. చలం, వాడియా, సునందలు ధరించారు. ఈచిత్రం పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

కల్లిబొల్లి కబుర్లతో కె.ఆర్. విజయని నమ్మించి మోసంచేసిన హరనాథ్

ఎప్పుడు ఏది ఎలా జరగాలో అలా జరగక మానదు. విధికి చిన్నా పెద్దా



'లక్ష్మీ కటాక్షం'లో జ్యోతిలక్ష్మి



భవానీ ఫిలింస్ మొదటి చిత్రంలో నాగభూషణం, లక్ష్మి, సరోజాదేవి.

సినిమా

అనే తారతమ్యం లేదు. మంచివాళ్ళూ వున్నారు. తడి గుడ్డలతో గొంతులు కోసే వారూ వున్నారు. ప్రేమించిన ప్రేయసిని అష్టకష్టాలకు గురి చేసేవాళ్ళు, కన్న పిల్లలను కసాయి గుండెతో చూసే వాళ్ళూ వున్నారు. ఈ రకం పెద్ద మనిషే హరనాథ్; ఈయన కె. ఆర్. విజయను ప్రేమించాడు, కల్లబొల్లి కబుర్లు చెప్పి ఆమెను నమ్మించి, ఆమె అందాన్ని ఆస్వాదించాడు. తత్ఫలితంగా విజయ గర్భవతి అయింది. ఏదో కొంటె సాకు చెప్పి హరనాథ్ పలాయనం చిత్తగించాడు. విజయ కడుపు పండి బేబీరాణి పుట్టింది. ఆ పాప పెరిగి అయిదేండ్ల బాలిక అయింది. హరనాథ్ జాడకోసం విజయ ప్రతి వూరూ వాడా వెతికింది. కానీ ఫలితం శూన్యమే. ఒకానొకచోట బేబీరాణి తన తల్లినుంచి తప్పిపోయింది. అన్నెం పున్నెం ఎరుగని ఎలా పసిపాపపై దేవుడికెందుకే కక్ష? అదే ఆయన మహాత్మ్యం. ఆ పాపను ఎస్వీరంగారావు చేరదీశాడు. బేబీని ప్రాణప్రదంగా చూసుకుంటూ వచ్చాడు. జాలి గుండె, వెన్నెలాంటి మనస్సు వున్న ఎస్వీరంగారావుకు విధి చేసిన అన్యాయాన్ని వింటారా? ఆయనకు చూపు నివ్వలేదు—'నాకు' అన్న వాళ్ళను సృష్టించలేదు. కానీ ఆయన బంగారు మనస్సు నిచ్చింది, ఆ మనస్సులో బేబీరాణికి చోటు నిచ్చింది.

రంగారావు నివసించే గుడిసెలో ఏ మూల చూసినా ఎలుకలు, చెత్త చెదారం పడివుండడాన్ని బేబీరాణి చూసింది. దాన్నంతా చీపురుతో చిమ్మి శుభ్రం చేసింది. పేడతో యిల్లంతా అలికి తనకు తోచినట్టల్లా ముగ్గు వేసింది. ఇంటి



'బందిపోటు భీమన్న'లో మీనాకుమారి.

నంతా (నాలుగు ప్రక్కలా) చూసింది. ఎక్కడా దేముడి పటం కనిపించకపోయె. సరికే తన దగ్గరవున్న పటాన్ని తగిలించా లనుకుంది. శ్రీ రంగారావును నడుం వంచ మంది. ఆయనపై ఎక్కింది. పైన వున్న బూజును దులిపింది. తన చేత నున్న దేముడి పటాన్ని తగిలించింది. 'కట్' అన్నారు దర్శకుడు వి. రామచంద్ర రావు. బేబీరాణి బ్రహ్మాండంగా చేసింది అన్నారు అంతా. ఈ షాట్సన్నీ ఎఫె క్టివ్‌గా వచ్చేట్టు వి. ఎస్. ఆర్. స్వామి కెమెరా కదిలించింది, ఈ రసవత్తరమైన



'అక్కా చెల్లెలు'లో విజయనిర్మల, జాన

సన్నివేశం నటి వాసంతి నిర్మిస్తున్న 'భలే పాప' లోనిది.

తమిళంలో విడుదలయిన 'కన్నె పాప' లోని మూలాన్ని మాత్రం తీసుకుని, అనేక మార్పులను కల్పించి పటిష్టమయిన కథాంశంగా రూపొందించబడిన 'భలే పాప'కు ఆరుద్ర మాటలను సమకూర్చారు. సుదర్శనం సంగీతాన్ని సమకూర్చారు. ముఖ్య పాత్రను ఎస్వీరంగారావు అనితర సాధ్యమనిపించే విధంగా నటిస్తున్నట్లు నిర్మాత వాసంతి, నిర్దేశకుడు రామచంద్రరావు వ్యక్తం చేసారు. ఈ చిత్రంలో జ్యోతిలక్ష్మికి కొత్త తరహా పాత్ర యివ్వబడింది. ఆ పాత్రలో రాణించేందుకు ఆమె తగినంత కృషి చేస్తూ వుంది. మిగతా ప్రధాన భూమికలను హరనాథ్, విజయ, పద్మనాభం, విజయలలిత, కృష్ణంరాజు, రేలంగి, రావికొండలరావు, కె. వి. చలం, అల్లు రామలింగయ్య, కోళ్ల సత్యం, ప్రసిద్ధ వల్లూరామూర్తి, సీతారాం ధరిస్తున్నారు. సకల జన రంజకంగాను, సర్వాంగ సుందరంగానూ నిర్మింపబడుతున్న యీ సాంఘికచిత్రం నటి వాసంతికిగల చక్కటి అభిరుచులకు తార్కాణం అనడం సముచితం. ఈ చిత్రం శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.



'మెరుపు వీరుడు'లో రాజ్‌బాబు, శ్యామల.

ప్రేయసికోసం ప్రతిజ్ఞ చేసిన శోభన్‌బాబు

నేటి ప్రపంచం విజ్ఞానంలో విజయాన్ని సాధించినంతగా సామాజికంగా ముందంజ వెయ్యడం లేదేమో అనిపిస్తుంది. సంఘంలో డబ్బుకున్న విలువ పేదవాడి పెదవికి లేదనే చెప్పాలి. ధనవంతుడికి యింకా యింకా డబ్బు రావాలనెడి పేరాశ ప్రబలి వక్రమార్గంలో సంపాయించడానికి పురికొల్పుతూంది. డబ్బు పేరుతో అభం శుభం ఎరుగని వాళ్ళ



'మా నాన్న నిర్దోషి'లో విజయనిర్మల, రమాప్రభ, కృష్ణ

జీవితాలతో చెలగాటలాడి పసిడిహృదయాలను గాయపరచడం జరుగుతూ వుంది.

నాగభూషణంకు కోటికి పడగలెత్తే ఆస్తిపాస్తులున్నాయి. రాజభవన్‌లాంటి యిల్లు వుంది. పదికాలాలపాటు అనుభవించడానికి కావలసిన హంగామా వుంది. ఆయనకు ముద్దులొలికే కుమార్తె ఒకతె వుంది. ఆమె మరెవ్వరో కాదు. 'చుట్టరికాలు'లో ఉపనాయిక పాత్ర ధరించిన లక్ష్మి. ఆమె కాలేజీలో చదువుకుంటూ వుంది. అక్కడ తారసిల్లాడు 'మనసులు మారాలి' హీరో శోభన్‌బాబు. అతడి ఆటకు, అందానికి లక్ష్మి దాసోహ

సినిమా

మంది. ఇద్దరి కళ్లు కలిసాయి. ఇద్దరూ దంపతు లవ్వాలనుకున్నారు. ఒకరోజు శోభన్ తన ప్రియురాలి యింటికివచ్చాడు. నాగభూషణాన్ని కలిసాడు. ఆయన తనకు కాబోయే అల్లుడు తనకన్నా ఆస్తిపరుడిగా వుండాలని గట్టిగా చెప్పాడు. 'అవన్నీ సంపాదించి తిరిగివస్తాను. అది కూడా మీకోసంకాదు. నా ప్రేయసికోసం' అంటూ చరచరా వెళ్లిపోయాడు. వెళ్లిపోతున్న శోభన్‌ను అలక్ష్యంగా చూసాడు నాగభూషణం. 'కట్' 'ఓకే' అన్నారు దర్శకుడు. ఈ సన్నివేశం భవానీఫిలింస్ వారి చిత్రంలో కనిపిస్తుంది.

వారసత్వం శాస్త్రి నిర్మాణ నిర్వహణలో నిర్మింపబడుతున్న యీ చిత్రానికి ఎ. వి. ఎం. లో యిటీవల ఒక బంగళా సెట్టు వేసారు. ఆ సెట్టును చూచి యిది నిజంగా కట్టబడిన భవనమా అనిపించే విధంగా కళాదర్శకుడు బి. ఎన్. కృష్ణ మలిచారు. ఈ సెట్టు వేసేందుకు 90 వేల రూపాయలు ఖర్చయింది. బాపయ్యపంతులు నిర్మించే యీ సాంఘికానికి సూరి సంభాషణలను, అశ్వత్థామ సంగీతాన్ని, కృష్ణ అర్జును ఎల్లప్ప ఛాయను, సత్యం (చిట్టిబాబు) స్టిల్సు శాఖలను నిర్వహిస్తున్నారు. పూర్ణాపిక్చర్స్ విడుదల చేసే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎన్. టి. రామారావు, సరోజాదేవి, శోభన్‌బాబు, లక్ష్మి, నాగభూషణం, హేమలత, రాజబాబు, రమాప్రభ, త్రినాథరావు, విజయగౌరి పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కమలాకర కామేశ్వరరావు దర్శకుడు.

జమున యింట్లో సత్యనారాయణ వ్రతం

ప్రముఖనటి జమునారమణారావు నవంబరు 30 న తిరుమలైపిళ్లైరోడ్డులోని తన స్వగృహంలో సత్యనారాయణ వ్రత పూజ జరుపుకున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు పూజ, రాత్రి ఎనిమిదింటికి విందు జరిగింది. చలనచిత్ర ప్రముఖులందరూ విచ్చేసి జమున, రమణారావు గార్లను వారి ముద్దుల కొడుకును ఆశీర్వదించారు. విందు అనంతరం శ్రీ చిట్టిబాబు వీణకచ్చేరి ఆహూతులను ఆనంద పరవశుల్ని చేసింది. అతిథులందర్నీ జమున, రమణారావుగార్లు సవినయంగా ఆహ్వానించారు.

అన్నపూర్ణావారి 'జై జవాన్'

అన్నపూర్ణ సంస్థకు ప్రేక్షకుల్లో ఒక ప్రత్యేకస్థానం వుంది. ఈ సంస్థ నిర్మించే చిత్రాల్లో చక్కటి కథ వుంటుందని, వీనుల విందయిన సంగీతం వుంటుందని, నటీనటుల హావభావాలు

సినిమా డైరీ

● నటి వాసంతి నిర్మిస్తున్న "భలేపాప" షూటింగు నవంబరు 26 నుండి, డిసెంబరు 3 వరకు శారదా స్టూడియోలో వి. రామచంద్రరావు దర్శకత్వంలో జరిగింది. ఎస్వీ. రంగారావు, పద్మనాభం, జ్యోతిలక్ష్మి, కె. వి. చలం, బేబిరాణి పాల్గొన్నారు.

● శ్రీ ఎన్. టి. రామారావు నవంబరు 25 నుండి 30 వరకు "పెత్తందార్లు", "లక్ష్మీకటాక్షం" భవానీఫిలింస్ చిత్రాల షూటింగుల్లో పాల్గొన్నారు.


● శ్రీ నాగేశ్వరరావు "మరో ప్రపంచం", "జై జవాన్", "ధర్మదాత" పినస్ చిత్రాల షూటింగు కార్యక్రమాల్లో అటు హైదరాబాదు యిటు మద్రాసులో పాల్గొన్నారు.

● సంజీవినీ ఫిలింస్ "గండరగండడు" డిసెంబరు 12 న అపరాజితద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రానికి కె. ఎస్. ఆర్. దాసు దర్శకుడు.

● ఉషశ్రీ పిక్చర్స్ తొలి షూటింగు వీనస్ స్టూడియోలో డిసెంబరు 7 న ప్రారంభమైంది. ఈ చిత్రానికి సుబ్రహ్మణ్యం నిర్దేశకుడు.


ప్రేక్షకుల్ని ఆకట్టుకునే విధంగా ప్రించాయని సాంకేతికంగా వున్నత స్థాయిలో వుంటుందనే నమ్మకాన్ని 'దొంగరాముడు' దగ్గర్నుండి 'పూల రంగడు' వరకు నమ్మి కాకుండా ఆ సంస్థకున్న గౌరవ ప్రతిష్ఠలు యినుమడిస్తూనే ఉన్నాయి. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు తీసుకునే శ్రద్ధాసక్తులే అందుకు కారణం అనడం నిస్సంశయం.

ప్రస్తుతం నిర్మాణంలో వున్న చిత్రానికి 'జై జవాన్' అని పేరుపెట్టారు. కథ శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిది, మాటలు శ్రీ డి. వి. నరసరాజు కళాసరి, సంగీతాన్ని రాజేశ్వరరావు, ఛాయను సెల్వరాజు, కళను జి. వి. సుబ్బారావుగారు నిర్వహించే యీ చిత్రాన్ని శ్రీ యోగానంద్ డైరెక్టు చేస్తున్నారు. శ్రీ డి. మధుసూదనరావు నిర్మిస్తున్న యీ సాంఘికంలోని ముఖ్యభూమికలను శ్రీ నాగేశ్వరరావు, గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, కృష్ణంరాజు, భారతి, చంద్రకళ, సూర్యకాంతం, మంజుల మరియు జి. వరలక్ష్మి ధరిస్తున్నారు. ఈ చిత్రం అతిత్వరలో నవయుగద్వారా విడుదల అవుతుంది.


'బొమ్మలాట'లో నాగేష్, జయలలిత.

ఊత్తుకోటలో లక్ష్మీకటాక్షం

మద్రాసుకు ముప్పై మైళ్ళ దూరంలో 'ఊత్తుకోట' అనే గ్రామం వుంది. ఆ గ్రామం సరిహద్దులో ఒక



'మహా మంచి అక్కయ్య'లో కె. ఆర్. విజయ, అల్లు రామలింగయ్య, రాధాకుమారి.

ఓ సినిమా

చిట్టడవి వుంది. ఆ అడవిలో అన్ని రకాల వృక్షాలు వున్నాయ్. అక్కడే ఒక కొలనుకూడా వుంది. అవుట్‌డోర్ చిత్రీకరణకు పనికివచ్చే లొకేషన్సు అన్నీ వున్నాయి. ఆ ప్రదేశం పి. ఎస్. ఆర్. పిక్చర్స్ 'లక్ష్మీకటాక్షం' చిత్రానికి పనికివచ్చింది. నవంబరు 30 న దర్శకుడు విఠలాచార్య నిర్మాత సుబ్బారావు కెమెరా మేన్ [illegible] రెడ్డి, నటి రాజశ్రీగార్లు చూట్టానికి వెళ్లారు.

కాలయాపన చెయ్యడానికి కాదు సుమీ. నటి రాజశ్రీపై ఒకపాట చిత్రీకరించ బడింది:

పొద్దుపొడుపు మాటున పొద్దువాలి
పోయింది
గున్న మావి గుబురున కోయిలమ్మ
కూసింది
హాయిరె పైరుగాలి ఆగి ఆగి
విసిరింది

ఆరని పైటచెంగు ఆగలేక ఎగిరింది. నవనవలాడే శరీర కాంతులతో మెరిసి పోతున్న రాజశ్రీని మన్మథుడు ప్రేరేపిస్తున్నాడు. ప్రకృతి వసంతకాల శోభను వెదజల్లుతూంది. పైరుగాలి ఒంటిని తాకి హుషారును కలిగిస్తుంది. ఈ తాకిడికి తట్టుకోలేని పైట చెంగు పెంకిగ ఎగురసాగింది. శరీరమంతా తియ్యనికోర్కెల పరంపరతో ఉక్కిరి బిక్కిరవుతూ వుంది. ఇదంతా ఎవరి కోసం? ఎన్. టి. రామారావుకోసమే.



'అమ్మకోసం'లో కృష్ణ, విజయనిర్మల

మీకు తెలుసా?

హాలివుడ్ నిర్మాతలకు ఎలాంటి చిత్రాలను నిర్మించాలో బోధపడడం లేదు. చారిత్రాత్మకం, జేమ్సు బాండ్, సాంఘికాలు, శృంగార కథలను నిర్మిస్తే ప్రజలు ముమ్మురంగా చూడరేమోనని భయం ఆ నిర్మాతలకు వున్నట్టు తెలుస్తుంది.

స్పీడుగా కారును డ్రైవ్ చెయ్యడంలో ప్రముఖ దర్శక నిర్మాత శ్రీధర్ అందె వేసిన చేయి. ఆయన లాగా కారును నడపడంలో ప్రజ్ఞను కనబర్చ గలవారు దర్శకుడు కె.ఎస్. గోపాలకృష్ణన్.

విదేశాల్లో సినిమా తారలకన్నా టెన్నిస్ ఆటగాళ్లకు ఎక్కువ విలువ నిస్తున్నారు. ఒక స్టారు కన్నా ఎక్కువ డబ్బు సంపాదించే టెన్నిస్ ఆటగాళ్లు అక్కడున్నారు.

ప్రేక్షకులు నటులకన్నా నటీమణులకే ఎక్కువ ప్రాధాన్యత నివ్వడమే గాక, వారి ఛాయా చిత్రాలను పంపమని మరీ మరీ ఉత్తరాలు వ్రాస్తున్నారు.

హాలివుడ్ నటి షెర్లీ మెక్లేన్ ప్రస్తుతం ప్రపంచ పర్యటన చేస్తూ వుంది. అనాథ ఆశ్రమాలకు ధనసహాయం చెయ్యడంలో ఆమెకొక తృప్తి వుందట.

ఈ హాస్యరసమయిన సన్నివేశాన్ని 'లక్ష్మీకటాక్షం'లో చూడొచ్చు. ఈ పాటను నారాయణరెడ్డి, పాటకు సరిపడయిన మ్యూజిక్‌ను కోదండపాణి, సంగీతానికి తగ్గట్టు పాటను బాలకి, పాటకు సరిపోగే డ్యాన్సును కూర్చిన కె.ఎస్. రెడ్డి వీరందరి కృషిని ప్రధానమైన రాజశ్రీని దర్శకుడు విఠలాచార్య ఉపయోగించారు.

పింజల సుబ్బారావు నిర్మించే ఈ చిత్రంలోని ముఖ్య భూమికలను ఎన్.టి. రామారావు, కె. ఆర్. విజయ, రాజశ్రీ, సత్యనారాయణ, రాజనాల, హేమలత, ప్రభాకరరెడ్డి, బాలకృష్ణ, ధనశ్రీలు ధరిస్తున్నారు. ఈ చిత్రం రాయల ఫిలింస్ ద్వారా త్వరలో విడుదల అవుతుంది.

* * *

శ్రీ భమిడిపాటి పద్మశ్రీ పిక్చర్స్, శ్రీ రాజలక్ష్మి ఫిలింస్ 'విశ్వభారతి పిక్చర్స్' కల్పనా పిక్చర్స్, సుందరలాల్ నహతాగారు నిర్మించనున్న సాంఘిక చిత్రానికి రచన చెయ్యడానికి అంగీకరించినట్టు తెలియచేస్తూ ఒకేసారి ఎక్కువ చిత్రాలను ఒప్పుకుంటే, ఒకదాని ప్రభావం మరొకదానిపై పడడానికి ఆస్కారం వుంటుందని తాను భావిస్తున్నట్టు వెల్లడించారు. ఆయన వ్రాసిన 'కీర్తిశేషులు' నాటకాన్ని సినిమాకథగా కొన్ని అవసరమయిన, ప్రత్యేకమయిన మార్పులతో రాస్తున్నట్టు తెలిపారు. ఈ కథను శ్రీ సంకువల్లి చిత్రంగా నిర్మిస్తారని శ్రీ రాధాకృష్ణ వ్యక్తపరిచారు.

—శ్రీనివాస్.

అవీ-ఇవీ...

ఇటీవల ఆంధ్రప్రదేశ్ హోమ్ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ వెంగళరావు మద్రాసు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక చిత్ర నిర్మాతలు, దర్శకులు కొందరు ఒక ఆహ్వానం సంఘంగా ఏర్పడి సన్మానాన్ని జరిపారు.

శ్రీ ఎస్. వి. రామారావు అధ్యక్షతన హోటల్ అశోకాలో జరిగిన ఈ సమావేశానికి చిత్ర పరిశ్రమలోని ప్రముఖులనేకమంది విచ్చేశారు.

సభా ప్రారంభంలో శ్రీ పి. బి. శ్రీనివాస్ ప్రార్థనా గీతాన్ని పాడారు. శ్రీ డి. వి. ఎస్. రాజా అమాత్యులకి, అతిథులకి స్వాగతం చెప్పారు.

కారులో గ్రంథాలయం!

ప్లేబ్యాక్ (పి. బి.) శ్రీనివాస్‌కు ఒక ఫియట్ కారు వుంది. కారును ఆయనే డ్రైవ్ చేస్తారు. కారునిండా వివిధ భాషా పుస్తకాలు వుంటాయి. ఏ రకం సాహిత్యం కావాలన్నా ఆయన మొబైల్ గ్రంథాలయంలో దొరుకుతుంది.

శ్రీనివాస్ కారులో ఒక పెద్ద వెండి చెంబు వుంటుంది. ఆ చెంబులో అమృతం ఇంటిదగ్గర కదిలేప్పుడు నింపిస్తేను ఒడకాచి తీసుకురావడం అలవాటు. ఆయన ఆ చెంబులోని నీళ్లు తప్ప మరి పానీయం ముట్టుకోరు.

—సంచారి

అవీ...ఇవీ...

శ్రీ రామారావు తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ వెంగళరావు సినిమాటోగ్రఫీ శాఖను తమ చేతికి తీసుకున్న కొద్ది కాలంలోనే పరిశ్రమకు ఉత్సాహకరమైన మార్పులను చేశారని అన్నారు.

శ్రీ జగ్గయ్య తమ ఉపన్యాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్ళీ పర్మిట్ లేకుండా ఎయిర్ థియేటర్ల నిర్మాణానికి ప్రోత్సహించాలని ఏడాదిలో రెండు పర్యాయాలకి ఒక రెమిటెన్సు నిర్ణయించడంవల్ల చిత్ర పరిశ్రమ మరింత అభివృద్ధి సాధించగలదని అన్నారు.

ఆహ్వాన సంఘంలోని సభ్యులందరూ శ్రీ వెంగళరావుగారిని పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీ వెంగళరావు మాట్లాడుతూ తాను ప్రభుత్వానికి వచ్చాం, ప్రేక్షకులకే నష్టం కలిగిన పక్షంలో ఎలాంటి మార్పులైనా పరిశీలించడానికి వెనుకాడమని చెప్పారు. మనువు రాసిన ధర్మశాస్త్రాలనే కాలానుగుణంగా మనం మార్చుకుంటున్నప్పుడు సినిమా రూల్స్‌ని మార్చడం అన్నది ఎంత? అని ఆయన హామీ ఇచ్చారు.

అనంతరం శ్రీ యు. విశ్వేశ్వరరావు వందనసమర్పణ చేశారు. —(ఓ వి)



పుస్తకాలు

ఐదు నాటికలు

1. అనార్కలీ — పాకెట్ సైజు, 47 పుటలు. వెల: రూపాయి. 2. టీకప్‌లో తుఫాను, అపవాదు, క్రౌను 108 పేజీలు. సాదాప్రతి 2 రు. మేలు ప్రతి రు 3 లు. 3. భీమావిలాసంలో భామా కలాపం. క్రౌను 112 పుటలు. వెల రూ 2 లు. 4. అశోకం. క్రౌనుసైజు 108 పుటలు. సాదా ప్రతి 1–50. మేలుప్రతి రు 2–50. 5. విచిత్ర వైద్యుడు. క్రౌను 119 పుటలు. వెల 2 రూ. అన్నింటికి రచయిత శ్రీ ముద్దుకృష్ణ ప్రకాశకులు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, విజయవాడ—2.

వీటిని రచించిన శ్రీ ముద్దుకృష్ణగారు నవ్యాంధ్ర రచయితలలో పేరు గడించుకొన్న రచయితలు., విమర్శకులు; కవులు., పత్రికా సంపాదకులు., నవ్య సాహిత్యం మీద అభిమానం వున్నా, ప్రాచీన వాఙ్మయం లోతుపాతులు ఎరిగినవారు. వీరి యీ నాటికలన్నీ యిదివరకే ప్రకటితాలయి ప్రజాదరాన్ని పొంది ఉన్నాయి. నూతన దృక్పథంలో ఈ నాటికలు కూర్చబడి ఉన్నాయి.

[1] అనార్కలీ విషాదాంతమైన చిన్న నాటిక, మొగలాయీ చక్రవర్తి అక్బర్ కుమారుడైన యువరాజు సలీం ప్రేమించిన అనార్కలీ అనే బానిస యువతి విషాదాంత గాథ యిందులో చిత్రితమై ఉన్నది. రాజకుమారుడు తన కిష్టమైన యువతిని ప్రేమించడానికి చక్రవర్తికి అభ్యంతరం లేదు. కాని, లోకంలో కలిగే గౌరవ హాని కారణంగా సలీం అనార్కలీల ప్రణయాన్ని సహించలేక పోయాడు. తత్ఫలితంగా ఆమె ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. ఇష్టం లేకపోయినా ప్రభువు విధిలేక ఆమెను చంపించవలసి వచ్చింది. ఇందులోని పాత్ర లన్నింటి స్వభావమూ ఆయా పాత్రలకు తగినట్లుంది. చక్కని యీ నాటిక హిందీలోకి కూడా తర్జుమా చెయ్యబడడం దీని వైశిష్ట్యానికి తార్కాణ.

[2] 'టీ కప్‌లో తుఫాను' తమ సంకల్పం నెరవేర్చుకోవడం కోసం లీలామణి, మధుసూదన్, లక్ష్మణరావులు ఆడిన కపట నాటకం ఆకర్షణీయంగా కూర్చబడిన నాటిక. ఇందులో వయసు మీరిన వారి ప్రేమ కలాపం, స్వార్థం, యువతుల తెలివి తేటలు బాగా చిత్రించబడ్డాయి. చివరకు శర్మ స్వభావం పరిపక్వమైన పద్ధతిలో తీర్చిదిద్ద బడింది.

'అపవాదు'లో స్వతంత్రంగా జీవిస్తున్న యువతికి కలిగే అపనింద, దాన్ని తొలగించుకొనుటకై ఆమె తన వాక్చాతుర్యంతో దాన్ని పోగొట్టుకోడానికి చేసిన ప్రయత్నం చక్కగా చిత్రించబడ్డాయి. ఈ రెండు నాటికల్లోనూ మొదటి నాటిక రసవంతంగా ఉన్నది.

[3] 'భీమావిలాసంలో భామా కలాపం' ఒక వింత నాటిక. ఇందులోని వ్యక్తులు తమ పనులు నెరవేర్చుకోడానికి పన్నే పన్నాగాలు స్వాభావికంగా ఉన్నవి. జమీందారుల లీవీ, అధికారమూ, అరవ పిళ్లెల స్వభావ సంభాషణలూ, తమిళుల తెలుగూ, ఇన్స్యూరెన్సు ఏజంట్ల వ్యాపార పద్ధతీ, వేశ్యల స్వభావమూ ఎంతో స్వాభావికంగా ఉన్నవి. రచయిత నేర్పు యిందులో స్పష్టంగా వ్యక్తమవుతూ వుంది. ప్రదర్శించేటప్పుడు ఇది ప్రేక్షకులను బాగా ఆకర్షించ గలదు.

[4] 'అశోకం', రామాయణ కథకు సంబంధించిన నాటకం. రామాయణాన్ని గురించి అపూర్వ పరిశోధనలు చేసిన శ్రీ ముద్దుకృష్ణ, తమ అభిప్రాయాలను సమర్థిస్తూ దీన్ని కూర్చారు. ఇందులో రావణుని శీలం చక్కగా పోషించబడింది. సీతాదేవికి రావణుని యెడల సానుభూతి వున్నదనీ, రావణుడు తన రాక్షస ధర్మాన్ననుసరించి సీతను అపహరించాడనీ, సీత యెడల అతనికి గొప్ప గౌరవ భావమనీ ఈ రూపకంలో నిరూపించ బడింది. రచయిత రావణుని పాత్ర చిత్రణంలో ఎక్కువ నేర్పు చూపారు. పుస్తకం చివరి 'సింహావలోకనం'లో తమ అభిప్రాయాలను సమర్థించే భాగాలను రామాయణం నుంచే ఉదాహరణలతో వివరించారు. రామ కథను గురించిన వివరాలూ, సుప్రసిద్ధ రామాయణ విమర్శకుల పేర్లూ చేర్చబడ్డాయి.

[5] 'విచిత్ర వైద్యుడు' ఫ్రెంచి నాటక కర్త మోలియర్ వ్రాసిన 'ఫిజీషియన్ ఇన్ స్పైట్ ఆఫ్ హింసెల్ఫ్' అనే మూలాన్ననుసరించి వ్రాయబడిన హాస్య నాటకం. భార్యల గయ్యాళితనం, దానివల్ల భర్తలనుభవించే కష్టాలూ, వైద్యం అంటే ఏమిటో తెలియని వైద్యుల ప్రవర్తన, స్త్రీల ధైర్య సాహసాలు, సేవకులు యజమానులకు చేసే సహాయం, కార్య సాఫల్యంకోసం యువతీయువకులు జరిపే ఆలోచనలూ చక్కగా కూర్చబడ్డాయి. ఈ నాటకంలో ముద్దుకృష్ణగారి సిద్ధ హస్తత బాగా వ్యక్తమవుతున్నది.

'అంగీరస'

హరివిల్లు

[రచన: ద్వివేదుల విశాలాక్షి. ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో. మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు. 196 పేజీలు. వెల రూ. 2–00.]

చిన్న వానచినుకు వలన యేర్పడిన హరివిల్లులో రంగులు కూడి, కొంత సేపుండి, క్రమంగా కరిగిపోయినట్లే చిన్న సంఘటనద్వారా ప్రతి మానవుని జీవితంలో యెంతోమంది వచ్చి నిష్క్రమిస్తారు. తద్వారా కొన్ని అనుబంధాలు పెరిగి తెంచుకోలేని బంధాలుగా నిలిచి పోతాయి. "తనెవరి మంచి కోసం అంతటి త్యాగం చేస్తున్నాడో ఆ వ్యక్తి ఆ విషయం ఏనాటికి తెలుసుకొనే అవకాశం లేదు. పైగా అయినవారి చేత, సంఘంలోనూ చివరికి అతడి త్యాగం మూలంగా లబ్ధి పొందిన వ్యక్తిచేత కూడా దూషింపబడతాడు. అయినా అతడు చలించడు. మనిషిగా నేను అభిమానించే వారికోసం నేను చేయగలిగింది చేస్తాన్న ఈ తృప్తి నాకు చాలు — అనుకొంటాడు. తానెంచుకున్న మార్గంలో నిశ్చలంగా నడచిపోతాడు."

సతీమణికి వైద్యం స్వగ్రామంలో చేయింతటానికి వచ్చి, తనని నమ్ముకొని జీవించే వారితో అనుబంధాలు పెంచుకొని, భార్య మరణానంతరం కూడా వారితో బంధాలు తెంచుకోలేక స్థిరపడి పోయిన ఒక ఆస్థి పరుని జీవితానికి సజీవ రూపకల్పన చేశారు శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి గారు. ఆత్మీయతకు రక్తసంబంధంతో పని లేదు. మంచి మనసే ప్రధానం. తోటమాలి రామయ్య అతని మనుమరాలు 'మువ్వ', వంటవాడు, డ్రైవరు, పూజారి గోవిందయ్య అతని వారసులు — అందరు అతని మమతను, కరుణను ఆత్మీయతను రుచి చూసినవారే. కొందరు సంఘానికి వెరచి అతన్ని దూరం చేసుకొందామని చూస్తారు. మరి కొందరు సంఘాన్ని ఎదిరించి అతని దరిచేరారు.

విచిత్ర సంఘటనలతో, అపురూపమైన వర్ణనలతో సుందర శైలిలో కథగమనాన్ని చిత్రీకరించిన విశాలాక్షిగారు అభినందనీయులు. రచయిత్రి భావానికి, ఆమె శైలికి అన్యోన్యత అడుగడుగునా విరాజిల్లుతుంది. అందరికి అందుబాటులో ఉండే ఈ నవల వెల రెండు రూపాయలు మాత్రమే.

— 'సాధారణ'

అనాపీలర్: జీవనరాగం

[అనాపీలర్ కథ. జీవనరాగం నవలిక. రచయిత్రి: శ్రీమతి సౌరీస్. ఎమెస్కో 70. ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్. రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాదు. వెల: రూ. 2–00]

కథ చదువుతున్నప్పుడు సరస్వతితో అనాపీలర్ [కీలర్ ఉదంతం గుర్తుకు వస్తుంది] తన బాధామయ, అవమానకర జీవితం ఎలా చెప్పుకో గలుగుతుందా అని సంకోచంగా వుంటుంది.

కథ ముగించిం తర్వాత విస్మితు వగా వుంటుంది. కథ జీవితానికి ప్రతిబింబం అనే ఉద్దేశంతో ఎవరయినా చదివి ఆనందిస్తారు. కథలో కల, కథలో కథ—జీవితానికి ప్రతిబింబం కావనిపించి, ఆశ్చర్యం కలిగించి, అనుభూతిని హత్య చేస్తాయి.

అనాపీలర్ కథ, కథలో కల్పన. జీవితానికి ప్రతిబింబం అనిపించదు. ఒట్టి రచన. చదువుతుంటే బాగుంటుంది. చదివింతర్వాత ఏమీ వుండదు. నిరామయంగా వుంటుంది.

బిడ్డను కోల్పోయిన సరస్వతి, బిడ్డను కోల్పోయిన అనాపీలర్‌ను, శరీరంలో బిగువు సడలిన సరస్వతి శారీరకంగా పతనమయిన అనాపీలర్‌ను, రతివాంఛ ప్రబలిన సరస్వతి రతివాంఛా మత్త హృదయిని అయిన అనాపీలర్ తలంచటంలో చైతన్య స్రవంతి రచనా విధానం వల్ల—మానసిక దృష్టి చూపించటం వల్ల—అనాపీలర్ వలుగురూ చదవదగిన రచన అయింది.

నవలిక యువతీయువకుల ప్రేమగాథ! వలిని బాధాతీత స్త్రీహృదయం విచిత్రమయింది. తన సుధాకర్ ఎందరు స్త్రీలతో సంబంధం—శారీరకంగా కలిగించుకొన్నా చింతించని, పైగా వవ్వ

క్షింయకొనే నళిని మనస్తత్వం, అవును మరి, విచిత్ర మయిందే!

సుధాకర్ ఉరవ్ సుధ కనిపించిన ఆడవాళ్ళం దరూ కావాలనుకొనే యువకుడు. పోగిడితే సౌందర్యా రాధికుడు. అతన్ని నేను బంధించ లేననుకొంటుంది నళిని. బంధించకూడ దంటుంది రచయిత్రి.

రచయిత్రి తండ్రి ఈ చలం! నళిని సుధాకర్‌లు ఈ చలంను చూడటం కోసం నవలతో భీమిలీ వెళతారు. నజీవ శ్రీ చలం నవలలో పరోక్ష పాత్ర!

తండ్రి రచనాశైలి తనయకు సంక్రమించింది. కథ వేగంగా నడుస్తుంది. రచయిత్రి అభిప్రాయా లతో అందరూ అంగీకరించలేరు. అయినా యువతీ యువకులు బాగా చదువుతారు. వృద్ధులు చదివి యువకులౌతారు. —మనోరాణి.

పుస్తకాలు

ఆంధ్ర కవితా సామ్రాజ్యము

కృతికర్త : శ్రీ విష్ణల సీతారామశాస్త్రి. క్రౌను 20+100 పుటలు. వెల రూ. 2. ప్రతులకు కృతికర్త, సీనియర్ తెలుగు పండితులు, ఎస్. ఎం పి.. స్కూలు, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా.

ఏ వాఙ్మయం సంగతి అయినా తెలియడానికి అందలి కవుల చరిత్రలూ, ఆ వాఙ్మయ చరిత్రా వుండడం అవసరమే. తెలుగుభాషకు సంబంధించిన యిట్టి చరిత్రలు గత శతాబ్దిలోనే ప్రారంభ మయాయి. వాటిలో శ్రీ వీరేశలింగంగారి కవుల చరిత్ర, గురజాడ శ్రీరామమూర్తిగారి కవిజీవితాలు వంగూరి సుబ్బారావుగారి వాఙ్మయ చరిత్ర, చాగంటి శేషయ్యగారి కవితరంగిణి ప్రసిద్ధమైనవి. ఇవన్నీ వచన రూపంగానే ఉన్నవి. "ఆంధ్రకవితా సామ్రాజ్యము" మాత్రం పద్యరూపంలో వెలువడింది. చరిత్ర గ్రంథాలు పద్యరూపంగా వుండడం కంటె గద్యంలో వుండడం ఎంతో మేలు!

ఇందులో ఆదికవి నన్నయ్య మొదలుకొని ఆధునికులలో కొందరు కవుల చరిత్ర అతి సంగ్రహంగా, కూర్చబడి వున్నది. దీనికి 'తొలిపలుకు' వ్రాసిన డాక్టర్ దివాకర్ల వెంకటావధాని గారు దీని ప్రత్యేకతను వివరించారు. 'ముఖబంధ'న్ని కూర్చిన డాక్టర్ దోణప్పగారు గ్రంథకర్త పాండిత్యాన్ని గురించి గ్రంథంలోని మెరుగు తరుగులను గురించి తెలియ జేశారు. గ్రంథం పద్యమయమైనా గద్యంలోలాగే విషయ వివరణ స్పష్టంగా ఉన్నదనీ, పూర్వ కవుల ప్రసిద్ధ ప్రయోగ ఫక్కికలు ప్రకరణోచితంగా కూర్చబడ్డాయనీ ప్రశంసించారు. అయినా, తెలుగు సంస్కృత జన్యం అనటం సరికాదనీ, చింతామణి నన్నయ్య విరచితమని విశ్వసించలేమనీ, దాన్ని ప్రమాణంగా తీసుకుని సంస్కృత భాషా జన్యత్వాన్ని నిర్ణయించడం కుదరదనీ గట్టిగా చెప్పారు. శ్రీనాథుని యుగం నాటి గౌరనను, శంకర కవికంటె అర్వాచీనుడని చెప్పడం తగదన్నారు. కొన్ని ప్రయోగాలనూ, ఛందోరీతులనూ, శకటరేఫ ప్రయోగాలనూ విమర్శించారు. శ్రీ దోణప్పగారు చూపిన లోపాలు రచయిత ద్వితీయ ముద్రణలో సరిచేసుకోవడం మేలు. ఈ యుగంనాటి కవులలో తనకు నచ్చిన వారినే శ్రీ శాస్త్రిగారు ప్రస్తావించినట్లు తోస్తున్నది. ఆయా కవితా రీతుల్లో పేరు పొందిన వారిని పేర్కొనడం మేలు.

కవుల చరిత్రను పద్య కృతిగా రచించి ప్రత్యేకత చూపారు రచయిత. రచన చాలా ధారాళంగా సాగింది. వీరి ప్రయత్నం ప్రశంసించ దగినదే! అచ్చుతప్పులు అధికంగా వున్నవి. వాటిని మలి ముద్రణలో సరి చేసుకోవలసి ఉన్నది. —అంగీరస.

పతివ్రతం

క్రౌన్ అక్టేవో 124 పేజీలు వెల: రు. 2—50. ప్రతులకు: నవజ్యోతి పబ్లికేషన్స్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

పురాణకాలపు తెలుగు భారతం ముగ్గురు మహాకవుల రచన లాగ, అంటే ఎవరికి వారే విడి విడిగా రచించి, మొత్తంమీద ఎలాగో ఆ ఉద్గ్రంథాన్ని బయట పడేశారు. ఇదే బాణీలో మన కథా సాహిత్యంలో గొలుసు రచన అనేది ఈనాడు ఒక ఫేషనయింది. అయితే—ఒకే రచనకు ఇంతమంది కావాలా అని కాదు ప్రశ్న. అన్ని కలాలనుంచి సంయుక్తంగా వెలువడిన ఆ అపురూపపు కథలో గల ప్రత్యేకత ఏమిటో? అని.

ఆదివిష్ణు ప్రారంభించి, సాయికుమారి సాగించి, రామచంద్రమూర్తి కంచికి పంపిన 'గొలుసుకథ' 'పరిష్వంగం'—ఈ సంపుటిలో మొదటిది. దీన్ని ముగ్గురు కథకులు కలిసి నడిపించారన్న సైనం చెబితేగాని తెలీదు. అంత పసందుగా వుందా మేళవింపు.

ముగ్గురూ కలిసి ఇంత మంచి కథ రాశారు కదా, మరి— ఎవరికి వారు— విడివిడిగా రచన సాగిస్తే—దీనికీ సమాధానం ఈ సంపుటిలోనే వుంది. మరి మూడు కథలు : కెంపు, నీలిమ, ఆషాఢ ప్రథమ దివసే—గొలుసు కథా రచయితలవే ఇందులో ఉన్నాయి.

విడివిడిగా నడిచిన చివరి మూడు సొంత కథలూ ఒక ఎత్తు, వాటా పంతాలతో ఒకర్ని మించి మరొకరు నడిపిన గొలుసుకథ—మొట్టమొదటి సంయుక్త రచన, ఒక్కటీ ఒక ఎత్తు.

ఇలా సంయుక్త రచనలు సాగించడంవల్ల రచయితల, రచయిత్రుల మధ్య సామ్యత, సామరస్యం, సౌహార్ద్రత పెంపొందే అవకాశముంది. —శివకుమారి

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



వి.బి.రాజేంద్రప్రసాద్ సమర్పించు

జగపతి ఫిలింస్ వారి

అక్కాచెల్లెలు

నిర్మాత:
వి. కృష్ణప్రసాద్ B.Com.,

దర్శకత్వం:
ఎ. సంజీవి

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

AKSHMI

మాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి. మహదేవన్ కెమెరా: యస్. వెంకటరత్నం